నేతాజీ సుభాష్ చంద్రబోస్
రూ॥ 70/-
పేజీలు: 68

నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
PRAJAPAKSHAM ★

## గేమ్ ఛేంజర్ సినిమా టిక్కెట్ల ధర పెంపుపై పునఃసమీక్షించండి
రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు
లోపలి పేజీల్లో

సంపుటి 27, సంచిక: 203 | శనివారం | 11-01-2025 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | ఖమ్మం : 12+8 | కరీంనగర్ : 12+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00

# వ్యవసాయ యోగ్యమైన భూమిలో పంట వేయకున్నా భరోసా

- ఏడాదిలో 20 రోజులు ఉపాధి పనులు కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- పాత నిబంధనల ప్రకారమే కొత్త రేషన్‌కార్డులు
- ఇందిరమ్మ ఇళ్లు పథకానికి 18.32 లక్షల దరఖాస్తులు
- అత్యంత నిరుపేదలకే తొలి ప్రాధాన్యం
- 11 నుంచి 15 లోగా సన్నాహాలు, 24 లోగా గ్రామసభలు పూర్తిచేయాలి
- జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- ఇందిరమ్మ కమిటీలతో చర్చించాకే లబ్దిదారుల ఎంపిక, వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు : భట్టి



### 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తా
### నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు : సిఎం హెచ్చరిక

ప్రజాపక్షం / హైదరాబాద్



రైతులకు ఎలాంటి అనుమానాలు అపోహలకు తావులేదని, పంట వేసినా, వేయకున్నా, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతుభరోసా అందుతుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిరుపేద ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు చొప్పున నగదు సాయం అందిస్తామని చెప్పారు. గతంలోని అర్హత నిబంధనల ప్రకారమే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని, ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు ఉండాలని, ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో రేషన్ కార్డులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సిఎం ఆదేశించారు. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది గూడులేని నిరుపేదల వివరాలను జిల్లాలకు పంపించామని, అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. జనవరి 26 తరువాత జిల్లాల్లో పర్యటించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ల సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, డి.శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనుసూయ సీతక్క, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు, ఆయా పథకాలకు అవసరమైన వివరాల సేకరణ, లబ్దిదారుల జాబితాల తయారీపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే నమ్మకం విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందన్నారు. జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి అసలైన

తరువాయి 2లో

> ప్రభుత్వానికి పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి రెండు కండ్లు. సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి అందించే బాధ్యత కలెక్టర్లదే. కొంతమంది కలెక్టర్లు ఇప్పటికీ ఆఫీసుల్లోనే కూర్చొని పని చేయాలనుకుంటున్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లాలని గతంలోనే చెప్పాను. సమస్యలు వచ్చినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. పేదల కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజలకు కలెక్టర్లు నమ్మకం కల్పించాలి.
>
> – సిఎం రేవంత్‌రెడ్డి

ఆదివాసీలకు ప్రత్యేక స్టడీ సర్కిల్ 03 ఫ్యూచర్ సిటీతో గొప్ప నగర నిర్మాణమే లక్ష్యం



## ఎసిబి చేతికి కెటిఆర్ 'వాట్సాప్' చాట్..?
బిఎల్ఎన్.రెడ్డిని విచారించిన ఎసిబి

ప్రజా పక్షం/ హైదరాబాద్

'ఫార్ములా ఈ కార్ రేస్' కేసులో ఎసిబి అధికారులు ఇప్పటి వరకు ముగ్గురు నిందితులను విచారించారు. ఎ3గా ఉన్న హెచ్ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బి.ఎల్.ఎన్. రెడ్డిని ఎసిబి అధికారులు శుక్రవారం ఆరు గంటలు విచారించారు. కేసులో ఎ1గా మాజీ మంత్రి కెటిఆర్, ఎ2గా ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్, తాజాగా బి.ఎల్.ఎన్. రెడ్డిని వేర్వురుగా విచారించిన ఎసిబి అధికారులకు కీలక ఆధారాలు లభించినట్టు

తరువాయి 2లో

## కెటిఆర్‌పై బంజారాహిల్స్ స్టేషన్‌లో కేసు

అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించిన విషయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావుపైన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. విచారణ నిమిత్తం ఎసిబి కార్యాలయానికి వచ్చిన కెటిఆర్, విచారణ అనంతరం ఎసిబి కార్యాలయం నుంచి తెలంగాణ భవన్ వరకు ర్యాలీగా వెళ్లారు. దీంతో ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీ తీసినందుకు కెటిఆర్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్, మన్నె గోవర్ధన్, జయసింహ, క్రిశాంక్ , గెల్లు శ్రీనివాస్‌లపైన కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

**కెసిఆర్‌తో కెటిఆర్ భేటీ**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో ఉన్న బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్‌ను కలిశారు. ఎసిబి విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలు, ఇతర అంశాలను కెసిఆర్‌కు ఈ సందర్భంగా కెటిఆర్ వివరించినట్టు సమాచారం.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి
కూనంనేని సాంబశివ రావు

ప్రజాపక్షం/హైదరాబాద్

లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కింద ప్రజలు చేసుకున్న లక్షల దరఖాస్తులు గత 6 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివ రావు డిమాండ్ చేశారు. ప్లాట్ల క్రమబద్ధీకరణకు గాను మధ్యతరగతి, పేద ప్రజలు లక్షల సంఖ్యలో ఎల్ ఆర్ ఎస్ కింద దరఖాస్తు చేసుకోగా అవి ఏళ్ల తరబడి పెండింగ్ లోనే ఉండడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నాని తెలిపారు. ఈ దరఖాస్తులను పరిష్కరించడం ద్వారా ప్రజలకు ఊరట కలగడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరునున్న నేపథ్యంలో న్యాయబద్ధంగా ఉన్న ఇంటి స్థలాలతో పాటు వ్యవసాయ భూములను రైతులు విక్రయించగా వాటిని ప్లాట్లుగా చేసిన స్థలాలను

తరువాయి 2లో

## హైదరాబాద్ @ టాలెంట్, టెక్ సిటీ
- ఇన్నోవేషన్ సిటీ, స్టార్టప్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా భాగ్యనగరం
- పరిశ్రమలకు తెలంగాణ అంత్యంత అనుకూలం
- పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి



ప్రజాపక్షం/హైదరాబాద్

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు అత్యంత అనుకూల పరిస్థితులు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. అలా ముందుకొచ్చే వారికి సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా సహాకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రాయదుర్గంలో ఆరిక్ట్ గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. పరిశ్రమలకు నైపుణ్యమున్న మానవ వనరులు అవసరమని, ప్రభుత్వం ప్రారంభించిన యాంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో నైపుణ్యం ఉన్న మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ నిలవబోతుందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. సుపరిపాలన అంటే మెరుగైన పౌర సేవలు ప్రజల ముంగిటకు చేర్చడమే అన్నారు. ఈ అంశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ముందు వరుసలో ఉందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన పౌర సేవలను అందిస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలనుకునే కంపెనీలను మనస్ఫూర్తిగా తమతో కలిసి పనిచేసేందుకు

తరువాయి 2లో

## జామా మసీదు 'ప్రైవేట్ బావి'పై చర్యలొద్దు
యథాస్థితిని కొనసాగించాలని కేంద్రానికి, ఎఎస్ఐకి సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ :** సంభల్‌లోని మొఘల్ కాలం నాటి జామా మసీదు 'ప్రైవేట్ బావి'పై చర్యలు తీసుకోవద్దని ఉత్తరప్రదేశ్ అధికారులను, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ), ఇతరులను యథాతథ స్థితిని ఆదేశిస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కోరింది. సంభల్‌లోని షాహీ జామా మసీదు నిర్వహణ కమిటీ అధ్యక్షుడి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ప్రధాన న్యాయమూర్తి సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని జస్టిస్ సంజయ్‌కుమార్ ద్విసభ్య ధర్మాసనం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. భారత పురావస్తు శాఖ (ఎఎస్ఐ) డైరెక్టర్ జనరల్, సంభల్ జిల్లా మెజిస్ట్రేట్, ఇతర ప్రైవేట్ వ్యక్తులు, హిందువులకు నేతృత్వం వహిస్తున్న హరిశంకర్ జైన్‌లకు నోటీసులు జారీచేయబడ్డాయి.'ఫిబ్రవరి 21న ఇష్యూ నోటీస్ తిరిగి ఇవ్వబడుతుంది. ఈలోగా ప్రతివాదులు రెండు రోజుల్లో స్టేటస్ రిపోర్టును దాఖలు చేస్తారు. బావికి సంబంధించి ప్రతివాదులకు ఏ నోటీసులను అమలు చేయదు' అని ధర్మాసనం పేర్కొంది. కాగా మసీదు కమిటీ తన తాజా

తరువాయి 12లో

## నెత్తురోడిన రోడ్లు
సూర్యాపేట, జగిత్యాల జిల్లాల్లో ఘోర ప్రమాదాలు
8 మంది దుర్మరణం



ప్రజాపక్షం/చివ్వెంల/జగిత్యాల రూరల్

రాష్ట్రంలో రహదారులు రక్తసిక్తం అయ్యాయి. రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో 8 మంది దుర్మరణం చెందారు. శుక్రవారం ఈ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం గ్రామ బస్‌స్టేజీ వద్ద ఆగిఉన్న లారీని, ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన సంఘటనలో ఒడిషా రాష్ట్రానికి చెందిన ఐదుగురుకూలీలు మృతి చెందగా, మరో పది మంది క్షతగాత్రులు అయ్యారు. ఇదిలాఉంటే జగిత్యాల రూరల్ మండలంలోని జగిత్యాలధర్మపురి ప్రధాన రహదారి మార్గంలోని తక్కళ్లపల్లి–అనంతారం గ్రామాల మధ్య జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన ప్రకారం ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలో ఐలాపురం గ్రామ స్టేజీ వద్ద శుక్రవారం తెల్లవారుజామున సుమారు 3.30 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదం పొట్టకూటికోసం హైదరాబాద్ నగరానికి వెళుతున్న ఒడిషా కూలీలను పొట్టనపెట్టుకుంది. ఒడిషా రాష్ట్రంలో కోరాపూట్ జిల్లాకు చెందిన 32 మంది వలస కూలీలు గత రెండు నెలల క్రితం హైదరాబాద్‌లో భవననిర్మాణ కార్మికులుగా పనుల కోసం వెళ్లారు. అక్కడ పనులు ముగిసిన అనంతరం వారి సొంత రాష్ట్రం ఒడిషాకు వెళ్లిపోయారు. హైదరాబాద్ నగరంలోని కోఠి, జీడిమెట్ల ప్రాంతాల్లో పనులు

తరువాయి 2లో

## జెఇఇ అడ్వాన్స్‌డ్ మూడోసారి నో ఛాన్స్
నవంబర్ 5-18 తేదీలలో ఎంట్రెన్స్ రాయని విద్యార్థులకు మాత్రమే ఈసారికి అవకాశం

**న్యూఢిల్లీ :** ఐఐటిల్లో బిటెక్, బిఆర్‌కె సీట్ల భర్తీకి నిర్వహించే జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025 మూడుసార్లు రాసుకోవచ్చని ప్రకటించి.. ఆ తర్వాత రెండుసార్లకే పరిమితం చేసిన తీరుపై పలువురు విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై శుక్రవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షను రెండుసార్లు రాసేలా జాయింట్ అడ్మిషన్ బోర్డు (జెఎబి) తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని పేర్కొంది. అలాగే, ఐఐటి కాన్పూర్ ప్రకటన నేపథ్యంలో

తరువాయి 2లో

## నెక్నాంపూర్ పెద్దచెరువులో విల్లాలను కూల్చివేసిన హైడ్రా
పెద్ద చెరువులో వెలసిన విల్లాలపై చర్యలు.

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి/నార్సింగి



రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ నెక్నాంపూర్‌లోని పెద్ద చెరువులో లేక్ వ్యూ విల్లాలో నాలుగు విల్లాలను హైడ్రా అధికారులు శుక్రవారం కూల్చివేశారు. ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టిఎల్), బఫర్ జోన్‌లలో వెలిసిన విల్లాల అనుమతులు రద్దు చేసినా నిర్మాణాలు కొనసాగడంపై హైడ్రా కమిషనర్ ఎవి. రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్, బృందం ఎఫ్‌టిఎల్ పరిధిలో వున్నాయని, గతంలో కొన్నిటిని కూల్చినట్లు ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులు వివరించారు. మున్సిపాలిటీ,ఇరిగేషన్ నోటీసులు పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగడంపై కూల్చివేతలకు హైడ్రా కమిషన్ ఆధ్వర్యంలో అధికారులు రంగంలోకి దిగి ఉదయం కూల్చివేతలు ప్రారంభించారు. రెండు విల్లాలకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు వుండడంతో, కోర్టుకు సమాచారం ఇచ్చి కూల్చివేతకు చర్యలు చేపట్టారు. ఒక్కొక్కటి 400 గల విస్తీర్ణంలో ఒన్ ప్లస్ టూ గా నిర్మాణాలు చేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య విల్లాల కూల్చివేత కార్యక్రమం సాయంత్రం వరకు చేపట్టారు. కాగా ఈ విల్లాలలోని తొమ్మిదింటిని బఫర్, ఎఫ్‌టిఎల్ జోన్‌లో ఉన్నట్టుగా గతంలోని స్థానిక మున్సిపల్ అధికారులు గుర్తించి, నోటీసులు జారీ చేయడంతో పాటు కూల్చివేతలు చేపట్టిన తిరిగి నిర్మాణాలు చేపట్టినట్లు మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.

## పోటాపోటీగా ఉచితాల జల్లు
- ఉచిత విద్యుత్, ఉచిత బీమా, మహిళలకు నెలవారీ నగదుపైనే ఢిల్లీ ఎన్నికల ప్రచారం
- ప్రజాసమస్యల ఊసేలేదు
- ఢిల్లీలో గాలి నాణ్యతను పట్టించుకునే నాథుడే లేడు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత ప్రస్తుతం 'ఉచిత పథకాల హామీలు' ప్రధాన రాజకీయ ముచ్చటగా మారింది. ప్రజలకు సంబంధించిన సమస్యల ఎజెండా వెనక్కి వెళ్ళిపోయి, ఉచిత పథకాల ముచ్చట్లే పైచేయి సాధిస్తున్నాయి. ఆప్, కాంగ్రెస్, బిజెపి ప్రధానపార్టీలు 'ఉచితాలే' లక్ష్యంగా తియ్య తియ్యని హామీలతో ఎన్నికల ప్రచార రంగంలోకి దిగాయి. ఎన్నికల ప్రచారం ''రేవ్డీ పార్ చర్చ'' తరహాలో కొనసాగుతున్నది. ఒకప్పుడు ఉచిత పథకాల హామీలను 'రేవ్డీ సంస్కృతి'గా అభివర్ణించిన నరేంద్రమోదీ కూడా ఢిల్లీ ఎన్నికల్లో అదేబాట పట్టారు. తాము అధికారంలోకి వస్తే ఉచిత పథకాలను రద్దు చేయకుండా కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు భరోసా ఇస్తున్నారు. డబుల్ ఇంజన్ సర్కారుకు ఓటు వెయ్యాలని కోరుతున్నారు. దీంతో ఢిల్లీలో కాలుష్యం, ఉక్కిరి బిక్కిరి చేస్తున్న పొగ సమస్యతోపాటు, నీటి కొరత, శాంతి భద్రతలు, మహిళలపై నేరాలు, మౌలిక ప్రాతిపదిక సదుపాయాలకు సంబంధించిన నేరాలు వంటి ప్రజల సమస్యలన్నీ వెనక్కు వెళ్ళి పోయాయి. దేశ రాజధానిలో తాము తిరిగి అధికారంలోకి వస్తే ఢిల్లీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు

తరువాయి 12లో

### ఉక్రేన్ సమస్య పరిష్కారంపై నెలరోజుల్లో
# ట్రంప్‌–పుతిన్ మధ్య ముఖాముఖి చర్చ




**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత డోనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ మధ్య ముఖాముఖి సమావేశం జరుగుతుంది. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా వెల్లడించారు. రిపబ్లికన్ పార్టీ తరఫున ఇటీవల ఎన్నికల్లో గెలిచిన వివిధ రాష్ట్రాల గవర్నర్లతో ట్రంప్ శుక్రవారంనాడు సమావేశమైన సందర్భంగా మాట్లాడుతూ, రష్యా అధ్యక్షుడు పుతిన్ తనను కలుసుకోవాలని కోరుకుంటున్నారని, తమ ఇద్దరిమధ్య త్వరలో సమావేశం జరిగేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఐతే ఈ సమావేశం ఎప్పుడు జరుగుతుందనే విషయాన్ని ట్రంప్ చెప్పలేదు. ఆయన వర్గాల సమాచారం ప్రకారం ప్రస్తుతం ప్రమాణ స్వీకారోత్సవం హడావుడి కొనసాగుతోంది. మరోవైపు కాలిఫోర్నియా దావానలం సమస్య, బడ్జెట్ అంశాలు కూడా ఉన్నందువల్ల పదవీ బాధ్యతలు చేపట్టిన నెలరోజుల, అధికారంలోకి వచ్చిన వెంటనే ఉక్రేన్ సమస్యను పరిష్కరిస్తారని ప్రకటించారు. అదేవిధంగా ట్రంప్ విజయం సాధించిన తర్వాత ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆయనకు అభినందనలు తెలియజేశారు. తర్వాత ఒక ప్రకటన చేస్తూ, త్వరలో ఉక్రేన్‌లో యుద్ధం ముగుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అటు పుతిన్ కూడా అనేకసార్లు యుద్ధ విరమణకు తాము సిద్ధంగా ఉన్నామనే చెప్పారు. విదేశాంగ విధానానికి సంబంధించి ప్రధానంగా ట్రంప్ మధ్యప్రాచ్యంలో హమాస్‌తో ఇజ్రాయెల్ ఒప్పందం, బందీల విడుదల, ఉక్రేన్ యుద్ధ పరిష్కారాలపైనే దృష్టి కేంద్రీకరిస్తారని ఆయన యంత్రాంగం తెలియజేసింది. ప్రస్తుత పరిస్థితులు కూడా అందుకు అనుకూలంగానే మలుపు తిరుగుతున్నాయి. ఇదిలా ఉండగా ఉక్రేన్‌పై రష్యా ఇటీవల దాడులు పెంచింది. తాజాగా 72 డ్రోన్లతో దాడి చేసింది.

### ప్రతిపక్ష నిరసనలమధ్య వెనిజులా అధ్యక్షుడిగా
# మదురో మూడోసారి ప్రమాణ స్వీకారం



**కారకస్ :** దక్షిణ అమెరికా ఉత్తరతీర ప్రాంత దేశం 'బొలీవియరన్ రిపబ్లిక్ ఆఫ్ వెనిజులా (బిఆర్‌వి) అధ్యక్షుడిగా నికొలస్ మదురో (63) వరుసగా మూడోసారి పదవీ బాధ్యతలు చేపట్టారు. 2013 నుండీ ఆయన దేశాధ్యక్ష పదవీ బాధ్యతల్లో ఉన్నారు. అంతకుముందు ఆయన వెనిజులా విదేశాంగమంత్రిగా, దేశ ఉపాధ్యక్షుడిగా కూడా పదవీ బాధ్యతలు నిర్వహించారు. 2024 జులై 28వ తేదీన దేశాధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఐతే ఈ ఎన్నికలు నిజాయితీగా జరగలేదని ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. దీంతోపాటు జిమ్మీ కార్టర్ స్థాపించిన ప్రభుత్వేతర సంస్థ కార్టర్ సెంటర్, 1948లో స్థాపించిన ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్ కూడా వెనిజులాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలను గుర్తించలేదు. ప్రజలు ఎన్నుకున్న దేశాధ్యక్షుడు ఆరు సంవత్సరాలు అధికారంలో ఉంటారు. జనవరి 10వ తేదీతో అధ్యక్షుడి పదవీ కాలం ముగియడంతో మదురో తిరిగి మూడోసారి జనవరి 11న దేశాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. కానీ మరోవైపు దేశంలో ప్రతిపక్షాలు మదురోకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేస్తున్నాయి. ప్రతిపక్ష నాయకురాలు మారియా కొరినా మచడో నాయకత్వాన వేలాదిమంది ప్రజలు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. వెనిజులాలో మదురో నియంత పాలన నడుపుతున్నారనీ, ఆయన హయాంలో 2014–2023 మధ్యకాలంలో వెనిజులాలో పత్రికాస్వేచ్ఛ 42వ స్థానానికి దిగజారిందనీ, 20,000 మందిని చట్టవిరుద్ధంగా హతమార్చారనీ, 70 లక్షలమంది ప్రజలు దేశం వదిలి వలసలు వెళ్ళిపోయారనీ ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్ కేంద్రంగా పనిచేసే మానవ హక్కుల వాచ్ రెండూ అంచనావేశాయి.




# పాలస్తీనా మృతులసంఖ్య తప్పు
### 64 వేలమంది మరణించారు : లాన్సెట్



**గాజా :** గాజాలో యుద్ధం ప్రారంభమైన తొమ్మిది నెలలలోనే 59 శాతం పాలస్తీనియన్లు మరణించారని లాన్సెట్ మెడికల్ జర్నల్ అధ్యయనం వెల్లడించింది. ఐతే వీరిలో 70 శాతం మందవది మహిళలు, పిల్లలే ఉన్నారు. వీరంతా తిండి లేకపోవడంవల్లనో, అనారోగ్యం కారణంగానో, వైద్య సదుపాయాలు లేకపోవడంవల్లనో మరణించలేదు. ఎక్కువ మంది తలకు గాయాలు కావడంవల్ల యుద్ధంలో గగనతల దాడుల్లో, శిథిలాల్లో చిక్కుకోవడంవల్ల గాయాలతో మరణించారని అధ్యయనం తెలియజేసింది. యుద్ధంలో మరణాలను తక్కువగా అంచనా వేశారని కూడా అధ్యయనం తెలియజేసింది. లాన్సెట్ జర్నల్‌లో ఈ అధ్యయన నివేదిక ప్రచురితమైంది. లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్, ట్రోపికల్ మెడిసిన్, యాలే యూనివర్సిటీ, ఇతర సంస్థలకు చెందిన విద్యావేత్తలు ఈ అధ్యయనం చేశారు. గాజాలో హమాస్ నాయకత్వంలో ఉన్న పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వశాఖ గత ఏడాది జూన్ 30 వరకూ ప్రచురించిన గణాంకాల ప్రకారం, గాజాలో 37,877 మంది మరణించారు. కానీ లాన్సెట్ అధ్యయన గణాంకాల ప్రకారం ఈ సమయంలో మృతుల సంఖ్య 55,298 ఉంటుంది. గాయపడిన వారి సంఖ్య 78,525 వరకూ ఉంటుంది. ఐతే ప్రస్తుతం జనవరి 10వ తేదీ వరకూ హమాస్ లెక్కల ప్రకారం 46వేల మంది పాలస్తీనియన్లు మరణించారు. కానీ తాజా అధ్యయనం ప్రకారం ఈరోజు వరకూ మృతుల సంఖ్య 64,260 వరకూ ఉంటుందని లాన్సెట్ జర్నల్ పేర్కొంది.

# శిక్షపడిన దోషిగా వైట్‌హౌస్‌లోకి ట్రంప్



**న్యూయార్క్ :** శిక్ష పడిన దోషిగా డోనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లోకి అడుగుపెట్టనున్నారు. ట్రంప్‌కు శిక్ష పడుతుందని, ఆయన శిక్షార్హుడేనని న్యూయార్క్ కోర్టు ప్రకటించింది. ఆయనకు కొద్ది గంటలలోనే కోర్టు ద్వారా శిక్ష ఏమిటో వెల్లడి అవుతుంది. ప్రజాస్వామ్యపరిరక్షకురాలుగా ప్రపంచ ఖ్యాతిగాంచిన అమెరికా చరిత్రలో ఇలాంటి పరిస్థితుల్లో ఒక పార్టీ నాయకుడు దేశాధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేయబోవడం ఇదే మొదటిసారి అవుతుంది. శృంగారతార స్టార్మీ డానియల్స్‌తో జల్సాగా గడిపి ఆ వ్యవహారం గుట్టుగానే ఉండిపోయేందుకు కొంత ధనాన్ని ఆమెకు ఇచ్చారు. ఐనాగానీ స్టార్మీ డానియల్స్ ఆయన పరువు రోడ్డుకు ఈడ్చారు. ఐతే 2016లో ఎన్నికల కోసం సేకరించిన నిధుల్లోంచి కొంతమొత్తం తీసి ఆమె నోరు నొక్కేందుకు ప్రయత్నించడం ట్రంప్‌కు ఇంకా పెద్ద సమస్యగా మారింది. ఇదే నేరంగా మారి కోర్టుకెక్కి ఆయన ప్రతిష్ఠను అంతర్జాతీయ విపణిలో నగ్నంగా నిలబెట్టింది. మరో పది రోజుల్లో ట్రంప్ దేశాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయనకు ఈ కేసులో శిక్ష విధిస్తారు. ఐతే ఎంత శిక్ష పడుతుందనే విషయం కొద్ది గంటల్లోనే తేలినప్పటికీ, ఆయన అధ్యక్ష పదవీ బాధ్యతలకు ఈ శిక్ష అడ్డుపడే అవకాశం లేదు. ఆయనను జైలుకు పంపాలనే నిర్బంధ నియమాన్ని న్యాయమూర్తి విధించే అవకాశం లేదు. ఈ విషయం ఇప్పటికే స్పష్టమైపోయింది. అలా అని ఆయనకు ఎలాంటి జరిమానాలు కూడా విధించరు. పదవిలో ఉన్నంతకాలం ట్రంప్ సురక్షితంగా ఉంటారు. పదవిపోతే ఆయన శిక్ష అనుభవించే విషయం తర్వాత తేలుతుంది. 2016 ఎన్నికల సమయంలో పోర్న్‌స్టార్ స్టార్మీ డానియల్స్‌కు ట్రంప్ తరఫు న్యాయవాది 30,000 డాలర్లు చెల్లించి ఆమె నోరు మూయించే ప్రయత్నం చేశారు. కాగా ట్రంప్‌పై మొత్తం 34 అభియోగాలు న్యాయస్థానంలో ఉన్నాయి. వ్యాపార రికార్డులను తారుమారు చేశారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి.

# మళ్ళీయూరప్‌కు పాక్ విమానాలు



**ఇస్లామాబాద్ :** నాలుగున్నరేళ్ళ విరామం తర్వాత మళ్ళీ పాకిస్థాన్ నుండి యూరప్‌కు విమానాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. తొలి విమానం పారిస్‌కు శుక్రవారంనాడు బయలుదేరి వెళ్ళింది. యూరోపియన్ రెగ్యులేటర్స్ ఆంక్షలు ఎత్తివేయడంతో ప్రభుత్వరంగంలోని పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ (పిఐఎ) పారిస్‌కు తొలి విమానాన్ని మధ్యాహ్నం 12.40గంటలకు నడిపించింది. పైలెట్ల లైసెన్సులలో అవినీతి బాగోతాలు, తరచుగా విమానాలు కుప్పకూలిపోవడం వంటి ఘటనల చరిత్రతో పాకిస్థాన్ విమానాలపై యూరోపియన్ యూనియన్ ఆంక్షలు విధించింది. పీకలదాకా అప్పుల్లో కూరుకుపోయిన పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌ను యూరోపియన్ యూనియన్ రెగ్యులేటర్లు 2020 జూన్‌లో నిషేధించడంతో పాకిస్థాన్ నుండి విమానాలు ఆగిపోయాయి. పిఐఎకు చెందిన ఎయిర్ బస్ –320 కరాచీ మోడల్ కాలనీలో కుప్పకూలిపోవడంతో 100 మంది ప్రయాణికులు మరణించారు. తర్వాత నెలరోజులకు బ్రిటన్, అమెరికాలు పిఐఎపై నిషేధం అమలు చేశాయి. పైలెట్లు, ట్రాఫిక్ కంట్రోలర్లు చేసిన తప్పిదాలతోపాటు పాకిస్థాన్ పైలెట్లలో ఎక్కువమంది పూర్తి శిక్షణ, సరైన శిక్షణ లేకుండానే నకిలీ పైలెట్ లైసెన్సులతో విమానాల డ్రైవర్లుగా చెలామణీ అవుతున్నారన్న విషయం బయటపడటం కూడా ఈ పాకిస్థాన్ విమానాలపై నిషేధం విధించడానికి ప్రధాన కారణం. 2016లో కూడా ఇదే కారణంగా పాకిస్థాన్ విమానం కూలిపోయి 40 మంది ప్రయాణికులు మరణించారు. పాకిస్థాన్ ఎయిర్‌లైన్స్‌పై ఆంక్షలు ఎత్తివేస్తున్నట్లు 2024 నవంబరు 29వ తేదీన యూరోపియన్ యూనియన్ ప్రకటించినప్పటికీ బ్రిటన్, అమెరికా మాత్రం ఆంక్షలను ఇప్పటికీ ఇంకా ఎత్తివేయలేదు.

### ఆర్థిక సమస్య పరిష్కరించేవారికే
# కెనడా కిరీటం
### మార్చి 9న కొత్త ప్రధాని పేరు ఖరారు






**టొరంటో :** కెనడా కొత్త ప్రధానమంత్రి ఎవరనే విషయం తెలియాలంటే మరో రెండు నెలలు వేచి చూడాల్సిందే. అప్పటివరకూ జస్టిన్ ట్రూడో ఆపద్ధర్మ ప్రధానమంత్రి పదవిలో కొనసాగుతారు. మార్చి 9వ తేదీన అధికార లిబరల్‌పార్టీ ట్రూడో స్థానంలో కొత్త ప్రధానమంత్రి పేరును ఖరారు చేస్తుంది. ప్రధానమంత్రి పదవి రేసులో చేరేందుకు లిబరల్‌పార్టీ కొన్ని నిబంధనలు విధించింది. దీనిప్రకారం, రేసులో చేరాలనుకునే నాయకులు 2,43,000 డాలర్లు ఫీజు చెల్లించాలి. ఈనెల 23లోపు వారు తమ పేర్లు ఖరారు చేసుకోవాలి. ఈ రేసులో చేరే వారు కెనడా జాతీయులైన నాయకులై ఉండాలి. ఐతే ఆర్థిక సమస్యలు పరిష్కరించే నాయకులనే ప్రధాన మంత్రి పదవికి లిబరల్ పార్టీ ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా, ట్రూడో స్థానంలో ప్రత్యామ్నాయ అభ్యర్థులుగా ప్రధానమంత్రి పదవికి కెనడా ఆర్థికవేత్త, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ గవర్నర్ మార్క్ జోసెఫ్ కార్నీ (60), కెనడా ఆర్థికశాఖ మాజీమంత్రి క్రిస్టియా ఫ్రీలాండ్ (57) ప్రస్తుతం ప్రధానంగా పోటీలో ఉన్నారు. జోసెఫ్ కార్నీ బ్యాంక్ ఆఫ్ కెనడా గవర్నర్‌గా పనిచేశారు. దేశం ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో ఉన్న పరిస్థితుల్లో ఆయన పేరు పరిశీలనలో ఉంది. అదేవిధంగా క్రిస్టియా ఫ్రీలాండ్ కూడా ఉప ప్రధానమంత్రిగా ఆర్థికమంత్రిగా పనిచేశారు. ట్రూడోతో విభేదించి ఆయన మంత్రివర్గం నుండి వైదొలగారు. సొంతపార్టీలోంచే తీవ్ర వ్యతిరేకత రావడంతో జస్టిన్ ట్రూడో ఇటీవల ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఐతే కొత్త ప్రధాని పేరు ఖరారయ్యేవరకూ ఆయన ఆ పదవిలోనే ఉంటారు. నిర్ణీత ప్రకారం కెనడాలో ఈ ఏడాది నవంబరులో సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. ట్రూడో పదవి కోల్పోవడానికి కొంత డోనాల్డ్ ట్రంప్ కూడా కారణమే. కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలంటూ ఆయనను అవహేళన చేశారు. దేశంలో ఆర్థిక సంక్షోభం, పార్టీలో వ్యతిరేకత, భారత్‌పై ఉత్తుత్తినే కయ్యానికి కాలుదువ్వి విభేదాలు తెచ్చుకోవడం వంటి అనేక ప్రతికూలాంశాలు ట్రూడోపై దేశంలో అసంతృప్తికి దారితీశాయి. అతిచిన్న వయసులో దేశ ప్రధానమంత్రి పదవి చేపట్టిన నాయకుడుగా ట్రూడో రికార్డు సాధించారు. దాదాపు తొమ్మిదేళ్ళపైగా ఆయన అధికారంలో కొనసాగారు.

### గేమ్‌చేంజర్ టికెట్ల ధర పెంపుపై
# పునఃసమీక్షించండి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రామ్‌చరణ్ హీరోగా నటించిన గేమ్ చెంజర్ సిన్మా టిక్కెట్ ధరలను పెంచుతూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వులను 24 గంటల్లోగా పునఃసమీక్ష చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలను జారీ చేసింది. అదేవిధంగా అదనపు షోలకు అనుమతించే విషయంలో కూడా ప్రభుత్వం చట్ట నిబంధనలను అమలు చేయాలంది. పబ్లిక్ హెల్త్, సెక్యూరిటీ వంటి విషయాలపై అన్ని ఏర్పాట్లు చేసే వరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసే వరకు తెల్లవారుజాము షోలకు అనుమతి ఇవ్వరాదంది. సమగ్ర వివరాలను ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలంది. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేస్తూ జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిన్మాల ప్రదర్శనలకు కూడా వేళాపాళా ఉంటుందని, ఎప్పుడుపడితే అప్పుడు సిన్మాలను ప్రదర్శించకూడదని హైకోర్టు వ్యాఖ్యానించింది తెల్లవారు జాము 4 గంటలకే హీరో రామ్‌చరణ్ యాక్టింగ్ చేసిన గేమ్ ఛేంజర్ సిన్మాను ప్రదర్శించేందుకు రాష్ట్ర సర్కార్ అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా హైకోర్టు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. అర్ధరాత్రి, అపరాతి అని లేకుండా సిన్మా షోలకు అనుమతివ్వడం మానవహక్కుల ఉల్లంఘన లాంటిదేనని చెప్పింది. రాత్రి పూట నిద్రపోవాలని, ఇది ఆరోగ్య కోణంలో మానవ హక్కు కిందకే వస్తుందని చెప్పింది. అర్ధరాత్రి లేచి సిన్మా చూసేందుకు సగటు ప్రేక్షకుడు వెళితే వాడి ఆరోగ్యం ఏం కావాలంది. పగలు నిద్రపోయినప్పటికీ రాత్రి నిద్రపోతేనే మనిషికి ఆరోగ్యమని చెప్పింది. ఇదే సమయంలో తెల్లవారుజామున, అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా సిన్మా షోలకు మైనర్లకు ముఖ్యంగా 16 ఏండ్లలోపు వాళ్లకు అనుమతి ఇవ్వడం సబబు కాదని వ్యాఖ్యానించింది. ఒక షో తర్వాత మరో షోకి మధ్య పావుగంట మాత్రమే సమయం ఉంటే థియేటర్‌లోకి వెళ్లేవాళ్లు, వచ్చేవాళ్లకు సమయం ఎలా సరిపోతుందని ప్రశ్నించింది. షోల మధ్య 15 నిమిషాల వ్యవధి ఉంటే ఎలా సరిపోతుందో అర్థం కావడం లేదంది. స్టేట్ గవర్నమెంట్ బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని చెప్పాక పుష్ప–2 తరువాత గేమ్ చేంజర్ సిన్మా ఏంటని ఆరా తీసింది. అదనపు షో పేరుతో తెల్లవారుజామున షోకు ఎలా అనుమతిస్తారని ప్రశ్నించింది.

దిల్ రాజు నిర్మాతగా శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా నటించిన గేమ్ చేంజర్ సినిమా తెల్లవారుజాము 4.30 గంటలకు ప్రదర్శనకు అనుమతి, సినిమా టిక్కెట్ల రేట్ల పెంపునకు అనుమతిస్తూ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఇచ్చిన మెమోలను తిరిగి సమీక్ష చేయాలంది. ప్రధానంగా టిక్కెట్ల రేట్ల పెంపుపై 24 గంటల్లోగా ప్రభుత్వం తిరిగి సమీక్ష చేయాలంది. రాష్ట్రంలో సినిమా బెనిఫిట్ షోకు అనుమతి ఇవ్వబోమని ప్రభుత్వం చెప్పిన కొద్ది రోజులకే గేమ్ ఛేజంర్ సిన్మాకు ఇచ్చిందని ప్రశ్నించింది. తెల్లవారు జామున 4 గంటలకు స్పెషల్ షో పేరుతో అనుమతి ఇవ్వడాన్ని తప్పుపట్టింది. అయితే, ఇప్పటికే సిన్మా రిలీజ్ అయినందున ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని చెప్పింది. సిన్మా టిక్కెట్ల రేట్ల పెంపుపై మెమో విషయంలో 24 గంటల్లోగా ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలని ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ వేయాలని ఆదేశించింది. విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది.

## మూడోసారి నో చాన్స్
(మొదటి పేజీ తరువాయి)

2024 నవంబర్ 5–18 తేదీల మధ్య కాలంలో తమ కోర్సుల నుంచి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులకు ఉపశమనం కలిగించింది. జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్షకు వారు రిజిస్టర్ చేసుకొనేందుకు అవకాశం కల్పించునున్నట్లు తెలిపింది. జెఇఇ అడ్వాన్స్‌డ్‌ను మూడుసార్లు రాసే అవకాశం కల్పిస్తున్నట్లు నవంబర్ 5న ఐఐటి కాన్పూర్ నిర్ణయించింది. ఆ తర్వాత 18వ తేదీన జాయింట్ అడ్మిషన్ బోర్డు (జెఎబి) యూటర్న్ తీసుకోవడంతో పలువురు అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. తొలుత చేసిన ప్రకటనతో తాము ఇంజినీరింగ్ కోర్సుల నుంచి తప్పుకొన్నట్లు కొందరు పిటిషనర్లు సుప్రీంకోర్టుకు తెలిపారు. ఆ తర్వాత నిర్ణయం వెనక్కి తీసుకోవడం వల్ల ఆ విద్యార్థులకు కోలుకోలేని నష్టం జరిగినట్లు న్యాయవాదులు కె.పరమేశ్వర్, ఆనందితా మిత్రా వాదించారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 5–18 తేదీల మధ్య కాలంలో కోర్సుల నుంచి బయటకు వచ్చిన విద్యార్థులకు ఈసారి రిజిస్టర్ చేసుకొనేందుకు అవకాశం కల్పించింది. ఐఐటిల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి 2013 నుంచి జెఇఇ అడ్వాన్స్‌డ్ పేరిట పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దానికి ఇంటర్ పాసైన సంవత్సరంతో పాటు ఆ తర్వాత ఏడాది.. అంటే వరుసగా రెండుసార్లు మాత్రమే హాజరు కావొచ్చు. దాన్ని మూడుసార్లకు పెంచుతూ జెఇఇ అడ్వాన్స్‌డ్ నిర్వహణ బాధ్యత తీసుకున్న ఐఐటి కాన్పూర్ గతేడాది నవంబర్ 5వ తేదీన ప్రకటించింది. పట్టుమని 15 రోజులు కాకముందే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. దీంతో గతంలో మాదిరిగానే రెండుసార్లు మాత్రమే ఈ పరీక్ష రాసుకోవచ్చు. వచ్చే మే నెలలో జరిగే అడ్వాన్స్‌డ్ పరీక్షకు 2024 మార్చి, 2025 మార్చిలో జరిగే ఇంటర్ లేదా తత్సమానమైన పరీక్షల్లో పాసైనవారు మాత్రమే అర్హులు. అంతకంటే ముందు ఉత్తీర్ణులైనవారికి అవకాశం ఉండదు.

## 'వాట్సాప్' చాట్..?
(మొదటి పేజీ తరువాయి)

విశ్వసనీయ సమాచారం. అరవింద్ కుమార్, కెటిఆర్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ వివరాలను ఎసిబి సేకరించినట్టు సమాచారం. 'ఈ కార్ రేస్' నిర్వాహకులైన గ్రీన్ కో కంపెనీకి నిధులు మంజూరు చేయాలంటూ కెటిఆర్ పంపించిన పలు వాట్సాప్ సందేశాలను అరవింద్ కుమార్ ఎసిబి అధికారులకు అందించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కెటిఆర్ చెబితేనే తాను గ్రీన్ కో కంపెనీకి రూ.46 కోట్లు హెచ్‌ఎండిఎ బ్యాంక్ ఖాతా నుంచి బదిలీ చేయించినట్టు ఆయన ఎసిబికి వాంగ్మూలం ఇచ్చారు. ఇలా నిధులు మంజూరు చేయడం చట్టవిరుద్ధమని తాను కెటిఆర్‌కు వివరించానని, అయినా ఆయన తన సూచనలను పట్టించుకోకుండా తనను నిధులు విడుదల చేసేలా బలవంతం చేశారని అరవింద్ కుమార్ దర్యాప్తు బృందానికి తెలిపినట్టు సమాచారం. దీనికి సంబంధించి కెటిఆర్‌తో తనకు జరిగిన వాట్సాప్ మెసేజ్‌లను ఎసిబి అధికారులకు అందిచినట్టు తెలిసింది. ఈ ఆధారంతోనే 'ఫార్ములా ఈ కార్ రేస్'' కేసులో అరెస్టుల పర్వం మొదలయ్యే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆధారాలతో పాటు మరోసారి కెటిఆర్, అరవింద్ కుమార్‌లను విచారించాలని, తద్వారా మరింత సమాచారాన్ని సేకరించేందుకు అవకాశాలు ఉంటాయని దర్యాప్తు బృందం ఒక అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది.

**నిధుల విడుదల తన సొంత నిర్ణయం కాదు..**

కాగా 'ఈ' కార్ రేస్ విచారణలో బిఎల్‌ఎన్ రెడ్డి నుంచి ఎసిబి అధికారులు పలు సాక్ష్యాధారాలను సేకరించినట్టు సమాచారం. పన్ను మినహాయించకపోవడంతో హెచ్‌ఎండిఎపై అదనంగా రూ.8.6 కోట్ల భారం పడిందని, పన్నును ఎందుకు మినహాయించుకోలేదని అధికార బృందం ప్రశ్నించినట్టు సమాచారం. ఎవరి ఆదేశాల మేరకు నిధులు బదిలీ చేశారు?, ఆర్‌బిఐ అనుమతి లేకుండా డబ్బుల బదిలీ జరిగిందని..? ఇలా నిధుల విడుదల, పలు డాక్యుమెంట్స్‌కు సంబంధించి బిఎల్‌ఎన్ రెడ్డిని విచారించినట్టు సమాచారం. తనపై అధికారుల ఆదేశాలనే తాను అమలు చేశానని, తన సొంత నిర్ణయాలు ఏమీ తీసుకోలేదని ఆయన ఎసిబి అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్టు సమాచారం.

## పంట వేయకున్నా భరోసా
(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులని, ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా, గొప్ప పేరు రావాలన్నా కలెక్టర్లే నిర్ణయాత్మక పాత్రను పోషిస్తారని సిఎం అన్నారు. క్షేత్రస్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలని కలెక్టర్లను సిఎం ఆదేశించారు. మహిళా ఐఎఎస్ అధికారులతో పాటు ఐపిఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టల్స్ సందర్శించాలని, అక్కడే రాత్రి బస చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యార్థుల అవసరాలను, ఏమైనా సమస్యలుంటే తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురానున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించాలన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయినందున జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యముందని, అదే రోజున నాలుగు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. ఏళ్లకేళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. చారిత్రాత్మకమైన ఈ పథకాలను సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పైనే ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ పథకాల అమలుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభలను నిర్వహించాలని సూచించారు. ఈ పథకాల్లో లబ్ధిదారుల ఎంపికకు సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను గ్రామసభల్లోనే వెల్లడించాలని సిఎం ఆదేశించారు. గతంలో రైతుబంధు పేరుతో భారీఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందని, ఈసారి రైతు భరోసా అమలులో అలాంటి పొరపాటు జరగకూడదని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు.

**అర్హులను ఇలా గుర్తించండి**

అర్హులైన రైతులందరికీ రైతు భరోసా చెల్లించాలని, అదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందని అన్నారు. ప్రతి జిల్లాకు, ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. అధికారుల బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి అనర్హులను గుర్తించాలని చెప్పారు. ఈ సందర్భంగా పలు జిల్లాల కలెక్టర్లు లేవనెత్తిన సందేహాలను ముఖ్యమంత్రి నివృత్తి చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలన్నారు. రియల్ భూములు, లే అవుట్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులు, డిటిసిపి లేఅవుట్ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా ఈ జాబితాలను తయారు చేయాలన్నారు. విలేజ్ మ్యాప్‌లతో పాటు అధికారులు ఫీల్డ్‌కు వెళ్లి వీటిని ధ్రువీకరించుకుని, వీటిని గ్రామ సభలో ప్రచురించాలని సిఎం చెప్పారు. తొలివిడత నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని చెప్పారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల ఆమోదంతో ఈ అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రచురించాలన్నారు. ఈనెల 11 నుంచి 15వ తేదీ లోగా ఈ పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తిచేయాలని సిఎం సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఈ ప్రక్రియను 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలు భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ, రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటికే, ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని, ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంచార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని, ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలన్నారు. ఈ నాలుగు పథకాలకు సంబంధించి సవివరమైన మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని, ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సిఎం అధికారులకు సూచించారు.

## నెత్తురోడిన రోడ్లు
(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయని తెలియడంతో తిరిగి వారంతా భవన నిర్మాణ పనులు చేయడానికి గురువారం ఉదయం సమయంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన ఓ ట్రావెల్ బస్సులో హైద్రాబాద్‌కు పయనమయ్యారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం స్టేజీ వద్దకు ఖమ్మం హైద్రాబాద్ రహదారిపై లారీ టైర్ పగిలిపోవడంతో ఎటువంటి నిబంధనలు పాటించకుండా లారీ డ్రైవర్ లారీని రహదారి వెంట నిలిపాడు. వలస కూలీల బస్సు మంచుతో కూడి ఉండటంతో శుక్రవారం తెల్లవారుజామున లారీని వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు వలస కూలీలు ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుట్‌కు చెందిన కూలీలు దుర్మరణం చెందారు. రూపు హరిజన్ (51), సూల హరిజన్ (46), సునమణి హరిజన్ (61), ప్రత్యూష్ ప్రభాత్ హరిజన్ (17), ఇండిష రాష్ట్రంలోని నబరంగాపూర్ జిల్లాకు చెందిన లహరికన్ని గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ సునిల్ గోర్ధ (37) వున్నారు. వీరితో పాటు మరో పదిమందికి పైగా గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బస్సులో ఇరుక్కుని ఉన్న ఐదుగురి మృత దేహాలను వెలికితీశారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. గంటకుపైగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

సూర్యాపేట డిఎస్‌పి రవి ఆధ్వర్యంలో సహాయక చర్యలతో పాటు, ప్రొక్లెయినర్ సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తప్పించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. జిల్లా ఎస్‌పి సన్‌ప్రీత్‌సింగ్ సంఘటనా స్థలానికి చేరుకుని, ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల తరుపున తల్వాడ లాభ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వల్లపు మహేశ్వర్ తెలిపారు.

**జగిత్యాల రూరల్ మండలంలోనూ...**

జగిత్యాల ధర్మపురి ప్రధాన రహదారిపై జగిత్యాల రూరల్ మండలంలోని తక్కలపల్లి అనంతారం గ్రామల మధ్య రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు యువకులు మృతి చెందారు. జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన అరవింద్, బత్తుల సాయి అక్కడికక్కడే మృతి చెందారు. మేడిపెల్లి మండలం కొండాపూర్ గ్రామానికి మరో యువకుడు వంశీని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.

వారం రోజుల క్రితం వంశీ గల్ఫ్ నుండి వచ్చి తిరుపతి వెళ్లి వచ్చాడు. తిరుపతి ప్రసాదం ధర్మపురిలో వారి బంధువులకు ఇచ్చి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రెండు బైకులు ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందగా వారి కుటుంబసభ్యులు దుఃఖసంద్రంలో మునిగారు. యువకుల మృతితో ఇరు గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**సంఘటనా స్థలికి... జగిత్యాలఎస్‌పి అశోక్ కుమార్, డిఎస్‌పి రఘు చందర్ :**

జగిత్యాల ధర్మపురి ప్రధాన రహదారిపై జగిత్యాల రూరల్ మండలంలోని తక్కలపల్లి అనంతారం గ్రామల మధ్య రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు యువకులు మృతి చెందగా సంఘటన స్థలాన్ని జగిత్యాల జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్, జగిత్యాల డిఎస్‌పి రఘు చందర్, జగిత్యాల రూరల్ సిఐ క్రిష్ణా రెడ్డి, జగిత్యాల రూరల్ ఎస్.ఐ సుధాకర్ పరిశీలించారు.

## తక్షణమే పరిష్కరించాలి
(మొదటి పేజీ తరువాయి)

కూడా క్రమబద్ధీకరించాలని కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎల్‌ఆర్‌ఎస్ కింద దరఖాస్తులు చేసుకొని దాదాపుగా 6 ఏళ్లు దాటిందని ఇక ఏమాత్రం ఆలస్యం చేయయడం తగదన్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా అవినీతికి తావు లేకుండా అర్హత కలిగిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

## హైదరాబాద్ @ టాలెంట్, టెక్ సిటీ
(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానిస్తున్నామన్నారు. హైదరాబాద్ అంటే టాలెంట్ సిటీ, టెక్ సిటీ, ఇన్నోవేషన్ సిటీ, స్టార్టప్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ఒక్క సాఫ్ట్‌వేర్ రంగంలోనే కాదు ఫార్మా, బయోటెక్ తదితర రంగాల్లోనూ అనేక పరిశ్రమలు ఉన్నాయన్నారు. అన్ని రకాల పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, మానవ వనరులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అందుకే ప్రముఖ కంపెనీలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయని మంత్రి వివరించారు. రోజుకో కొత్త టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని, వాటిపై కూడా ఆవిష్కర్తలు దృష్టి సారించాల్సిన అవసరముందన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కిట్ సిఇఒ రూపేష్ కుమార్, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి సలహాదారు సాయికృష్ణ, తెలంగాణ ఐటి వ్యూహకర్త శ్రీకాంత్ లంక తదితరులు పాల్గొన్నారు.



హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో శుక్రవారం జరిగిన సిపిఐ జిల్లా కార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు. చిత్రంలో సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఉన్నారు.

## ఆ నల్లబ్యాగ్ ఎవరిదో చెప్పుకోండి...

### ఆ బ్యాగ్ చూసి కెటిఆర్ తెల్లమొహం వేశాడా..

### బిఆర్ఎస్, కాంగ్రెస్ ట్విట్టర్‌లో 'నల్లబ్యాగ్'చర్చ




**ప్రజాపక్షం/హైదరాబాద్:** ''ఫార్ములా ఈ కార్ రేసు'' ఎసిబి విచారణ నేపథ్యంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య 'నల్లబ్యాగ్' సోషల్ మీడియాలో చర్చకు తెర లేపింది. పదేళ్ల నుంచి దుమ్ము పట్టిన ఒక నల్ల బ్యాగ్ ఎసిబి ఆఫీసులో ఉంది.. ఈ బ్యాగ్ ఎవరిదో చెప్పు కోండి.?'' అంటూ ఆ బ్యాగు ఫొటోను బిఆర్ఎస్ తన ట్విట్టర్ (ఎక్స్) వేదికలో పోస్ట్ చేసింది. దీనిపైన కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ''ఆ నల్ల బ్యాగును చూసి తెల్లమొహం వేసుకున్నాడా కెటిఆర్..?.. ఆ నల్ల బ్యాగులో 2014 నుంచి మీరు చేసిన పాపాల చిట్టా ఉంది'' అంటూ తెలంగాణ కాంగ్రెస్ తన ట్విట్టర్‌లో కౌంటర్ పోస్ట్ చేసింది. బిఆర్ఎస్ చేసిన ట్వీట్‌ను కాంగ్రెస్ పార్టీ రీట్వీట్ చేసింది. నల్ల బ్యాగులో ''ఫార్ములా ఈ కార్ రేస్ స్కాం, ఔటర్ రింగు రోడ్డు దోపిడీ, కాళేశ్వరం స్కామ్, అక్రమ ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు, ప్రభుత్వ భూముల అక్రమ అమ్మకాలు, కవిత లిక్కర్ స్కామ్, ధరణి పోర్టల్‌తో చేసిన భూ దోపిడీ, స్కీమ్‌ల పేరుతో చేసిన స్కాములు, గొర్రెల స్కామ్, సర్పంచ్‌లకు ఎగ్గొట్టిన బిల్లులు, మీరు చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పుల వివరాలు, దళితులపై మీ దౌర్జన్యాలు. ఇవే కాదు.. ఇంకా చాలా ఉన్నాయి. మీ బీఆర్ఎస్ దోపిడీ దొంగల అవినీతి వివరాలను నింపడానికి ఆ ఒక్క బ్యాగు సరిపోదు, ఇంకా చాలా బ్యాగులను నింపాల్సి ఉంది. కెటిఆర్ విచారణకు వెళ్ళిన ప్రతిసారీ ఆ బ్యాగులను లెక్కించమని చెప్పండి'' అంటూ బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ 'కౌంటర్ పోస్ట్ ' చేసింది.

# ఆదివాసీల కోసం ప్రత్యేక స్టడీ సర్కిల్



### ఆదివాసీల మాతృ భాషలో విద్యాబోధన, గోండు భాషలో ప్రాథమిక విద్యాభోధనపై అధ్యయనం

### ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆదివాసీల మాతృ భాషలో విద్యను అందించడం, గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి నివేదిక అందించాలి. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పులకు సంబంధించి పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలి. ఇప్పటికే మంజూరైన బిఈడి కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి నివేదిక తయారు అందించాలన్నారు. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని, ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులతో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంఎల్‌ఏ వెడ్మ బొజ్జు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంఘాల నేతలు ఆత్రం సక్కు, గోడం గణేష్, మేస్రం మనోహర్, మర్సకోల తిరుపతి, భాస్కర్, జుగున్కదేవు సర్మేది, కొడప హన్నుపటేల్, ఆద అమృతరావు, మేస్రం మోతీ రామ్, ఆత్రం సుగుణ, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, ప్రొఫెసర్ అప్క నాగేశ్వరరావు, ప్రొఫెసర్ రేగ రాజేందర్, ప్రొఫెసర్ సిదం కిశోర్, సిదం జగ్ను, ఆత్రం లక్ష్మణ్, సోయం భీంరావు , సిదం అర్జు, బుర్సా పోచయ్య, మేస్రం గంగారామ్ పాటు పలువురు ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ప్రతినిధులు విద్య, ఉద్యోగావకాశాలు, రోడ్లు, రవాణా, సాగు, తాగు నీటి వంటి పలు అంశాలు, సమస్యలను ముఖ్యమంత్రికి విన్నవించారు. ఆదివాసీల కోసం ఇప్పటికే చేపట్టిన పలు విషయాలను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాం తాలు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. కొమురం భీమ్ జయంతి, వర్ధంతిలను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే పలు అంశాలపై



అధికారులకు సూచనలిచ్చారు. ఐటిడిఎ ప్రాంతాలకు జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కోటా లో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. స్పెషల్ డ్రైవ్ కింద ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని, ఆదివాసీ రైతుల వ్యవసాయ బోర్లకు సోలార్ పం పుసెట్లు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్థూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయ డం వంటి చర్యలు ఇప్పటికే తీసుకున్నామన్నారు. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తున్నామని, ఆదివాసీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు.

### 'ఫ్యూచర్ సిటీ' పేరుతో...

# గొప్ప నగర నిర్మాణమే లక్ష్యం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం /హైదరాబాద్:** ఫ్యూచర్ సిటీ పేరుతో దేశంలోనే ఒక గొప్ప నగరాన్ని నిర్మించాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ లాంటి ప్రపంచ నగరాలతో పోటీ పడాలన్న ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా పెట్టుబడులతో ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను సిఎం ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) జాతీయ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడానికి, స్వేచ్ఛా వాణిజ్యం, మార్కెట్లు పనిచేయడానికి పారిశ్రామిక రంగం సహకరించాలని కోరారు. ప్రపంచంలోనే అత్యుత్తమ 'ఈజ్ ఆఫ్ డూయిం గ్ బిజినెస్' అందించడానికి తెలంగాణ రాష్ట్రం సిద్ధంగా ఉందని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్'లక్ష్యంతో సేవల రంగం కేంద్రీకృతంగా ఫోర్త్ సిటీని నిర్మించాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అని, హైదరాబాద్‌లో సంపూర్ణంగా నెట్ జీరో లక్ష్యాలతో పని చేస్తున్నామని సిఎం వివరించారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చడంలో భాగంగా 3200 ఆర్టీసీ బస్సుల స్థానంలో విద్యుత్ వాహనాలను సమకూర్చబోతున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రిజిస్ట్రేషన్, రోడ్



టాక్స్‌ను పూర్తిగా రద్దు చేశామని, ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు అత్యంత వేగంగా పెరుగుతున్నాయన్నారు. వరదలు లేని నగరంగా, దేశంలోనే పర్యావరణ హితమైన హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టామని, అందులో భాగంగా 55 కిలోమీటర్ల పొడవైన మూసీ పునరుజ్జీవ పనులను ప్రారంభించామని, 2050 నాటికి అవసరమయ్యే తాగునీటి అవసరాలకు అవసరమైన కార్యాచరణను ఇప్పటి నుంచే ప్రారంభించామని సిఎం రేవంత్‌రెడ్డి వివరించారు. తెలంగాణాకు మణిహారంగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టామని, అవుటర్ రింగ్ రోడ్డుకు రీజినల్ రింగ్ రోడ్డుకు మధ్యన రేడియల్ రోడ్లను నిర్మించనున్నామని, ఆయా ప్రాంతాల్లో ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఈవీ, సోలార్ పవర్ వంటి పరిశ్రమలు అక్కడ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. సుమారు 360 కి.మీ పొడవు ఉండనున్న రీజినల్ రింగ్ రోడ్డు వెంట 'రీజినల్ రింగ్ రైల్' ను నిర్మించాలని ప్రధానమంత్రిని కోరామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ చుట్టూ తయారీ పరిశ్రమ, మార్కెటింగ్‌కు అవసరమైన కేంద్రీకృత ప్రదేశాలను ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. చైనా తరహాలో రకరకాల క్లస్టర్లను సృష్టించాలని భావిస్తున్నామని, ఒక లైట్ సిటీ, మార్బుల్ సిటీ, గ్రానైట్ సిటీ, ఫర్నీచర్ సిటీ ఇలా ప్రత్యేక తరహాలో రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ మార్కెటింగ్ కార్యకలాపాల విస్తరణకు ప్రయత్నిస్తున్నామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే తెలంగాణ ప్రాంతంలో 70 శాతం పట్టణీకరణ జరుగుతుందని, రింగ్ రోడ్డు అవతలి గ్రామీణ తెలంగాణ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయం, సేంద్రీయ సాగు, రైతుల కోసం గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. చైనా ప్లస్ వన్ వ్యూహంలో హైదరాబాద్‌ను ప్రపంచంలో ప్రధాన పెట్టుబడుల కేంద్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అత్యుత్తమ వ్యాపార సౌలభ్యాలను అందించడానికి తెలంగాణ సిద్ధంగా ఉందని, సిఐఐ కలిసి రావాలని, అందరం కలిసి అద్భుతాలు సాధించవచ్చని తమ నమ్మకమని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ఈ సమావేశంలో సిఐఐ అధ్యక్షుడు సంజీవ్ పూరి, ఉపాధ్యక్షులు ఆర్.ముకుందన్, సిఐఐ డైరెక్టర్ చంద్రజీత్ బెనర్జీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ పాటు సిఐఐ ప్రతినిధులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### 'ఈ కార్ రేస్' సమగ్రంగా విచారణ జరిగితేనే

## 'నిధుల' విషయం బయటపడుతుంది




**ప్రజాపక్షం/ హైదరాబాద్:** 'ఫార్ములా ఈ కార్ రేస్' కేసులో సమ గ్రంగా విచారణ జరిగితేనే నిధుల దారి మళ్లింపు అంశాలు వెలుగులోనికి వస్తాయని టిజెఎస్ అధ్యక్షుడు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అన్నారు. నిధుల మళ్లింపుపై సరైన అనుమతులు లేకపోవడం, ఎన్నికల సమయంలో ఆ నిధులను ఎందుకు విడుదల చేశారనే విషయాలు వెలుగులోనికి రావాలన్నారు. తెలంగాణ ఫ్లెక్స్ ప్రింటర్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (టిఎఫ్‌పిఇడబ్ల్యుఎ) 2025 క్యాలెండర్‌ను హైదరాబాద్‌లోని టిజెఎస్ కార్యాలయంలో కోదండరామ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వ్యాపారం మంచి పురోగతిని సాధించాలని ఆకాంక్షించారు. సంఘం ఐక్యతను పెంపొందించడంతో పాటు సమస్యల పరిష్కారానికి, ప్రభు త్వంతో చర్చలు జరపడానికి కీలకంగా వ్యవహరిస్తుందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఫ్లెక్స్ ప్రింటర్స్ ఓనర్లపై అనేక కేసులను పోలీసులు నమోదు చేశారని, తద్వారా వారిని అనేక ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం వారిని వేధింపులకు గురి చేయకుండా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల భారం ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాలా దిశగా నడిపించిందని, కొత్తగా తీసుకున్న అప్పుల్లో 75 శాతం పాత అప్పులను తీర్చడానికే వెచ్చించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కృంగిపోవడానికి, ఆ ప్రాజెక్ట్ నిర్మాణ లోపాలే కారణమని రూర్కీ ఐఐటి ప్రొఫెసర్లు అధ్యయనంలో వెల్లడించినట్లు కోదండరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎఫ్‌పిఇడబ్ల్యుఎ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ అన్సారీ, ఉపాధ్యక్షులు రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ మహ్మద్ అలీ, టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్‌కుమార్, బైరి రమేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో అలసత్వం వీడాలి

### ఇంజనీర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నీటిపారుదల శాఖలో పని చేసే ఇంజనీర్లు విధి నిర్వహణలో అలసత్వం వీడి లక్ష్య సాధనకు కృషి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ రూపొందించిన 2025 డైరీని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్‌కు ఘనమైన చరిత్ర ఉందని ఆ వారసత్వాన్ని నేటి తరం కొనసాగించాలన్నారు. ఇంజనీర్లు తమ విధి నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్బోధించారు. హైదరాబాద్ విలీనంకు ముందే నిజాం పాలనలో ఏర్పడ్డ ఈ అసోసియేషన్‌కు తగిన గౌరవం, గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తగిన చేయూతనందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇఎన్‌సిలు అనిల్ కుమార్, విజయ భాస్కర్ రెడ్డి ,అసోసియేషన్ అధ్యక్షులు రాపోలు రవిందర్, ప్రధాన కార్యదర్శి చక్రధర్, అధ్యక్షుడు ధర్మ, కార్యనిర్వహక అధ్యక్షులు రాజశేఖర్, మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్యాల సాధనలో నీటిపారుదల ఇంజనీర్లు ముందుండాలన్నారు క్రమశిక్షణ, పారదర్శకతకు ప్రాధాన్యత నివ్వాలని ఆయన సూచించారు.

## రూ.168 కోట్లతో చేనేత అభయహస్తం పథకం అమలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలోని చేనేత, మర మగ్గముల కార్మికుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం రూ.168 కోట్లతో చేనేత అభయ హస్త పథకాన్ని ప్రభుత్వం అమలుకు శ్రీకారం చుట్టిందని చేనేతజౌళి శాఖ తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని ఆమోదించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం, అభి వృద్ధికి కట్టుబడి ఉందనేందుకు ఇదో ఉదాహరణ మాత్రమే అని అన్నారు. ఈ పథకం ద్వారా తెలంగాణ నేతన్న పొదుపు (పొదుపు నిధి), తెలంగాణ నేతన్న భద్రత (నేతన్న భీమా), తెలంగాణ నేతన్నకు భరోసాలు అమలు చేయడం జరుగుతుందని, నేతన్న పొదుపు కోసం బడ్జెట్‌లో రూ.115.00 కోట్లు, నేతన్న భద్రత కోసం రూ. 9 కోట్లు, నేతన్న భరోసా పథకానికి రూ.44 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణ నేతన్న పొదుపు (పొదుపు నిధి) ద్వారా చేనేత కార్మికులు తమ వాటా 8 శాతం పొదుపు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం 16 శాతం వాటా జమ చేస్తుందని, దీని ద్వారా దాదాపు 38వేల మంది చేనేత కార్మికులు లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. అదే పవర్ లూమ్ కార్మికులయితే, వారు 8 శాతం పొదుపు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం 8 శాతం వాటా జమ చేస్తుందని, దీని ద్వారా దాదాపు 15వేల మంది పవర్ లూమ్ కార్మికులు లబ్ధి పొందే అవకాశం ఉండనుందన్నారు. తెలంగాణ నేతన్న భద్రత (నేతన్న భీమా) ద్వారా చేనేత, పవర్ లూమ్ కార్మికులు, అనుబంధ కార్మికులందరికీ జీవిత భీమా అందించడం జరుగుతుందని, నమోదు చేసుకున్న కార్మికులు ఏ కారణం తోనైనా మరణిస్తే, నామినీకి రూ.5 లక్షలు చెల్లిస్తారని తెలిపారు. తెలంగాణ నేతన్నకు భరోసా ద్వారా చేనేత కార్మికులు తెలంగాణ మార్క్ లేబుల్‌ను ఉపయోగించి తయారుచేసిన తెలంగాణ వస్త్ర ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు వేతన మద్దతు అందించే విధంగా, పని ఆధారంగా ఒక సంవత్సరానికి ఒక్కొక్క చేనేత కార్మికునికి రూ. 18 వేల వరకు, అనుబంధ కార్మికునికి రూ. 6వేల వరకు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.అంతే కాకుండా చేనేత కార్మికుల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో నూలు డిపో ఏర్పాటు చేశామని, నేతన్నకి చేయూత కింద చేనేత కార్మికులకు రూ.290.09 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. రూ.22.25 కోట్ల నిధులతో నేతన్న భీమా, పావలవడ్డీ పథకం కింద 60 చేనేత సహకార సంఘాలకు రూ.1.09 కోట్లు, మరమగ్గ కార్మికులకు 10శాతం నూలు సబ్సిడీ పథకం కింద 2018 నుండి 2022 వరకు ఉన్న అన్ని బకాయిలు రూ 37.49 కోట్లు ఈ సంవత్సరంలోనే విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## ఎంఎల్‌సి అభ్యర్థులను ప్రకటించిన బిజెపి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో త్వరలో రెండు ఉపాధ్యాయ, మరో పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి బిజెపి తమ పార్టీ అభ్యర్థుల పేర్లను శుక్రవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. నల్గొండ–వరంగల్–ఖమ్మం ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి పులి సరోత్తం రెడ్డి, కరీంనగర్ నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి మల్కా కొమరయ్య (ఢిల్లీ పబ్లిక్ స్కూల్), కరీంనగర్ నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ పట్టభద్రుల అభ్యర్థిగా సి.అంజిరెడ్డి పేర్లను ప్రకటించారు.







**పులి సరోత్తం రెడ్డి :** వరంగల్‌కు చెందిన పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులు నిర్వహించారు. 2012 నుంచి 2019 వరకు పిఆర్‌టియూ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన ఆయన టీచర్స్ జెఎసీలో భాగంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.

**మల్కా కొమరయ్య :** కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లికి చెందిన మల్కా కొమరయ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బి.ఇ. పూర్తి చేశారు. పెద్దపల్లి, నిర్మల్, హైదరాబాద్‌లో పలు విద్యా సంస్థలను స్థాపించిన ఆయన కార్పొరేట్ విద్యాసంస్థల అధినేతగా ఉన్నారు.

**సి.అంజి రెడ్డి :** సంగారెడ్డి జిల్లాలోని రామచంద్రపురం చెందిన సి.అంజిరెడ్డి వ్యాపార వేత్త. ఆయనగత 2 దశాబ్దాలుగా ఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ పూర్తి




**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** జలమండలికి కొత్తగా కేటాయించిన 141 మంది జూనియర్ అసిస్టెంట్‌లకు (పీ అండ్ ఏ, ఎఫ్ అండ్ ఏ) శిక్షణ పూర్తైంది. గచ్చిబౌలిలోని ఈస్కీ క్యాంపస్‌లో గురువారం ప్రారంభమైన శిక్షణ తరగతులు నేటితో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ఈ.డి.మయాంక్ మిట్టల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్నవారికి శుభాకాంక్షలు తెలిపారు. జలమండలిలోని వివిధ విభాగాలపై అవగాహన కల్పించారు. ఓ అండ్ ఎం, ట్రాన్స్‌మిషన్, అడ్మినిస్ట్రేషన్, ఐటీ, రెవెన్యూ తదితర అంశాల గురించి తెలుసుకోవాలని సూచించారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని, పనిలో దానిని వినియోగించాలన్నారు. అంకితభావం, క్రమ శిక్షణతో విజయం సాధించవచ్చన్నారు. ఈ 141 మందిని 3 బ్యాచులుగా చేసి ట్రైనింగ్ ఇచ్చారు. ఇప్పటికే 2 బ్యాచులకు శిక్షణ పూర్తైంది. మిగిలిన బ్యాచ్‌కి సంక్రాంతి సెలవుల అనంతరం శిక్షణ ఇవ్వనున్నారు. తర్వాత వారికి వివిధ విభాగాలకు కేటాయించనున్నారు. టిజిపిఎస్‌సి నిర్వహించిన గ్రూప్4 పరీక్షల్లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులను ప్రభుత్వం జలమండలికి కేటాయించింది. ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా గ్రూప్–4లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు సిఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లిలో నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి పి అండ్ ఏ సిజిఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### కవులు, కళాకారులు...

# కలాలకు పదును పెట్టాలి

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కవులు,కళాకారులు తమ కలాలకు పదును పెట్టాలని, గళాలు విప్పాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శుక్రవారం నిర్వహించిన 'విధ్వంస జీవన విధానం సాంస్కృతిక చైతన్య' సదస్సుకు మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సంస్కృతి అంటే కేవలం ఆటపాటలు, నాట్యం, సంగీతం, సాహిత్యం, కవిత్వం, భాషకే పరిమితం కాదని, సంస్కృతి అంటే మన అస్తిత్వం. ప్రజల జీవన విధానం అని అన్నారు. ప్రజల జీవన విధానం ధ్వంసమైందని, ప్రజల జీవన విధానం గతి తప్పడం వల్లనే నేటి సమాజంలో అనేక రుగ్మతలు, పెడధోరణులు, నిత్యం ఎన్నో ఆకృత్యాలు, సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. ఆహారపు అలవాట్ల మార్పుతో అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర చేతిలో వైకుంఠం మాదిరి సెల్‌ఫోన్ చేతిలో బందీ అయ్యారని, సోషల్ మీడియాలో మునిగి తేలుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని చెప్పారు. యువత ఆన్‌లైన్ గేమ్స్‌కు, మత్తుపదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, కొంతమంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




టిజెఎస్ అధ్యక్షుడు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరాం మాట్లాడుతూ సాంస్కృతిక పునరుజ్జీవనం, ప్రజల జీవన విధానంలో మార్పులు తీసుకురావడానికి కవులు, కళాకారులు ప్రయత్నించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ విలువలు నిర్మించబోయే సంస్కృతికి ప్రాతిపాదిక కావాలన్నారు. దురాలవాట్లను వదులుకోవాలని, ప్రకృతిని ప్రేమించడం నేర్చుకోవాలన్నారు. సాంస్కృతిక విధాన రూపకల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం అభినందనీయమని, దీనికి కవులు, కళాకారులు చోధక శక్తిగా ఉండి ముందుకు నడిపించాలని ఆయన కోరారు.

సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు బలహీనమై, ఆత్మహత్యలు, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌కు యువత బానిసలై డబ్బులు పోగొట్టుకుంటున్నారని, కుల, మత విద్వేషం, అసహనం పెరగడం ఆందోళనకరమన్నారు. రైతులు, నిరాశ నిస్పృహలకు గురి కావొద్దని, వారికి అండగా ఉన్నామని ప్రభుత్వం భరోసానివ్వాలని సూచించారు. రైతులలో ఆత్మ స్థైర్యాన్ని కల్పించాల్సిన అవసరం కళాకారులపైనే ఉందన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్‌పర్సన్ డాక్టర్ జి.వెన్నెల మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంతో పాటు సమాజంలోని విలువల గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఒకడుగు ముందుకేసి సమాజహితం కోసం కవులు, కళాకారులను భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజలా మాట్లాడుతూ ప్రజలను జాగృతం చేసే పెద్ద బాధ్యత.. కవులు, కళాకారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జయరాజు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, ప్రముఖ కవి, పాటల రచయిత సుద్దాల అశోక్ తేజ, తెలంగాణ భాషా, సాంస్కృతిక సంచాలకులు డా.మామిడి హరికృష్ణ, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలచారి, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు ఎక్క యాదగిరి, మహమ్మద్ అలీ బేగ్, పద్మజారెడ్డి, వేలు ఆనందస్వామి, ఉమా మహేశ్వరి, మొగిలయ్య, గడ్డం సమ్మయ్య, కేతావత్ సోంలాల్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి

**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ సం ద ర్భంగా రామయ్య ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిఐపి, విఐపి సెక్టార్లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. ఇందులో భాగంగా 108 ఒత్తులతో హారతిని వెలిగించిన అర్చకులు స్వా మికి హారతి పట్టారు. సుగంధ ద్రవ్య పరిమణాల సువాసలతో ముక్కోటి వేడుగా కన్నులపండువగా సాగింది. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించి రాజవీధిలో స్వామిని ఊరేగించారు. భక్తులకు ఎలాం టి అసౌకర్యం కలుగకుం డా ఆలయం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అన్ని ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి సతీమణి పొంగులేటి మాధురి రెడ్డి, ఎంపి పోరిక బలరామ్ నాయక్, భద్రాచలం, పినపాక, ఇల్లెందు శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ దంపతులు, ఏఎస్‌పి విక్రాంత్ సింగ్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, దేవస్థానం ఇఓ రమాదేవి పాల్గొన్నారు.



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
గాజులరామారం సర్కిల్ - 26
NIT No. 17/DB/EE/GJRM/CIRCLE-26/GHMC/2024-25, 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేది: 10.01.2025
**పని పేరు:** సిసి రోడ్డు వేయడం, ప్రహరీ గోడ నిర్మాణం మరియు క్రిమి కీటకాలను నిరోధించడానికి అవుట్ సోర్సింగ్ సిబ్బందిని సమకూర్చడం, **అంచనా విలువ:** రూ.7890675.00, **ప్రారంభ తేది & సమయం:** 15.01.2025న మ.2.00గం.ల నుండి, **బిడ్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం:** 23.01.2025న మ.03.00గం.ల వరకు, ఇఇ **పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్-26, జిహెచ్ఎంసి. సెల్: 9849906776. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్-26, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 9005-PP/CL/ADVT/1/2024-25, Date: 10-01-2025

తెలంగాణ ప్రభుత్వము
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ :: వరంగల్ జిల్లా.
ఆర్.సి.నెం. C/242/2024 టెండర్ ప్రకటన తేది: 10.01.2025
2024-25 విద్యా సంవత్సరమునకుగాను వరంగల్ జిల్లాలోని (13) ప్రభుత్వ వెనుకబడిన తరగతుల ప్రీమెట్రిక్ మరియు కళాశాల వసతి గృహములకు సంబందించిన ఇడ్లీ పాత్రలు, గ్యాస్ స్టవ్‌తో చపాతీతవ మొదలైన వంటపాత్రలు సరఫరా చేయుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది.
**టెండర్ వివరములు:-** మెటీరియల్ సరఫరా చేయుటకు ఆసక్తి గలవారు రూ.5000/- **స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, నక్కలగుట్ట, హన్మకొండ నందు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, వరంగల్** గారి పేరున డి.డి. రూపంలో చెల్లించి కావలసిన టెండర్ షెడ్యూల్ ఫారమును జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, వరంగల్ గారి కార్యాలయము, నందు తేది. 15-01-2025 నాడు ఉదయం 10.30 గంటల నుండి తేది: 22-01-2025 మద్యాహ్నం 03.00 గంటల వరకు పొందవచ్చును. పూర్తి చేసిన సీల్డ్ టెండర్ ఫారములు తేది: 22-01-2025 రోజున సాయంత్రం 5.00 గంటలలోగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయము వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన సీల్డ్ బాక్స్‌లో వేయగలరు. అట్టి టెండర్‌ను అదనపు కలెక్టర్ (రెవెన్యూ), వరంగల్ గారి కార్యాలయము నందు తేది: 23-01-2025 రోజున మద్యాహ్నం 03.00గంటలకు తెరువబడును. గడువు తురువాత వచ్చిన టెండర్ ఫారములు స్వీకరించబడవు. **గమనిక:** ఇట్టి టెండర్లను వాయిదా వేయుటకు గాని, రద్దుపరచుటకు గాని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)/ చైర్మన్, డి.పి.సి., వరంగల్ జిల్లా గారికి పూర్తి అధికారము కలదు.
సం/- అదనపు-కలెక్టర్ (రెవెన్యూ) / చైర్మన్, డి.పి.సి. వరంగల్ జిల్లా గారి తరపున
DIPR R.O. No. : 8970-PP/CL/ADVT/1/2024-25, Date: 10-01-2025

ప్రజాపక్షం
శనివారం, జనవరి 11

# రాష్ట్రాల హక్కు హరిస్తున్న యుజిసి

అది యూనివర్సిటీలకు గ్రాంట్లు మంజూరు చేసే సంస్థ అని 'యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)' పేరే చెబుతున్నది. రాష్ట్ర యూనివర్సిటీల వైస్–ఛాన్సలర్ల, ఇతర నియామకాలను కంట్రోలు చేసే అధికారాన్ని కేంద్రప్రభుత్వం దానికి కట్టబెట్టటం మన రాజ్యాంగం ముఖ్య లక్షణమైన ఫెడరలిజంపై దాడి. బిజెపి సిద్ధాంతరీత్యానే ఫెడరలిజంకు వ్యతిరేకం, కేంద్రీకరణకు (సెంట్రలైజేషన్) అనుకూలం. అటువంటి ప్రభుత్వ పాలనలో ఇటువంటి ఉత్తర్వు రావటంలో ఆశ్చర్యం లేదు. అదేమిటంటే, యుజిసి కొత్త సంవత్సరంలో ప్రకటించిన కొత్త ముసాయిదా రెగ్యులేషన్స్. దానికి పెట్టిన పేరు – యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ "ఉన్నత విద్య ప్రమాణాలు కాపాడే నిమిత్తం యూనివర్సిటీలు, కాలేజీలలో టీచర్లు ఇతర అకడమిక్ స్టాఫ్ నియామకం, ప్రమోషన్‌లకు కనీస అర్హతలు". దేశంలోని ఉన్నత విద్యాసంస్థలపై నియంత్రణను కేంద్రం చేతిలోకి తీసుకోవటానికి ఇది మరొక ప్రయత్నం తప్ప మరొకటి కాదు. బిజెపియేతర రాష్ట్రాల్లో యూనివర్సిటీల వైస్‌ఛాన్సలర్ల నియామకంలో ఇటీవల కాలంలో సంభవించిన రాష్ట్ర గవర్నర్ – రాష్ట్ర ప్రభుత్వం మధ్య తలెత్తిన తీవ్రమైన వైరుధ్యాల నేపథ్యంలో దీనికి మరింత ప్రాధాన్యత ఉంది.

> యుజిసి ముసాయిదా రెగ్యులేషన్స్‌ను రాష్ట్రాలు లేక మరేదైనా సంస్థ అమలు చేయనట్లయితే వాటిని శిక్షించే నిరంకుశ అధికారాన్ని యుజిసికిచ్చాయి. అన్ని యూనివర్సిటీలను బెదిరించి తమ మార్గంలోకి తెచ్చుకునేందుకు ఈ హెచ్చరికలు ఉద్దేశించాయి.

యుజిసి ప్రకారం దేశంలో 56 కేంద్ర యూనివర్సిటీలు, 481 రాష్ట్ర యూనివర్సిటీలున్నాయి. ఇంకా అనేక ప్రైవేటు యూనివర్సిటీలు, డీమ్డ్ టు బి యూనివర్సిటీలు విద్యా వ్యాపారంలో ప్రవేశించాయి. తాజా ముసాయిదా రెగ్యులేషన్స్ ప్రకారం రాష్ట్ర యూనివర్సిటీలకు సైతం వైస్–ఛాన్సలర్ల నియామకం అధికారాన్ని, వాటిని నడిపే తీరును కేంద్ర ప్రభుత్వం యుజిసి ద్వారా స్వాయత్తం చేసుకోబోతుంది. ముసాయిదా రెగ్యులేషన్స్ దేశంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్‌ఛాన్సలర్ నియామక పద్ధతిని నిర్దేశించాయి. వీసిల ఎంపికకు నియమించే సెర్చ్ అండ్ సెలక్ట్ కమిటీ కూర్పులో మార్పును ప్రతిపాదించాయి. ఇప్పటివరకు అట్టి త్రిసభ్య కమిటీలో యుజిసి నామిని, రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసినట్లు ఛాన్సలర్ ప్రతినిధి, యూనివర్సిటీ సిండికేట్/సెనేట్/ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నామినీ ఉంటారు. కొత్త క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర పూర్తిగా మృగ్యం చేయబడింది. రాష్ట్ర ప్రభుత్వం స్థానంలో ఆ అధికారం గవర్నర్–కం–ఛాన్సలర్‌కు ఇవ్వబడింది. ఆయన కేంద్ర ప్రభుత్వ ప్రతినిధే కదా! ఈ రెగ్యులేషన్లు వీసిల నియామకాన్ని కేంద్రీకృతం చేయటమేగాక బిజెపి/ఆర్ఎస్ఎస్ సానుభూతిపరులను నియమించేందుకు వీలు కల్పిస్తుంది. కేరళలో ఈ విపరీతాన్ని ఇంతముందే చేశాం. గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ సెర్చ్ అండ్ సెలెక్ట్ కమిటీ సిఫారసును త్రోసిపుచ్చి ఒక యూనివర్సిటీకి ఆర్ఎస్ఎస్ సానుభూతిపరుణ్ణి వీసిగా నియమించారు.

బిజెపి ప్రభుత్వం దేశంపై విధించిన నూతన విద్యావిధానం(ఎన్ఇపి) విద్యావ్యవస్థను కేంద్రీకృతం, మతమయం చేయటానికి బాటవేసింది. విద్యావ్యవస్థలో ప్రాథమిక భాగస్వాములైన టీచర్లు, విద్యార్థులు గట్టిగా వ్యతిరేకించినా లక్ష్యపెట్టలేదు. యుజిసి తాజా ముసాయిదా రెగ్యులేషన్స్ ఆ విధాన దిశను ముందుకు తీసుకువెళుతున్నది. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుంచీ తమ మతతత్వ ఎజెండా అమలుకు యూనివర్సిటీలు, ఇతర ఉన్నత విద్యాసంస్థలపై దృష్టిపెట్టింది. వాజ్‌పేయి ప్రభుత్వంలో కూడా విద్యాశాఖను (మురళీమనోహర్ జోషీ) అది కావాలని తీసుకుంది. మోదీ ఎన్‌డిఎ ప్రభుత్వంలో కూడా విద్య, సాంస్కృతిక వ్యవహారాల శాఖలు వారివే. తమ భావజాలాన్ని యువత మనస్సులలోకి ఎక్కించేందుకు ఇవి అత్యంత కీలకమైన శాఖలని తెలుసు. గత పదేళ్లలో బిజెపియేతర రాష్ట్రాల్లో ఇందుకు గవర్నర్‌లను దుర్వినియోగం చేస్తున్నది. కేరళ, తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు ఈ ప్రయత్నాన్ని ప్రతిఘటించాయి. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నా మోదీ ప్రభుత్వం ఏకపక్షంగావ్యవహరిస్తూ రాష్ట్రాల అధికారాన్ని వమ్ము చేస్తున్నది. యుజిసి ముసాయిదా రెగ్యులేషన్స్‌ను రాష్ట్రాలు లేక మరేదైనా సంస్థ అమలు చేయనట్లయితే వాటిని శిక్షించే నిరంకుశ అధికారాన్ని యుజిసికిచ్చాయి. అన్ని యూనివర్సిటీలను బెదిరించి తమ మార్గంలోకి తెచ్చుకునేందుకు ఈ హెచ్చరికలు ఉద్దేశించాయి. 30 రోజుల్లో అభిప్రాయాలు తెలపాలని ఈ ముసాయిదా రెగ్యులేషన్లను యుజిసి వెబ్‌సైట్‌లో ఉంచింది. మన విద్యావ్యవస్థను, దేశ భవిష్యత్‌ను కాంక్షించే వారందరూ తమ వ్యతిరేకతను తెలియజేసి ఆ రెగ్యులేషన్స్ ఉపసంహరణకు కృషి చేయాలి.

# ప్రార్థనాస్థలాన్ని ప్రయోగశాల చేసిన విక్రమ్ సారాభాయ్


డాక్టర్ దేవరాజు మహారాజు

భారతదేశం ప్రయోగించిన తొలి ఉపగ్రహం 'ఆర్యభట్ట' అని చాలా మందికి తెలిసే ఉంటుంది. కానీ, ఆ ఆలోచన, ఆ కృషి శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్‌దని ఏ కొద్ది మందికో తెలిసి ఉంటుంది. సైన్సు ఫలితాలను హాయిగా అనుభవించడం తప్ప, వాటికోసం జీవితాలను అర్పించిన వారిని గుర్తుంచుకోవడం మన జనానికి ఇంకా అలవడ లేదు. ఇతర గ్రహాలకు రాకెట్లు పంపుతున్నది మన శాస్త్రవేత్తలే – అవి పక్కన పెట్టి, గ్రహపూజలు చేస్తున్నది కూడా మన జనాలే ! భారతీయ సమాజం వైజ్ఞానిక స్పృహతో ఎప్పుడు వ్యవహరిస్తుందో ఏమో. రష్యా స్పుత్నిక్ ఉపగ్రహం ప్రయోగించగానే, మన భారతదేశం కూడా అంతరిక్ష పరిశోధనలు ప్రారంభించాలని కలలు గన్నవారు విక్రమ్ సారాభాయ్. ఉట్టి కలలు కనడమే కాదు, కలల్ని నిజం చేయడానికి పథకాలు వేసినవారు. భారత ప్రభుత్వానికి తన ప్రణాళికలు సమర్పించి, ఒప్పించి 1962లో ఇండియన్ నేషనల్ కమిటి ఫర్ స్పేస్ రీసర్చ్ (INCOSPAR) రూపొందడానికి కారణమైన వారు. దానికి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వారు. ఏడేళ్ళ తర్వాత 1969లో దాని పేరు మార్చి, ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్ (ISRo)గా రూపుదిద్దినవారు. దానికి మళ్ళీ సలహాదారుగా, వెన్నుదన్నుగా నిలబడినవారు అన్నీ విక్రమ్ సారాభాయే! అటువంటి వాణ్ణి ప్రపంచం "భారతీయ అంతరిక్ష అధ్యయనానికి పితామహుడి"గా గుర్తించుకుంది. ఈ దేశం పద్మ భూషణ్ (1966), పద్మ విభూషణ్ (1972)ఇచ్చి గౌరవించుకుంది. ఆ సమయంలో వైజ్ఞానిక స్పృహగల దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ఉండడం... విక్రమ్ సారాభాయ్, హోమి జె. బాబా లాంటి ఎంతోమంది శాస్త్రవేత్తలకు స్ఫూర్తి దాయకమైంది. నెహ్రూ గొప్ప దార్శనికుడు గనక, ఆయన తన కాలంలోనే దాదాపు అన్ని జాతీయ పరిశోధనా సంస్థలు ప్రారంభించారు.

విక్రమ్ సారాభాయ్ దేశంలోనే మొట్టమొదటి రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని కేరళలోని తుంబా గ్రామంలో కొబ్బరి చెట్ల మధ్య ఏర్పాటు చేశారు. ఆ గ్రామం తిరువనంతపురం విమానాశ్రమానికి దగ్గరగా ఉంది. అక్కడే దగ్గర్లో ఉన్న సెంట్ మేరీ మగడెలినేస్ చర్చ్‌ని తమ ముఖ్య కార్యాలయంగా చేసుకున్నారు. శాస్త్రవేత్తలంతా అక్కడి నుండే పనిచేసేవారు. ఆ పక్కన ఉన్న బిషప్ ఇంటిని వర్క్‌షాపుగా మార్చేశారు. దానికి ఆనుకుని ఉన్న పశువుల కొట్టం ప్రయోగశాల అయ్యింది. ఆ ప్రయోగశాలలో యువ ఎపిజె అబ్దుల్ కలాం కూడా పనిచేశారు. తర్వాత కాలంలో నెల్లూరు దగ్గర శ్రీహరి కోటలో ఇస్రో కేంద్రం అభివృద్ధి చెంది, ఘన విజయాలు సాధిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. మారిన ఇప్పటి పరిస్థితుల్లో ప్రార్థనా స్థలాన్ని వైజ్ఞానిక ప్రయోగశాలగా మార్చడం ఎవరికైనా సాధ్యమవుతుందా? మరి ఆరోజుల్లో విక్రమ్ సారాభాయ్ చేసి చూపారు. వైజ్ఞానిక ప్రగతి ముఖ్యం! అది సమాజానికి పనికొస్తుంది. అందరినీ కలుపుతుంది. మత విశ్వాసాలది ఆ తర్వాతి స్థానం. అవి వ్యక్తిగతం. వేరు వేరు మతాలు, వేరు వేరు విశ్వాసాలు, అవి జనాన్ని విడదీసేవి.

12, ఆగష్టు 1919న విక్రమ్ సారాభాయ్ ఒక సంపన్న వ్యాపార కుటుంబంలో పుట్టారు. తండ్రి అంబాలాల్ సారాభాయ్ అహ్మదాబాదులో పెద్ద వ్యాపారస్తుడు. విక్రమ్ తల్లిదండ్రులు ప్రారంభించిన రిట్రీట్ స్కూల్లోనే చదివి, ఆ తర్వాత అహ్మదాబాదు కళాశాలలో భౌతిక శాస్త్రం చదివాడు. కాదలుచుకుంటే ఆయన దేశంలో పెద్ద పారిశ్రామిక వేత్త కాగలిగేవాడు. కుటుంబమే పెద్ద పారిశ్రామిక కుటుంబం. పైగా, స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొన్న కుటుంబం. కానీ, యువ సారాభాయ్ అభిరుచి గణితం, భౌతిక శాస్త్రాలపై ఉండేది. అందుకే ఇంగ్లాండు వెళ్ళి 1937లో సెయింట్ జోన్స్ కళాశాలలో ఆ విషయాలతోనే మాస్టర్స్ డిగ్రీ తీసుకున్నారు. ఇరవై నాలుగవ ఏట, చిన్న వయసులో కేంబ్రిడ్జి నుండి డాక్టరేట్ తీసుకుని స్వదేశం తిరిగొచ్చారు.. 1943లో విక్రమ్ సారాభాయ్ తన ఇరవై నాలుగో ఏట, కాశ్మీర్‌లో హిమాలయాల మీదికి వెళ్ళారు. ఎత్తయిన ప్రదేశాలలో (HIGH ALTITUDE) సూర్య కిరణాల (CosAMIC RAYS) ప్రభావం ఎలా ఉంటుందో పరిశోధన చేయాలన్నది ఆయన ఆశయం. ఎంతో ఉత్సాహంగా ఉద్వేగభరితంగా సాగిన ఆ అధ్యయనం, ఆయనలో ఒక కొత్త కోరికకు బీజం వేసింది. సూర్యకిరణాలపై పరిశోధన కోసం ప్రత్యేకించి ఒక ప్రయోగశాలను నెలకొల్పాలని ఆయనకు అనిపించింది. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలయ్యాక, విక్రమ్ సారాభాయ్ బెంగుళూరులోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ లో చేరారు. అప్పుడు అది ప్రసిద్ధ శాస్త్రవేత్త సి.వి. రామన్ నేతృత్వంలో పనిచేస్తూ ఉంది. రామన్ సహచర్యంలో సారాభాయ్ అనేక విషయాలు గ్రహించి, బాగా రాణించారు. కాస్మిక్ కిరణాలపై ప్రారంభించిన ఆయన పరిశోధనలకు హోమి జె బాబా కూడా తన సహాయ సహకారాలు అందించారు.

ఆ తరువాత సారాభాయ్ అహ్మదాబాదులో ఫిజికల్ రీసర్చ్ లెబోరేటరీ ప్రారంభించారు. దాంతో అంతరిక్షానికి, కాస్మిక్ రేస్‌కి సంబంధించిన పరిశోధనలు దేశంలో ప్రారంభమయ్యాయి. 1955లో కాశ్మీర్‌లోని గుల్‌మార్గ్‌లో ఆ సంస్థకు సంబంధించిన మరో శాఖను ప్రారంభించినప్పుడు దానిని అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించారు. అలాగే కొడైకెనాల్, తిరువనంతపురాలలో కూడా వెంటవెంటనే సారాభాయ్ శాఖలు ప్రారంభించారు. ఈ రోజు మన దేశం అంతరిక్షరంగంలో దూసుకుపోతూ ఉందంటే, దానికి కారణం విక్రమ్. ఎ. సారాభాయే! అయితే ఆయన చేసిన కృషి – ఫలితాలనిచ్చే సమయానికి ఆయన లేకుండా పోయారు. భారతదేశం ప్రయోగించిన తొలి ఉపగ్రహం 'ఆర్యభట్ట' : సెటిలైట్ ఇన్‌స్ట్రక్షనల్ టెలివిజన్ ఎక్స్‌పరిమెంట్ (సైట్)– రెండూ ఆయన మరణానంతరం ఉపయోగంలోకి వచ్చాయి. తుంబా రాకెట్ ప్రయోగశాల నుండి ఆ ఉపగ్రహం ప్రయోగింపబడి వివిధస్థాయిలలో దూరదర్శన్ ద్వారా విద్యా కార్యక్రమాలు ప్రసారంకావడం మనకు తెలుసు. 1975–76లలో SITE తొలి దశలో 2,400 భారతీయ గ్రామాలలోని ఐదు మిలియన్‌ల ప్రజానీకానికి విద్యా కార్యక్రమాలను అందించింది. ఈ రోజు దేశంలో కేబుల్ కనెక్షన్‌తో టెలివిజన్ లేని ఇల్లు ఉండదేమో. దేశ ప్రజలకు కేబుల్ టి.వి అందుబాటులోకి రావడానికి కారకుడు కూడా విక్రమ్ సారాభాయే. ఆయన అమెరికాలోని నాసా పరిశోధనా కేంద్రం సలహా సంప్రదింపులతో సైట్ కి 1975లో రూపకల్పన చేసినందువల్లే, కేబుల్ టివిద్వారా ఇప్పుడు వందల ఛానళ్ళు చూడగలుగుతున్నాం.

అంతరిక్షరంగానికి సంబంధించి ఎన్ని ప్రయోగాలు చేసినా సారాభాయి తన ధ్యేయాన్ని మరవలేదు. సూర్యకిరణాలపై తాను చేయదలచిన పరిశోధన కొనసాగిస్తూనే వచ్చారు. కాస్మిక్ రేస్( సూర్యకిరణాలు) అంతరిక్షం నుండి భూమిపైకి ప్రసరించే ఒక శక్తి ప్రవాహం. ఇవి సూర్యునితోనూ, పర్యావరణంతోనూ, అయస్కాంత శక్తితోనూ ప్రభావం చెందుతూ ఉంటాయి. అంతేకాదు కిరణాలు గ్రహాల మధ్య ప్రసరిస్తున్నప్పుడు కూడా అవి మరింత ప్రభావానికి లోనవుతాయి. సూర్య కిరణాలపై జరిపే పరిశోధనల మూలంగానే పర్యావరణాన్ని గురించి, భూ అయస్కాంత స్థితి గురించి, సూర్యుడి నైజం గురించి, విశ్వాంతరాళం గురించి అనేక విశేషాలు బయటపడతాయని సారాభాయ్ చిన్న వయసులోనే ఊహించారు. పరిశోధన ప్రారంభించారు. దానికి కొనసాగింపుగానే ఇప్పుడు దేశంలో అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. ఫిజికల్ రీసర్చ్ లాబొరెటరీ, ఇస్రోలే కాక, ఆయన మరికొన్ని సంస్థలకు కూడా రూపకల్పన చేశారు. టెక్స్‌టైల్ పరిశ్రమను ఆధునీకరించేందుకు ఓ సంస్థ – అతిర; యాజమాన్య నైపుణ్యాన్ని పెంపొందించేందుకు – ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ ; విజ్ఞాన శాస్త్ర ప్రాచుర్యానికి ఓ సంస్థ; హైదరాబాదులో ఇసిఐయల్; జార్ఖండ్‌లో యురేనియం కార్పొరేషన్ మొదలైనవన్నీ ఆయన పథకం ప్రకారమే వెలుగు చూశాయి. హోమి జె బాబా మరణానంతరం అణుపరిశోధనా సంస్థ బాధ్యతలు కూడా సారాభాయ్ నిర్వహించారు.



అణుపరిశోధనా రంగంలో, అంతరిక్ష పరిశోధనారంగంలో మనదేశం ముందంజ వేసిందంటే అందుకు కారణం హోమి.జె. బాబా – విక్రమ్ అంబాలాల్ సారాభాయ్ ! టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసర్చ్ నెలకొల్పి దేశాన్ని అణు పరిశోధనారంగం వైపు మరల్చింది హోమి జె బాబా అయితే, ఫిజికల్ రీసర్చ్ లాబొరేటరీ నెలకొల్పి దేశాన్ని అంతరిక్ష పరిశోధనవైపు మరల్చింది విక్రమ్ సారాభాయ్. దేశానికి అత్యుత్తమ వైజ్ఞానిక సేవలందించడంలో వీరిద్దరికీ కొన్ని పోలికలున్నాయి.

విక్రం సారాభాయ్ (12 ఆగష్టు 1919 – 30 డిసెంబర్ 1971) భార్య మృణాళినీ సారాభాయ్ ( 11 మే 1918 – 21 జనవరి 2016) ప్రపంచ ప్రఖ్యాతి పొందిన నర్తకి. ఆమె కేరళ/ తమిళనాడులో పుట్టారు. బాల్యం స్విట్జర్లాండ్‌లో గడిపారు. పాశ్చాత్య నృత్యం అభ్యసించారు. వారిది కూడా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ మే. తండ్రి సుబ్బరామ స్వామినాధన్ మద్రాసు హైకోర్టులో లాయరు. తల్లి అమ్ము స్వామినాధన్ స్త్రీ హక్కుల నేత. లోక్‌సభలోనూ, రాజ్యసభలోనూ పార్లమెంటు మెంబర్‌గా ఉన్నారు. మృణాళినీ సారాభాయ్ అక్క లక్ష్మి, సుభాస్ చంద్రబోస్ ఆర్మీలో మహిళా రెజిమెంట్‌కు సారధ్యం వహించిన కెప్టెన్ ! కెప్టెన్ లక్ష్మిగా ప్రసిద్ధురాలు. ఈ ఇద్దకు అక్కాచెల్లెళ్ళూ భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ, పద్మ భూషణ్‌లు స్వీకరించారు. మృణాళిని –విక్రమ్ సారాభాయ్ దంపతుల కూతురే నర్తకి, నటి, సామాజిక కార్యకర్త మల్లికా సారాభాయ్. కొడుకు కార్తికేయ సారాభాయ్ పర్యావరణ పరిరక్షణ శాఖలో శాస్త్రవేత్త. విక్రమ్ సారాభాయ్ కన్నా మృణాళిని సంవత్సరం పైగా పెద్దది. ఆయన శాస్త్రవేత్త అని తెలియకుండానే, ఆయన ఊటీలో టెన్నిస్ ఆడుతుండగా చూసి, ఆయనలోని క్రీడా నైపుణ్యానికి, స్ఫూర్తికి ముచ్చట పడ్డారు. తర్వాత ఇద్దరి మధ్య స్నేహం పెరిగింది. తను చేయదలుచుకున్న కార్యక్రమా లు చాలా ఉన్నాయని అందువల్ల పెండ్లి చేసుకోబోవడం లేదని చెప్పిన విక్రమ్, ఆరునెలల తర్వాత ఆమెతో పెండ్లికి ఒప్పుకున్నారు.

కేరళలో పుట్టిన మృణాళిని భర్తతోపాటు అహ్మదాబాదులో స్థిరపడి, అక్కడే కన్నుమూశారు. అహ్మదాబాదుకు చెందిన విక్రమ్ సారాభాయ్ కేరళ – కోవలం బీచ్‌కు దగ్గర్లో కన్నుమూశారు. అయితే ఆరోగ్యంగా ఉన్న శాస్త్రవేత్త 52ఏళ్ళకే అకాలమరణం చెందడం వివాదాస్పదమైంది. కారణాలేవైనా విచారణ జరుగలేదు. సుభాస్ చంద్రబోస్, లాల్ బహద్దూర్ శాస్త్రీల మరణాలవలె వీరి మరణం గూర్చి కూడా పూర్తి వివరాలు తెలియవు. ఏమైనా, సైన్సుకూ సమాజానికి ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ప్రపంచవ్యాప్తంగా అనేక గౌరవాలు, పురస్కారాలు ప్రకటింపబడ్డాయి.

ఇంటర్నేషనల్ ఆస్ట్రనామికల్ యూనియన్ – ఆయన పేరు పెట్టుకుని గౌరవించింది. భారతీయ వైజ్ఞానికరంగం కొత్త పుంతలు తొక్కడానికి నాంది పలికిన సారాభాయ్, మహోన్నత వ్యక్తిత్వంతో వైజ్ఞానిక దార్శనికుడిగా దేశానికి చేసిన సేవ ఎనలేనిది. మహాత్మా గాంధీ, విక్రమ్ సారాభాయి గుజరాత్‌కు చెందిన వారే. కానీ ఇప్పుడు దేశాన్ని అమ్ముతున్న గుజరాత్ ప్రముఖులతో వారికి పోలికే లేదు. అహింసకు, మానవత్వానికి ప్రతీకగా నిలిచిన జైనమతం పాటించింది సారాభాయ్ కుటుంబం. మరి ఇప్పుడు మతం పేరుతో మనుషుల్ని నరుకుతున్న ఈ రాజకీయాలను ఏమనాలో తెలియడం లేదు. కుహనా దేశభక్తుల్ని మట్టి కరిపించి, సారాభాయ్ లాంటి దేశ భక్తుల్ని గుర్తు చేసుకోవాల్సి ఉంది.

*(సుప్రసిద్ధ సాహితీవేత్త, బయాలజీ ప్రొఫెసర్)*

## పదవీ విరమణ వయస్సు పెంచాలనుకోవడం సమంజసమేనా?

లేఖ

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును పెంచాలనుకోవడం ఆందోళనకరమైన విషయం. గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల వరకు మూడు సంవత్సరాల వయస్సును పెంచింది. తెలంగాణ రాష్ట్రం లోని నిరుద్యోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పేద, బడుగు, బలహీన, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీస్ విద్యార్థులు ఫీజుల రూపంలో లక్షలు చెల్లించి ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారు. డిగ్రీ చదివి ఉద్యోగావకాశాలు లేకపోవడం వల్ల నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును సంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాల వరకు ప్రతిపాదన ఉన్నట్లు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో చూసిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులే కాకుండా ప్రతి ఒక్కరికీ 60 సంవత్సరాలు రాగానే చూపు మందగించడం, మోకాళ్ళ నొప్పులు, ఇతర మానసిక, శారీరక వ్యాధులు వస్తాయి. మానసిక ఒత్తిడికి, మానసిక క్షోభకు గురౌతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదవీ విరమణ వయస్సును పెంచడం వలన ప్రతినెలా జీతాలను ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి వస్తుంది. కొత్తవారి జీతాలు పాత ఉద్యోగ ఉపాధ్యాయుల జీతాలలో నాలుగో వంతు ఉంటాయి. ఒక్కరి స్థానంలో నలుగురు కొత్త ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు వస్తారు. శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక రంగాల్లో నైపుణ్యం కొత్తవారికి ఎక్కువగా తెలిసి ఉంటుంది. కొత్తగా ఉద్యోగం లో చేరిన వారు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారు. ప్రతి సంవత్సరం వేలమంది విద్యార్థులు డిగ్రీలు చేసి ఉన్నతోన్నత చదువులు చదివి విశ్వవిద్యాలయంల నుండి బయటకు వస్తున్నారు. వారికి ఉద్యోగావకాశాలు కల్పించాల్సిన బాధ్యత అవసరం ఆవశ్యకత ఎంతైనా ప్రభుత్వంపై ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య విషయాలను నిరుద్యోగ యువకుల ఉద్యోగ అవకాశాలను దృష్టిలో పెట్టుకొని మానవ తా దృక్పథంతో పదవీ విరమణ వయస్సును పెంచాలనుకోవాలన్న ఆలోచన ఏ మాత్రం ఉన్నా విరమించుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసింది. తెలంగాణ ఉన్నత న్యాయస్థానం హైకోర్టు కూడా తెలంగాణ రాష్ట్రంలోని పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ కమ్యూటేషన్, గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని సూచనలు చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ సర్కా ర్ ఉద్యోగ, ఉపాధ్యాయ పదవీ విరమణ వయస్సును పెంచదనే నమ్మకంతో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయి.

డాక్టర్ ఎస్. విజయ భాస్కర్

# శ్రమ దోపిడీ చేయడానికే మానవ అక్రమ రవాణా!

ఒక నిస్సహాయ దుర్భర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తి శ్రమను ఉచితంగా లేదా అత్యల్ప వేతనమిచ్చి దోచుకోవడం, వెట్టిచాకిరి, బంధించి లేదా భయపెట్టి గృహ పనులను చేయించుకోవడం, బలవంతంగా పడుపు వృత్తిలోకి దించి వ్యాపారం చేయడం, మోసం చేస్తూ బలహీనులను వాడుకోవడం, మానవ హక్కుల హననాలు లాంటి చర్యలను మానవ అక్రమ రవాణాగా పేర్కొంటాం. నేటి అత్యాధునిక సమాజంలో కూడా ఇలాంటి భయంకర, అభ్యంతరకర దురాచారాలు కొనసాగడం అత్యంత ఆక్షేపణీయం.

ఈ దురాచారాలు నేడు విశ్వవ్యాప్తంగా కొనసాగడం, మిలియన్ల అభాగ్యుల జీవితాలు చీకట్లోనే కలిసిపోవడం జరుగుతున్న సమయంలో ఇలాంటి మానవ అక్రమ రవాణా, అపరిమిత శ్రమ దోపిడీలను సామాన్య ప్రజానీకానికి అవగాహన పర్చడానికి అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినం వేదికలను ప్రతి ఏట 11 జనవరిన పలు దేశాల్లో నిర్వహించడం ఆనవాయితీగా మారింది. బలవంతంగా అతి కష్టమైన పనులను అక్రమార్కులు తమ స్వార్థంకోసం చేస్తుండడం, ఎదిరించిన కుటుంబాలను సహితం బెదిరించడం లేదా హింసించ డం, మహిళల్ని బలవంతంగా పడుపు వృత్తిలోకి దించి వ్యాపారాలు చేయడం, శ్రమకు తగిన వేతనాలు చెల్లించకపోవడం, కనీస ఆహారాన్ని అందించకపోవడం, నిద్రకు కూడా తగు సమయం ఇవ్వకపోవడం, బయటి ప్రపంచానికి దూరంగా చీకటి గదుల్లో బంధించడం, వారి గుర్తింపును దాచడం, పాస్‌పోర్ట్/వీసా లాంటివి లాక్కోవడం లాంటి మానవ అక్రమ రవాణా దురాగతా లు జరుగకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద అధికంగా ఉన్నప్పటికీ సాధారణ పౌర సమాజ చొరవ కూడా అవసరం అవుతుందని గమనించాలి. జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినం2025 థీమ్‌గా అక్రమ రవాణా లోపాలను సవరిస్తూ బలమైన సమాజ నిర్మాణం అనబడే అంశాన్ని తీసుకున్నారు.

మానవ అక్రమ రవాణా, శ్రమ దోపిడీలను తగ్గించడానికి లేదా నివారించడానికి స్థానిక సమాజ చొరవ, కార్యకర్తలను శిక్షణలు, సమాచార వ్యాప్తి, బాధితులను ఆదుకోవడం, దోపిడీ ముంగిట్లో నిలబడిన అభాగ్యుల రక్షణ, అవసర నైపుణ్యాలు, గుర్తించే నెట్వర్క్ వ్యవస్థల స్థాపన, ప్రభుత్వంతో పౌర సమాజం కలిసి పని చేయడం, మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడుతున్న సంస్థల చొరవ, పాలసీలను రూపొందించి అమలు పరచడం, విద్యావంతుల విస్తృత ప్రచారం, అక్రమార్కులకు కఠిన శిక్షలు అమలు పరచడం లాంటి పలు చర్యలు దోహదపడతాయి. మానవ అక్రమ రవాణా, శ్రమ దోపిడీల పట్ల అవగాహన కలిగి ఉండడం మనందరి కనీస పాత్ర. మానవ హక్కులకు పట్టం కట్టడం, అక్రమార్జనపరుల భరతం పట్టడం, 11 జనవరి రోజుల బ్లూ రంగు దుస్తులు ధరిం చి అన్యాయానికి గురవుతున్న అభాగ్యులకు మన సంఘీభావాలను వ్యక్తం చేయడం మరిచి పోరాదు. శ్రమ దోపిడీ కనిపించని ప్రపంచ నిర్మాణంలో మనం కూడా భాగం అవుదాం, చీకటి గుహల్లో మగ్గుతున్న అస్థిపంజరాల జీవితాల్లో వెలుగులు నింపుదాం.

**(11 జనవరి జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినం సందర్భంగా)**

# ఎందుకింత మూర్ఖత్వం? అత్యుత్సాహం!

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. ఎపిలో పండుగ శోభ మొదలైంది. కోనసీమలో సంబరాలు కొనసాగుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో యువతులు, మహిళలు అందమైన ముగ్గులు వేస్తూ పండగకు ముందే కొత్త శోభను తీసుకొస్తున్నారు. కోనసీమలోని ఉభయ గోదావరి జిల్లాల్లో ఈ సందడి మరింత ఎక్కువగా ఉంది. సనాతన సారథి ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సంప్రదాయ సంక్రాంతి సంబరాలు కోడిపందాలు, గుండాట, పేకాట, క్యాబరే డాన్స్, జూదం పెచ్చరిల్లి పోయాయి. మరోవైపు డాకు మహారాజ్, గేమ్ చేంజర్, పుష్ప ప్రీ రిలీజ్ ఈవెంట్స్ పెట్టి జనాన్ని తొలి సినిమా టికెట్లు పెంచుకొని సిని మా అంటే సిగ్గు, నీతి మానం లేనిది అని కొత్త అర్థం చెబుతున్న హీరోలు. ఒకవైపు హింస, అశ్లీలత, అనైతికత, విచ్చలవిడితనం, తాగుడు పెంచి పోషించే సినిమాలను ప్రోత్సహిస్తూ మరోవైపు విద్యార్థులలో నైతికత, నైపుణ్యత పెంపొందించడానికి క్యాబినెట్ హోదాలో కలిగిన చాగంటి గారిని సలహాదారులుగా నియమించారు. మొదటిరోజే సినిమా చూసేయాలి, పండగ రోజు దర్శనం చేసుకోవాలి, పుష్కరాలప్పుడే గోదాట్లో మునగాలి, పున్నమి రోజు ప్రదక్షిణ చేయాలి, మాల్ ఓపెనింగ్ రోజు కొనాలి. ఈ మూర్ఖత్వమే కదా ప్రమాదాలకు కారణం. తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయారు. వైకుంఠ ఏకాదశి నాడు లక్షల సంఖ్యలో జనం తిరుమలకు వస్తారన్న అంచనాలు ఉన్నప్పటికీ దానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టత లోపించడం వైఫల్యంగా కనిపిస్తున్నది. తిరుపతిలో ఏర్పాటు చేసే టికెట్ కేంద్రాలు స్థానికులకు మాత్రమేనని గతంలో ప్రకటించేవారు. ఎవరైనా ఇతర ప్రాంతా ల భక్తులు కౌంటర్ల దగ్గరకు వచ్చినా టికెట్లు ఇచ్చేవారు. ఈ దఫా లోపం ఏమంటే, టికెట్ లేని వారిని తిరుమల కొండకు అనుమతించబోమ ని యాజమాన్యం ప్రకటించింది. దీనివల్ల ముఖ్యంగా తమిళనాడు ప్రాంతం నుంచి చాలా పెద్ద సంఖ్యలో ఎలాగైనా వైకుంఠ ద్వారాలలో ప్రవేశం పొందాలనే ఆతృతతో భక్తులు తిరుపతి చేరుకున్నారు. బుధవారం ఉదయానికి దూర ప్రాంతాల నుంచి రాత్రంతా ప్రయాణం చేసి అలసిపోయిన భక్తులు టికెట్ కౌంటర్లకు చేరుకున్నారు. గురువారం ఉదయం ఐదు గంటల నుంచి టికెట్లు ఇస్తారని ముందస్తుగా అధికారులు ప్రకటన చేసినా బుధవారం ఉద యం 10 గంటలకు కౌంటర్ల దగ్గరకు భక్తులు చేరుకోవడం మొదలైంది. ప్రతి గంటకు భక్తుల సంఖ్య పెరగడం ఉదయం నుంచి కనబడుతూనే ఉంది. జన సమ్మర్ధంగా ఉన్నటువంటి ప్రాంతాల్లో, నివాస ప్రాంతా ల్లో సన్నని ఇరుకు దారులలో వీటిని ఏర్పాటు చేయ డం, మలమూత్ర విసర్జనకు కూడా అవకాశం లేకుండా ఉండటం, ఆఖరుకు ఆహారం, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఎక్కడి నుంచో దూర ప్రాంతాల నుంచి వచ్చి గంటల తరబడి వేచి ఉండటం అడుగడుగునా కనిపించింది. 3,000 మంది పోలీసు లు, 1500 మంది విజిలెన్స్ సిబ్బందితో ప్రశాంతమైన వాతావరణంలో దర్శన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. ఇన్ని వేలమంది పోలీసులను కేటాయించామని చెబుతున్నా కౌంటర్లు దగ్గర భక్తులను నియంత్రించడానికి, క్రమబద్ధీకరించడానికి పోలీసులు పరిమిత సంఖ్య లో ఉండటం ఈ దుస్థితి కారణంగా ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిన, ఎందరో క్షతగాత్రులైన తరువాత ఇప్పుడు మనం చింతించడం తప్ప చేసేది ఏమి లేదు అని నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేసిన టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు. టివి రంగంలో నిష్ణాతుడైన బి ఆర్ నాయుడు ఈ మధ్యనే చైర్మన్‌గా వచ్చారని ముఖ్యమంత్రి ఆయన్ను వెనకేసుకు రావడం చూస్తుంటే ఎక్కడికి వెళుతున్నారో అర్థం కావడం లేదు. మరోవైపు ప్రీ రిలీజ్ ఫంక్షన్ రద్దు చేసుకొని మంత్రులు, టిటిడి బోర్డు సభ్యులు క్షతగాత్రుల పరామర్శకు క్యూ కట్టారు. మూడు సంవత్సరాల కిందట వచ్చిన కరోనా మనల్ని సామాజిక దూరం పాటించమని చెప్పింది, గత సంవత్సరం బాబా గారి పాదాల కింద భూమిని తాకడానికి 117 మంది బలైపోయారు, ఇప్పటికే చైనా నుంచి మరో వైరస్ తొంగి చూస్తోంది. ఏది ఏమైనా ప్రజలు జాగరూకత అవసరం. తొక్కిసలాటల్లో విలువైన ప్రాణాలు తీసుకోకండి. సంయమనం పాటిస్తే అందరికీ మంచిది.

**డా ఎం. సురేష్ బాబు,** 9989988912

# 'జై జవాన్, జై కిసాన్' రూపశిల్పి లాల్ బహదూర్ శాస్త్రి



స్వతంత్ర భారత రెండవ ప్రధానమంత్రి, పరమ దేశభక్తు డు, అద్వితీయ దార్శనికుడు లాల్ బహదూర్ శాస్త్రి 11, జనవరి 1966న ఉబ్జెకిస్థాన్, రష్యాలో ఉదయం తుదిశ్వాస విడిచారు. 1965 ఇండో పాక్ యుద్ధం తర్వా త రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణాన్ని తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా తాష్కంట్ ఒప్పందంలో సంతకం చేయడానికి వెళ్లిన లాల్ బహదూర్ శాస్త్రి అనుమానాస్పద పరిస్థితుల్లో మరణిం చడం, మరణానంతరం పోస్ట్ మార్టమ్ కూడా చేయకపోవడం, గుండె పోటుతో మరణించారని అధికారిక ప్రకటన చేయడం గత 59 ఏండ్లుగా వారి మరణం వీడని మిస్టరీగానే మిగిలిపోవడం విచారకరం.

జై జవాన్–జై కిసాన్ అనబడే అత్యంత శక్తివంతమైన, అవసరమైన నిత్య నినాదాన్ని ఇచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి దేశాభివృద్ధిలో రైతులు, సైనికుల పాత్రను నొక్కివక్కాణించారు. అపరిమిత అంకితభావం, నైతిక ప్రవర్తన, నీతివంతమైన పాలన, పారదర్శకత, జవాబుదారీతనం, ప్రధాని పదవి ఉన్నప్పటికీ అత్యంత సాధారణ జీవన విధానాన్ని కొనసాగించడం, దేశ భద్రతపై పట్టు సాధించి భరతమాత ముద్దు బిడ్డగా చరిత్రలో నిలిచారు. 1965లో జరిగిన ఇండోపాక్ యుద్ధంలో శాస్త్రి చూపిన తెగువ, భారత్‌ను యుద్ధంలో విజేతగా నిలిపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రధాని గా శాస్త్రి ప్రతిభగల పాలనా విధానాలు దేశానికి రాజకీయ, ఆర్థిక పునాదులను పటిష్ట పరిచారు.

**శాస్త్రి బిరుదాంకితుడు:** యుపి, ముగల్సరాయ్ నగరంలోని ఒక సాధారణ కుటుంబంలో 02 అక్టోబర్ 1904న జన్మించిన లాల్ బహదూర్ కాశీ విద్యాపీఠ్ ప్రాంగణంలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొంటూ మహాత్మా గాంధీకి దగ్గర అయ్యారు. చదువుకున్న సమయంలోనే లాల్ బహదూర్ చూపిన ప్రతిభను మెచ్చి శాస్త్రి అనే మేధావిగా బిరుదును పొందారు. స్వతంత్ర భారత ప్రభుత్వంలో రైల్వే/విదేశాంగ/హోమ్ లాంటి మంత్రి పదవులను నిర్వహించి తన పాలనాదక్షతను రుచి చూపి 2వ ప్రధాన మంత్రిగా 1964–66 మధ్య సేవలు అందిస్తూ అకాల మరణం చెందా రు.

అజాతశత్రువు, అలుపెరుగని సేవకుడు, నీతి నిజాయితీకి మారు పేరు, నిత్య కృషీవలుడు, ఆలోచనపరమైన ముందుచూపు, ఆధునిక భారత నిర్మాణం లో కీలక పాత్ర పోషించిన దేశ భక్తిపరుడి 59వ వర్ధంతి సందర్భంగా లాల్‌బహదూర్ శాస్త్రి గారి స్మారక విజయ్ ఘాట్ సాక్షిగా హృదయపూర్వక నివాళులు అర్పిద్దాం. ఆయన సేవలకు గుర్తింపుగా మరణానంతరం 1966లో భారతరత్న పౌర పురస్కారం కూడా ఇవ్వడం సముచితంగా ఉన్నది. లాల్ బహదూర్ శాస్త్రి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలవాలని, దేశ పౌర సమాజానికి దారి దీపం కావాలని కోరుకుందాం.

(11, జనవరి స్వతంత్ర భారత 2వ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 59వ వర్ధంతి సందర్భంగా)

# విరాళాలు ప్రకటించిన ప్రాంతీయ పార్టీలు

## అగ్రస్థానంలో బిఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్, టిడిపి, డిఎంకె ఎడిఆర్ విశ్లేషణలో వెల్లడి

**జమ్ము :** ప్రాంతీయ రాజకీయ పార్టీలు 2022–23 ఆర్థిక సంవత్సరానికి గానూ తమకు అందిన రూ. 200 కోట్లపైగా విరాళాల వివరాలను ప్రకటించాయి. విరాళాల ద్వారా జెఎంఎం, జెజెపి, టిడిపి, టిఎంసి ఆస్తులు అత్యధికంగా పెరిగినట్లు అసోసియేషన్ ఫర్ డెమాక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) విశ్లేషణలో వెల్లడయింది. దాతల వివరాలను వెల్లడించడంలో అంతరాలు, భారత ఎన్నికల సంఘానికి (ఇసిఐ) సమర్పించడంలో జాప్యం, అందుకున్న మొత్తం విరాళాల్లో కొన్ని పార్టీల ఆధిపత్యాన్ని ఎడిఆర్ తన నివేదికలో పొందుపరిచింది. 57 ప్రాంతీయ పార్టీలను విశ్లేషణ చేయగా, అందులో 18 పార్టీలు మాత్రమే నిర్దేశించిన సమయంలో ఇసిఐకి విరాళాల వివరాలను సమర్పించాయి. 28 ప్రాంతీయ పార్టీలు ప్రకటించిన మొత్తం 2,119 విరాళాల విలువ రూ. 216.765 కోట్లు అన్ని విశ్లేషించారు. 20,000 కంటే ఎక్కువ విరాళం ఇచ్చే వ్యక్తులు తమ గుర్తింపును వెల్లడించాల్సి ఉంటుంది. అయితే 17 ఇతర పార్టీలు తమకు వచ్చిన విరాళాల వివరాలను సమర్పించడంలో రెండు రోజుల నుంచి 164 రోజులు జాప్యం చేశాయి. బిజు జనతా దళ్ (బిజెడి), జమ్ముకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జెకెఎన్‌సి) సహా ఏడు పార్టీలు 2022–23 ఆర్థిక ఏడాదిలో ఎలాంటి విరాళాలను ప్రకటించలేదు. కాగా, అంతకు ముందు ఉన్న ఆర్థిక సంవత్సరంతో పోల్చితే కొన్ని పార్టీలకు వచ్చిన విరాళాలు క్రమంగా పెరిగాయి. జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) ఆదాయం 3,685 శాతం పెరగగా, జననాయక్ జనతా పార్టీ (జెజెపి)కి 1,997 శాతం, టిడిపికి 1,795 శాతం ఆదాయం పెరిగింది. సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి), శిరోమణి అకాలీ దళ్ (ఎస్ఎడి) వంటి కొన్ని పార్టీలకు విరాళాలు తగ్గాయి. ఎస్‌పికి 99.1 శాతం, ఎస్ఎడికి 89.1 శాతం విరాళాలు తగ్గినట్లు ఎడిఆర్ తన విశ్లేషణలో వెల్లడించింది. విరాళాలు స్వీకరించిన పార్టీల జాబితాలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అగ్రస్థానంలో ఉంది. కేవలం 47 విరాళాల ద్వారా రూ. 154.03 వచ్చినట్లు ఆ పార్టీ ప్రకటించింది. అదే విధంగా ఐదు విరాళాల ద్వారా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రూ. 16 కోట్లు, తెలుగుదేశం పార్టీ (టిడిపి)కి రూ. 11.92 కోట్లు వచ్చాయి.



ముఖ్యంగా ఐదు పార్టీలు బిఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్, టిడిపి, ద్రవిడ మున్నేత్రా కఝగం (డిఎంకె), సిపిఐ మొత్తం ప్రకటించిన విరాళాల్లో 90.56 శాతాన్ని కలిగి ఉన్నాయి. విరాళాల నివేదికలో పారదర్శకత గురించి ఎడిఆర్ ఆందోళన వ్యక్తం చేసింది. ఐదు ప్రాంతీయ పార్టీలు దాతల శాశ్వత ఖాతా నంబర్లు (పాన్) ఇవ్వకుండానే రూ.96.2 లక్షల విరాళాలను ప్రకటించగా, రూ.3.36 కోట్ల విలువైన విరాళాలకు సంబంధించి చిరునామా వివరాలు తెలియజేయలేదు. అంతేకాకుండా, రూ.165.73 కోట్ల విలువైన 204 విరాళాలకు విరాళాల విధానం గురించి పూర్తి సమాచారం లేదు. నగదుకు సంబంధించిన మొత్తం విరాళాలలో కేవలం 0.099 శాతం మాత్రమే ఉన్నాయి, 43 విరాళాల నుండి రూ.21.45 లక్షలు నగదు రూపంలో అందాయి. రాష్ట్రాలలో, కేరళ రూ.9.09 లక్షల నగదు విరాళాలతో ముందంజలో ఉంది, తరువాత పశ్చిమ బెంగాల్ రూ.5.91 లక్షలతో ఉంది. కార్పొరేట్, వ్యాపార సంస్థలు రూ.169.2 కోట్లు అందించాయి, ఇది మొత్తం విరాళాలలో 78 శాతగా, వ్యక్తిగత దాతలు రూ.45.24 కోట్లు విరాళం అందించారు. బిఆర్ఎస్ 40 కార్పొరేట్ దాతల నుండి రూ.13 8.97 కోట్లు అందుకుంది. ప్రాంతీయ పార్టీలలో ఇదే అత్యధికం. రూ.107.09 కోట్లతో ఢిల్లీ అతిపెద్ద దాతల స్థావరంగా అవతరించింది. ఆ తర్వాత రూ.62.99 కోట్లతో తెలంగాణ, రూ.8.39 కోట్లతో ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. దాతల పాన్ వివరాలు, కచ్చితమైన విరాళాల విధానాలతో సహా విరాళాలను సకాలంలో , పూర్తిగా బహిర్గతం చేయాలని రాజకీయ పార్టీలు నిర్ధారించుకోవాల్సిన అవసరాన్ని ఎడిఆర్ నివేదిక నొక్కి చెప్పింది. రాజకీయ నిధుల ప్రక్రియలో ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడానికి పారదర్శకత నిబంధనలను కఠినంగా పాటించాలని కూడా ఇది ఇసిఐని కోరింది.

# 10 వేల లోకోమోటివ్‌లలో 'కవచ్'





రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**చెన్నై :** రైల్వే ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు దేశ వ్యాప్తంగా అన్ని రైళ్లల్లో ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ (ఎటిపి) కవచ్‌ను తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా 10వేల లోకోమోటివ్‌లలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. 15 వేల కి.మీ. మేర ట్రాక్ సైడ్ ఫిట్టింగ్‌లు చేస్తున్నామని, ఇంజిన్ల ముందు కెమెరాలు అమర్చుతున్నామన్నారు. కొత్తగా డిజైన్ చేసిన బోల్ట్‌లను బిగిస్తున్నారని, వీటిని బయటకు తీయడం సాధ్యం కాదని వెల్లడించారు. తమిళనాడు రాజధాని చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్)ను సందర్శించిన సందర్భంగా మంత్రి ఈ విషయాలను వెల్లడించారు. ఇటీవల రైలు ప్రమాదాలు, కొందరు దుండగులు పట్టాలపై ఎల్‌పిజి సిలిండర్లు, సైకిళ్లు, ఇనుప రాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి, రైలుకు ప్రమాదం తలపెట్టేలా దుశ్చర్యలకు పాల్పడుతున్న వేళ రైలు ప్రయాణాన్ని సురక్షితంగా మార్చేందుకు కేంద్రం ఈ చర్యలు తీసుకుంటోంది. విస్టాడోమ్ (అద్దాల బోగీలో ఆహ్లాదకర ప్రయాణం చేసేలా) కోచ్‌లలో కొన్ని మార్పులు చేశామని మంత్రి తెలిపారు. 'పర్యటకులను దృష్టిలో ఉంచుకొని సౌకర్యాలను మెరుగుపరిచాం. పనోరమిక్ వ్యూలను ఆస్వాదిస్తూనే ప్రయాణికులు వాటిలో డిన్నర్ చేయొచ్చు. రాబోయే రోజుల్లో ఈ నూతన కోచ్‌లను జమ్ముకశ్మీర్ సర్వీసుల్లో ప్రవేశపెడతాం. ఇక అమృత్ భారత్ రైలు జనరల్ కోచ్‌లోను ప్రీమియం కోచ్‌లో ఉన్న సదుపాయాలు ఉంటాయి. వందేభారత్‌తో రైళ్లలో నిరంతరం సౌకర్యాలను మెరుగుపరుస్తూనే ఉంటాం' అని మంత్రి తెలిపారు. కవచ్ రక్షణ వ్యవస్థ ప్రధానంగా జిపిఎస్ ఆధారంగా పనిచేస్తుంది. పట్టాలపై వస్తువులు ఉంటే.. రెడ్ సిగ్నల్‌ను పట్టించుకోకుండా లోకో పైలెట్ రైలును ముందుకునడిపితే.. కవచ్ వ్యవస్థ అప్రమత్తం చేసి, బ్రేక్‌లను తన నియంత్రణలోకి తెచ్చుకొని ప్రమాదాలను నియంత్రిస్తుంది. నిర్ణీత వేగాన్ని మించి రైలు ప్రయాణించడాన్ని ఇది అనుమతించదు.

# ఇండియా కూటమి చెదరకుండా ఉంచే బాధ్యత కాంగ్రెస్‌దే : రౌత్



**ముంబయి :** 'ఇండియా కూటమి'ని చెక్కుచెదరకుండా ఉంచడం ప్రతిపక్ష కూటమిలో అతిపెద్ద పార్టీగా ఉన్న కాంగ్రెస్ బాధ్యత అని శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఇండియా కూటమి నాయకత్వం, ఎజెండాపై స్పష్టత లేకపోవడంపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో రౌత్ స్పందించారు. 2024 పార్లమెంటరీ ఎన్నికల కోసం మాత్రమే ఈ కూటమిని ఉద్దేశించినట్లయితే దానిని రద్దు చేయాలని కూడా అబ్దుల్లా ఘాటు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇండియా బ్లాక్ లోక్‌సభ ఎన్నికల కోసమేనని, ఇప్పుడు అది ఉనికిలో లేదని కూటమి భాగస్వాములు భావిస్తే పరిస్థితికి కారణం కాంగ్రెస్సే అవుతుందని రౌత్ చెప్పారు. కూటమిలోని పార్టీల మధ్య ఎటువంటి కమ్యూనికేషన్‌గాని, చర్చలు గానీ జరగడం లేదన్నారు. అందరం కలిసి లోక్‌సభ ఎన్నికల్లో పోరాడి మంచి ఫలితాలను పొందామని చెప్పారు. భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించడానికి సమావేశం కావాలని, అయితే ఈ విషయంలో చొరవ తీసుకోవడం కాంగ్రెస్‌దే బాధ్యత అని రౌత్ స్పష్టం చేశారు. బిజెపి వ్యతిరేక కూటమిలోని భాగస్వాముల మధ్య కమ్యూనికేషన్ లేకపోవడం వల్ల రెండు డజన్లకు పైగా పార్టీలు ఉన్న ఈ కూటమిలో చీలికలు ఏర్పడుతున్నాయన్న అభిప్రాయం కలుగుతోందని రాజ్యసభ ఎంపి నొక్కి చెప్పారు. 2024 పార్లమెంటరీ ఎన్నికలకు ముందు ఏర్పడిన కూటమి విచ్ఛిన్నమైతే, దానిని పునరుద్ధరించలేమని రౌత్ హెచ్చరించారు. 'ఈ కూటమి లోక్‌సభ ఎన్నికల కోసమే అయితే, ఇకపై ఇండియా బ్లాక్ ఉనికిలో లేదని ప్రకటించండి. మిత్రపక్షాలు తమ సొంత మార్గాన్ని ఎంచుకోవడానికి స్వేచ్ఛ కలిగుతుంది' అని శివసేన నాయకుడు చెప్పారు. ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికల కోసం ఏర్పడిందని, అయితే అన్ని పార్టీలను కలిసి ఉంచే బాధ్యతను కాంగ్రెస్ తీసుకోవాలని, గత తప్పులను సరిదిద్దుకోవాలని రౌత్ సూచించారు. అలా కాకుండా ప్రతిపక్ష కూటమిని రద్దు చేయడం తీవ్రమైన చర్య అవుతుందని రౌత్ హెచ్చరించారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమి మాదిరిగానే, మహారాష్ట్రలో కూడా ఎంవిఎ నియోజకవర్గాల మధ్య సమన్వయం లేదని రౌత్ నొక్కిచెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను 'జాతి వ్యతిరేకి' అని కొందరు కాంగ్రెస్ నాయకులు పిలవడంతో తాను ఏకీభవించనని రాజ్యసభ సభ్యుడు స్పష్టం చేశారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ లేదా బిజెపి గెలవన్నారు. అధికార ఆప్ విజయం సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఢిల్లీని నేర రాజధానిగా మారుస్తున్న కేంద్రం : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ :** బిజెపిపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విరుచుకుపడ్డారు. 25 ఏళ్లుగా ఆ పార్టీకి ఢిల్లీలో అధికారం దక్కలేదు కాబట్టే ప్రజలపై ద్వేషం పెంచుకుందని విమర్శించారు. అందుకే బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీని భారతదేశానికి నేర రాజధానిగా మారుస్తోందని ఘాటు విమర్శలు చేశారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, గ్యాంగ్‌వార్‌లు నిత్యకృత్యమైన నేపథ్యంలో మహిళలు ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టాలంటేనే వణికిపోతున్నారని అన్నారు. రోహింగ్యా చొరబాటుదారుల పేరుతో పూర్వాంచలి, దళితుల ఓట్లను పెద్దఎత్తున తొలగిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్యలతో ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. తాము అధికారంలోకి వస్తే అపార్ట్‌మెంట్లకు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవడానికి రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నిధులు మంజూరుచేస్తామని అన్నారు. మరోవైపు పూర్వాంచల్ ఓటర్లపై ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పూర్వాంచల్ సమ్మాన్ మార్చ్ పేరుతో కేజ్రీవాల్ నివాసం వెలుపల బిజెపి కార్యకర్తలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు వాటర్ క్యాన్‌లను ఉపయోగించడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

## ఒకే కుటుంబానికి చెందిన

# ఐదుగురి హత్య



**మీరట్:** ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో దారుణం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు హత్యకు గురయ్యారు. భర్త, భార్య, ముగ్గురు కుమార్తెలు దారుణంగా హత్యకు గురైనట్లు పోలీసులు వెల్లడించారు. లిసారి గేట్ పోలీసు స్టేషన్ పరిధిలోని సోహెల్ గార్డెన్‌లో ఈ విషాద ఘటన జరిగింది. ఇంట్లోనే అయి దుగురి మృతదేహాలను వెలికితీశారు. భర్త మొయిన్, భార్య అస్మా.. మృతదేహాలు ఇంటి ఫ్లోర్‌పై ఉన్నాయి. ఇక ముగ్గురు కుమార్తెల మృతదేహాలు.. ఓ బెడ్‌లో దాచిపెట్టినట్లు గుర్తించారు. పిల్లల శవాలను మంచంలో దాచి పెట్టి.. వారి ఆచూకీ తెలియకుండా చేసే ప్రయత్నం జరిగినట్లు తెలుస్తోంది. మర్డర్ గురించి తెలు సుకున్న పోలీసులు.. ఫోరెన్సిక్ బృందాలు ఆ ఇంటికి చేరుకున్నారు. ఇంటిని కార్డెన్ చేసి, సాక్ష్యాధారాలను సేకరిస్తున్నారు. క్రైం సీన్‌ను చాలా క్షుణ్ణంగా పరిశీలి స్తున్నారు. ఒకేసారి అయిదుగురు కుటుంబసభ్యుల్ని చంపడం వెనుక ఉన్న మిస్టరీ ని ఛేదించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద ఘటనతో స్థానిక ప్రజ లు షాక్‌లోకి వెళ్లారు. చాలా శాంతియుతంగా ఉండే ప్రాంతంలో ఇలాంటి హేయ మైన ఘటన ఎలా జరిగిందని భావిస్తున్నారు. మేస్త్రీగా పనిచేస్తున్న మొయిన్ కుటుం బాన్ని ఎవరు టార్గెట్ చేసి ఉంటారని ఆరా తీస్తున్నారు. మర్డర్‌కు చెందిన ఎటు వంటి సమాచారం ఉన్నా తమతో పంచుకోవాలని పోలీసులు కోరారు.

# 'దురుద్దేశం'తో తప్పు చేయకూడదు

## నిఖిల్ కామత్ 'పాడ్‌కాస్ట్' ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** 'దేశం ముందు' అనే తన ఆవశ్యక భావజాలానికి సరిపోయేంతవరకూ పాత ఆలోచనలను విస్మరించి కొత్త ఆలోచనలను స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నాను అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. జిరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అతిథిగా హాజరయ్యారు. నిఖిత్ కామత్ హోస్ట్ చేసి శుక్రవారం విడుదల చేసిన ఈ 'పాడ్ కాస్ట్' ఇంటర్వ్యూకు సంబంధించిన వీడియోను నిఖిల్ కామత్ యూట్యూబ్ ఛానల్‌లో పోస్ట్ చేశారు. ఈ ఇంటర్వ్యూలో నిఖిత్ కామత్, ప్రధాని మోదీ మధ్య ఆసక్తికరమైన ప్రశ్నలు, సమాధానాలు చోటుచేసుకున్నాయి. విషయాలను నేర్పుగా వివరించగలరన్న బృందాన్ని ఎలా సిద్ధం చేశారనే దానిలో తన గెలుపును చూస్తున్నానన్నారు. అందులో చాలామంది యువరాజకీయ నాయకులు ఉన్నారని మోదీ నొక్కిచెప్పారు. సంభావ్యతతో దీని వల్ల చాలామందికి అన్యాయం జరుగుతుందని తెలియజేశారు. అయితే మోదీ అన్యాయానికి గురైన వారి పేర్లు చెప్పడానికి మాత్రం నిరాకరించారు. 'తప్పులు చేయొచ్చు కానీ చెడు ఉద్దేశంతో మాత్రం తప్పులు చేయొద్దు అనేది తన జీవిత మంత్రం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. 'నేను ముఖ్యమంత్రి (గుజరాత్) అయినప్పుడు నేను ఒక విషయాన్ని చెప్పాను. కష్టపడి పనిచేయడానికి ఎటువంటి ప్రయత్నాన్ని నేను విడిచిపెట్టనని చెప్పాను. నాకోసం నేను ఏమీ చేసుకోనని చెప్పాను.ఇక మూడవది ఏమిటంటే నేను మానవుడిని. నేను తప్పులు చేయగలను. కానీ ఏ చెడు ఉద్దేశంతోనూ నేను తప్పులు చేయను అని చెప్పి ఉన్నాను. ఇదే నా జీవిత మంత్రంగా భావించాను. కానీ తప్పులు అనేవి అనివార్యమే. నేను కూడా తప్పులు చేసి ఉండవచ్చు. ఎందుకంటే నేనూ మనిషినే కదా. దేవుడిని కాదు కదా'అని ప్రధానమంత్రి మోదీ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. రాజకీయాలలోకి మంచి ఆశయం కలిగి ఉన్నటువంటి వ్యక్తులు ఎల్లవేళలా ప్రవేశించాల్సిన అవసరం ఉందన్నారు. తన భావజాలం మాత్రం 'దేశం మొదట' అనేదే ఉంటుందని స్పష్టం చేశారు. అలాంటి సత్తా ఏ యువ నాయకుడికైనా ఉంటుందా అని ప్రశ్నించగా, స్పందించిన మోదీ అలాంటివారు వారిలో చాలామందే ఉంటారని సమాధానం ఇచ్చారు.

## పన్ను ఎగవేత ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలకు...

# నోటీసుల జారీపై సుప్రీం 'స్టే'

**న్యూఢిల్లీ :** ఒక లక్ష కోట్ల విలువైన పన్ను ఎగవేత ఆరోపణలపై ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు, కేసినోలకు గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జిఎస్‌టి) అధికారులు షోకాజ్ నోటీసులు జారీచేయడంపై సుప్రీంకోర్టు శుక్రవారం 'స్టే' విధించింది. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెబి. పార్థివాలా, ఆర్.మహదేవన్ లతో కూడిన డివిజన్ బెంచ్ కేసులపై విచారణ అవసరమని తెలిపింది.గేమింగ్ కంపెనీలకు వ్యతిరేకంగా అన్ని ప్రొసీడింగ్స్‌ను ఈలోపుగా నిలిపివేయాలని పేర్కొంది. ఫిబ్రవరి నెలాఖరుకు కొన్ని షోకాజ్ నోటీసులు వస్తాయని జిఎస్‌టి విభాగం తరపున ప్రాతినిథ్యం వహించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్.వెంకటరమణ ద్విసభ్య ధర్మాసనానికి తెలిపారు. కాగా ఈ కేసు విచారణను ధర్మాసనం మార్చి 18కు వాయిదా వేసింది.పన్ను ఎగవేత ఆరోపణలను పరిగణనలోనికి తీసుకున్న జిఎస్‌టి అధికారులు గేమింగ్ కంపెనీలకు అక్టోబరు 22వ తేదీన షోకాజ్ నోటీసులు జారీచేశారు. ప్రభుత్వం జిఎస్‌టిని సవరించి, విదేశీ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు అక్టోబరు 2023నుంచి భారతదేశంలో నమోదు చేసుకోవడాన్ని తప్పనిసరి చేసింది. ఆగస్టు 2023లో ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్ ఫారంలో ఉంచిన పందెం పూర్తి విలువపై 28శాతంజిఎస్‌టి విధించబడుతుందని జిఎస్‌టి కౌన్సిల్ స్పష్టం చేసింది. రెవెన్యూ అధికారుల వాదనలు, జిఎస్‌టి అధికారుల డిమాండ్లకు వ్యతిరేకంగా గేమింగ్ కంపెనీలు వివిధ హైకోర్టులను ఆశ్రయించాయి. గేమ్స్ 24 x 7, హెడ్ డిజిటల్ వర్క్స్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్ తదితర ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు జిఎస్‌టి విధింపును సవాల్‌చేస్తూ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఆన్‌లైన్ గేమింగ్ సంస్థకు రూ.21,000 కోట్ల జిఎస్‌టి నోటీసును రద్దు చేస్తూ కర్నాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు 'స్టే' విధించింది.


**CHANGE OF NAME**

I, **Rathlavath Vasantha** (Old Name), D/o. J.Chander, H.No. 10-29, Dundigal Village, Dundigal - Gandimaisamma Mandal, Medchal Malkajgiri Dist. - 500043, Telangana. here by declare that I have changed my name **J.MEENA** (New Name) for all purpose.

**AFFIDAVIT**

I, **Jadhav Tulshiya, S/O. Jadhav Gangaram** age 47 years Occ :Agri, R/o. H. No. 3-10 Bandar Khanapur Ponkal Mandel Ramada Dist., Nirmal, do hrereby solemnly and sincerely affirms and state on oath as under.

That I am the deponent herein, hence well aware all facts in question.

That I applied for renewal of my old passport bearing No. L6298080 on line vide its passport office file No. HY4077335553313, Dt: 10-09-2001, but In my old passport my name has entered as **ZADAV TULSHYA** Instead of **JADHAV TULSHIYA** san father's name as **ZADAV GANGARAM** instead of **JADHAV GANDARAM**, mother's name **MEERI BAI ZADAV** instead of **JADHAV MEERI BAI** as per my SSC and my wife name as savitri zadav instead of **JADHAV SAVITRI**. I obtained a certificate from Tahffil office Ramada by showing myself as one person for two names, due to which I made this notarized affidavit by declaring the correct facts with regard to our names The bold letter shown above may really by entering the same into my renewing passport.

That the above sad contents are true and correct and nothing have been misrepresented by me. if anything found false, for that I shall he liable for legal action.

Deponent

Swarn and signed before me

**MOHD. IMADUDOIN**
BA. L.L.B.
Advocate -Notary
Kanapur

Nirmal
Dated: 08-01-2025

**PUBLIC NOTICE FOR NAME CHANGE**

It is hereby informed on behalf of my client **BRAHMARAUTHU RAMESH VARMA s/o B.PRABHAKAR**, Age:42 Yrs, OCC: Pvt. Employee residing at H.No.3-13-136/5, Chanakyapuri colony, Mallapur, Uppal Mandal, kapra Circle, Hyderabad, T.S-76. (Aadhar No. 4594 9566 6015, Cell No.9966344144), to general public that my client's daughter was born on 10-10-2015 and named as B. PAVITRA VARMA (Aadhar No.4413 0469 5919) by mistake. That as per our Hindu Astrology my client's daughter name to be started with Alphabets MA or ME or MO. Hence as per the advice of Hindu Astrologer my client intend to change his daughter's name from **B. PAVITRA VARMA** to **BRAHMARAUTHU MAHANVITHA VARMA**.

That for above said reason and with the consent family members my client intend to change his daughter's name as per the Hindu Traditional rites and customs, and for the purpose of affecting Change of her name in the relevant Revenue Records, where ever it is applicable.

OLD NAME : **B. PAVITRA VARMA,**
NEW NAME: **BRAHMARAUTHU MAHANVITHA VARMA**

Hence who ever having any objection or any legal right, interest or claim over the above said 'Name Change may raise their objections to the M.R.O/Tahsildar. RDO of Uppal Mandal, M.M Dist., T.S, within 7 Days from the Date of this Publication.

**Sd/- D. JITENDRA KUMAR REDDY ADVOCATE**
CELL No: 9866131619
OFF: H.NO. 5-13-51, Indiranagar, Meerpet, Uppal (M), Kapra Circle, Near Moulali, HYD-T.S-INDIA-40

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, WARANGAL.**

**ARB.NO. 615 of 2024**

Between:

**KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Mulugu Branch, R/o. WARANGAL.** .... **Disputant**

AND

**Mr. SUBHASH CHENGALA & others** ... **Opponents**

1. MR. SUBHASH CHENGALA, S/o. Yadagiri, aged about: 52years, Occ: Business Kiranam-General Store At Medaram, R/o. H.NO. 2-03 URATTAM, MEDARAM, TADVAI-506347, MULUGU, TELANGANA.
2. Mr. BHUJANGARAO PADIGA, S/O. GALEEBU, aged about 54 years, Occ: S.G. Teacher In M.P U.P.S At O/o.Medaram, R/o. H.NO; 2-76/38, BESIDE TWAHS HIGH SCHOOL, MEDARAM, TADVAI - 506347, MULUGU, TELANGANA.
3. Mr. SURENDHAR SIDDABOINA, S/O.PULLAIAH, aged about 43 years, Occ: Businass Civil Contractor In Class-III At Madaram, R/o. H.NO:2-14, MEDARAM, TADVAI-506347, MULUGU, TELANGANA.
4. Mr. SAMBASHIVA RAO KOTA, S/O.VEERAIAH, aged about 33 years, Occ: Head Constable-68 In 5th Betalian At O/o. Eturnagaram, R/o. H.NO:4-99/148, N.T.R COLONY, GOVINDARAOPET-506344, MULUGU,TELANGANA.
5. Mr. NARSAIAH GADDAM, S/O.VENKATAIAH, aged about 42 years, Occ: School Asst In Z.P.H.S At O/o.Pasra, R/o. H.NO:1-139, NARLAPUR ROAD, PASRA, GOVINDARAOPET-506344, MULUGU,TELANGANA.
6. Mr. SURESH EASAM, S/O.NAGAIAH, aged about 33 years, Occ: Police Constable-4059 In O/o. AR Platoon-v DAR Mahabubabad, R/o. H.NO:6-32, MACHARLA GUDUR, GUDUR-506252, MAHABUBABAD,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **17-01-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, WARANGAL.**

**ARB.NO. 175 of 2024**

Between:

**KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., HANAMKONDA-3 Branch, R/o. WARANGAL.** .... **Disputant**

AND

**Mr. MAHENDER GOTTE & others** ... **Opponents**

1. Mr. MAHENDER GOTTE, S/o. Odelu, aged about: 31years, Occ: Business, R/o. H.NO. 1-144/3, NEAR HIGH SCHOOL,KAMALAPUR, KARIMNAGAR 505102,TELANGANA.
2. Mr. SHANKARAIAH PERUMANDLA, S/o. Kashaiah, aged about 52 years, Occ: S A Bio Zphs Buddaram, R/o. H.NO.2-7-485, KANAKADURGA COLONY, EXCISE COLONY, HANAMKONDA 506001, TELANGANA.
3. Mr. SADANANDAM ANAGONI, S/o. Venkatarajam, aged about 53 years, Occ: L F L Hm Ps Balnaik Thanda Hzb, R/o. H.NO.5-11-663/301, MLN RESIDENCY, OPP.KU 1ST GATE, Hanamkonda 506009,TELANGANA.
4. Mr. SATHISH KUMAR TEEGALA, S/o. Ailaiah, aged about 36 years, Occ: Business, R/o. H.NO. 55-1-1122/1, RAMARAM, BHEEMARAM, Hanamkonda 506015, TELANGANA.
5. Mr. MADHU PANJALA, S/o. Rama Chandraiah, aged about 39 years, Occ: Business, R/o. H.NO.106, YAMUNA PRIDE, PRAKASH REDDY PET, HANAMKONDA 506001, TELANGANA.
6. Mr. NARESH DAYYALA, S/o. Mallaiah, aged about 32 years, Occ: Police Constable, R/o. H.NO.19-11-310/A, VISHWANTHCOLONY, SHAMBUNI PETA, WARANGAL 506002, TELANGANA.
7. Mr. RAVI KOKKARA KONDA, S/o. Iloni, aged about 45 years, Occ: Business, R/o. H.NO.35-3-901, ARUNODHYA COLONY, GOPALPUR, HANAMKONDA 5061670,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **17-01-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, WARANGAL.**

**ARB.NO. 197 of 2024**

Between:

**KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Mahabubabad Branch, R/o. WARANGAL.** .... **Disputant**

AND

**Mr. NARESH KUMAR POOLA & others** ... **Opponents**

1. Mr.NARESH KUMAR POOLA, S/o. Narayana, aged about: 27years, Occ: Police Constable At Mahabubabad, R/o.THIRUMALA PURAM, KURAVI, MAHABUBABAD 506105, TELANGANA.
2. Mr. KISHAN BHUKYA, S/O.BICHYA B, aged about 43 years, Occ: P E T Zp P S S At Alair, R/o. H.NO.2-65, GADDIGUDEM THANDA, NADIWADA, MAHABUBABAD 506101, TELANGANA.
3. Mr. SAMBAIAH BANOTH, S/O.NARSING B, aged about 35 years, Occ: Police Constable At Mahabubabad, R/o. H.NO. 3-97, GANDHI THANDA, ANJANEPURAM, MAHABUBABAD 506102, TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **17-01-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, WARANGAL.**

**ARB.NO. 403 of 2024**

Between:

**KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., BHOOPALPALLY-2 Branch, R/o. WARANGAL.** .... **Disputant**

AND

**Mr. SAMPATH JANAGAMA & others** ... **Opponents**

1. Mr. SAMPATH JANAGAMA, S/o. Komuraiah, aged about: 48years, Occ: Business Balaji Tent House At Godavarikhani, R/o. HNO.18-3-123/1, GANESH NAGAR, GODHAVARIKHANI - 205201, KARIMNAGAR, TELANGANA.
2. Mr. SRINIVAS LAKKAM, S/O.NARSAIAH, aged about 41 years, Occ: Junior Assistant O/o Kakatiya Thermal Powerproject At Telanagana State Power Generation Corporation Limited At Chelpur, R/o. H.NO.6-212, GOLLAPELLY, DHARMARAOPET GHANPUR - 506345, JAYASHANKAR, TELANGANA.
3. Mr. SHANKAR JAKKULA, S/O. DASARATHAM, aged about 39 years, Occ: Trammer - EMP.CODE-1014175 In Singareni-collieries Company Limited O/o.Godavarikhani 1 And 3 In Cline Ramagundam-1, R/o. H.NO.1 5-3-338, LBNAGAR, GODAVARIKHANI, PEDDAPELLI,TELANGANA.
4. Mr. YASASWI KODURUPAKA, S/O.KOMURAIAH, aged about 42 years, Occ: Business Sky Auto Mobiles Hero Spear Ports At Godavarikhani, R/o. H.NO.16-5-24, THIRUMALA NAGAR, GODAVARIKHANI-505201, PEDDAPELLI, TELANGANA.
5. Mr. RAMANAIAH MOGILISOMEENI, S/O. MALLAIAH, aged about 46 years, Occ: Business Goats And Sheeps Purnachander Sales At Kalyan Nagar Godavarikhani, R/o. H.NO. 18-5-287, MARUTHINAGAR, GODAVARIKHANI - 505201, PEDDAPELLI, TELANGANA.
7. Mr. KRANTHI KUMAR THUNDLA, S/O.VAIKUNTAM, aged about 33 years, Occ: Business Vehicle Punchering Sales And Service At Godavarikhani, R/o. H.NO.3-5-316/7/12, AYODHYANAGAR, RAMAGUNDAM - 505201, PEDDAPELLI, TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **17-01-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, WARANGAL.**

**ARB.NO. 409 of 2024**

Between:

**KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Mahabubabad Branch, R/o. WARANGAL.** .... **Disputant**

AND

**Mr. RAVI BANOTH & others** ... **Opponents**

1. Mr. RAVI BANOTH, S/o. Venkatram, aged about: 48years, Occ: Business Civil Contractor At Thorrur And Khammam, R/o. BRN THANDA, DORNKAL, MAHABUBABAD - 507001, MAHABUBABAD, TELANGANA.
3. Mr. KISHORE NAIK DHARAVATH, S/O.RAMACHAND, aged about 33 years, Occ: Telecom maintainer In South Central Railway O/o.Senior Section Engineer Telecom Dornakal Janction, R/o. H.NO: 11-8-249, BHURAHNPURAM, KHAMMAM-507001, KHAMMAM, TELANGANA.
5. Mr. MANOJ KUMAR DHARAVAH, S/O.MOHAN DHARAVATH, aged about 31 years, Occ: Assistant Manager O/o.Union Bank Of India At Maripeda Banglow, R/o. H.NO:1-3-58/1, NEHRU STREET, DORNAKAL - 506381, MAHABUBABAD,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **17-01-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, WARANGAL.**

**ARB.NO. 424 of 2024**

Between:

**KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., HANAMKONDA-2 Branch, R/o. WARANGAL.** .... **Disputant**

AND

**Mr. ABHILASH PENAKA & others** ... **Opponents**

1. Mr. ABHILASH PENAKA, S/o. Pagadaiah, aged about: 25years, Occ: Businesss, R/o. H.NO: 6-68/2, RAMMANNA GUDEM MUSMI KOTHAGUDA, WARANGAL - 506002, WARANGAL,TELANGANA.
2. Mr. PAGADAIAH PENUKA, S/O.LAXMI NARSAIAH, aged about 57 years, Occ: Secondary Grade Teacher O/o.Govt T.W.A.H.S Girls Kistapur Kothaguda Mahabubabad, R/o. H.NO:4-66/14-2, TELANGANA COLONY, NARSAMPET-506132, WARANGAL, TELANGANA.
3. Mr. SOUBHAGYALAXMI ESAM, D/O.RAMASWAMY, aged about 50 years, Occ: Secondary Grade Teacher O/o Govt T.W.Arsham High School At Muduchekkalapally Nallabelly Warangal, R/o. H.NO:4-66/14-2, TELANGANA COLONY, NARSAMPET - 506132, WARANGAL,TELANGANA.
4. Mr. CHANDARNAIK LUNAVATH, S/O.VALYA NAIK, aged about 44 years, Occ: Secondary Grade Teacher O/o. Govt T.W.A.S.Girls KothagudaMahabubabad, R/o. H.NO: 1-91/3, MUSMI, KOTHAGUDA - 506101, MAHABUBABAD, TELANGANA.
5. Mr. SANDHYA VAJJA, D/O.VENKATAIAH, aged about 42 years, Occ: Secondary Grade Teacher O/o. Govt T.W.A.H.S GirlsGouraram Mahabubabad, R/o. H.NO: 2-64, MUSIMRAMANNAGUDEM, KOTHAGUDA - 506101, MAHABUBABAD, TELANGANA.
6. Mr. NIRMALADEVI EASAM, D/O.RAMASWAMY, aged about 52 years, Occ: School Assisatant O/o. Govt T.W.A.H.S girls Kothaguda Mahabubabad, R/o. H.NO: 4-66/14-7B,JAYALAXMICENTER, NARSAMPET-506132, WARANGAL, TELANGANA.
7. Mr. SRIDHAR RAO ESAM, S/O.NAGESHWAR RAO, aged about 45 years, Occ: Secondary Grade Teacher O/o.Govt T.W.A.H.S Chithagattu Kothaguda, R/o. H.NO: 4-74/2, PAKAL ROAD, SARVAPURAM-506132, NARSAMPET WGL,TELANGANA.
8. Mr. SAMPATH KUMAR JANGILI, S/O.RAJESHWAR RAO, aged about 36 years, Occ: Junior Plant Attendent-id no- 01076778 O/o.Kakatiya Thermal Power Project At Chelpur, R/o. H.NO: 3-14-538, VINAYAKA NAGAR, HANAMKONDA- 506001, WARANGAL,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **17-01-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, WARANGAL.**

**ARB.NO. 425 of 2024**

Between:

**KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., HANAMKONDA-3 Branch, R/o. WARANGAL.** .... **Disputant**

AND

**Mr. SURESH NAGAPURI & others** ... **Opponents**

2. Mr. SHANKARAIAH PERUMANDLA, S/O.KASHAIAH, aged about 54 years, Occ: School Asst Bio Science In Z.P.P.S.S At Buddaram Mulugu Ghanpur Mulugu, R/o. H.NO.5-5-11, lashkar bazar, Hanamkonda-506001, WARANGAL, TELANGANA.
3. Mr. RAJA MOULI MEKALA, S/O.GATTAIAH, aged about 39 years, Occ: Asst Assault Commando Grey Hounds Emp Code-7913 In Sub Inspectot Of Police T.S Hyderabad, R/o. H.NO.8-166, UPPAL, KAMALAPUR-506172, WARANGAL, TELANGANA.
4. Mr. RAJKUMAR DOMAKUNTLA, S/O. PRAKASH, aged about 35 years, Occ: Business Rajarajeshwer Rao Kiranamand General Store At Gudibandal Waranga, R/o. H.NO. 1-8-447, A-503 PRAKASH APARTMENTS, BALASAMUDRAM - 506001, HANAMKONDA, TELANGANA.
5. Mr. SATHISH KUMAR TEEGALA, S/O.ILAIAH, aged about 38 years, Occ: Business Best Choice Automotives One Of The Partner At Mulugu X Road Warangal, R/o. H.NO. 55-1-1122/1, SADANANDA COLONY, ROAD NO.3 RAMAVARAM- 506002, WARANGAL,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **17-01-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, WARANGAL.**

**ARB.NO. 429 of 2024**

Between:

**KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Mulugu Branch, R/o. WARANGAL.** .... **Disputant**

AND

**Mr. SHAKIRMOHIUDDIN MOHD & others** ... **Opponents**

1. MR. SHAKIRMOHIUDDIN MOHD, S/o. Fakruddin, aged about: 42years, Occ: Junior Asst In Stores N.A.C Jagithyal,R/o.H.NO:9-4-1-18/A, SAPTHAGIRI COLONY, KARIMNAGAR-505001, KARIMNAGAR, TELANGANA.
2. Mr. SHOWKATHALI MD, S/O.AYUB ALI, aged about 48 years, Occ: Senior Demonstrator In N.A.C Jagithyal, R/o. H.NO: 3-18/A, MAZEED STREET, Ebbanoor K.V, RANGAREDDY, TELANGANA.
3. Mr. RAMESH SIRICILLA, S/O.POCHAIAH, aged about 51 years, Occ: Demon Stator P And S In N.A.C At Jagithyal, R/o. H.NO:5-88/12, ALUGUNOOR, THIMMAPUR-505527, KARIMNAGAR,TELANGANA.
4. Mr. GANGARAJU CHINTHALA, S/O.GOURAIAH, aged about 48 years, Occ: Senior Demon Stator Weld In N.A.C At Jagitial, R/o. H.NO:5-46/1, GOVINDUPALLY, JAGITIAL-505455, JAGITIAL,TELANGANA.
5. Mr. SRINIVAS UPPULA, S/O.KANAKAIAH, aged about 36 years, Occ: Superintendent Of Engineer In Kaleshwaram Project Circle-2 At L.M.D Colony Karimnagar, R/o. H.NO:8-56, L.M.D COLONY, THIMMAPUR- 505527, KARIMNAGAR, TELANGANA.
6. Mr. PRAVEEN KUMAR PALLAM, S/O.NARSAIAH, aged about 49 years, Occ: Business, R/o. H.NO: 7-2-597, MANKAMMATHOTA, KARIMNAGAR - 505001, KARIMNAGAR, TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **17-01-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL.**



## ప్రజల పక్షాన పోరాడేది 'ప్రజాపక్షం'

**ప్రజాపక్షం/చిట్యాల:** తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జన్మదిన వారోత్సవాలలో భాగంగా నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని మహిళా ఉపాధ్యాయులకు 'ప్రజాపక్షం' ప్రతినిధులు శుక్రవారం రోజున అభినందనలు తెలియజేశారు. వారి సమక్షంలో దినపత్రిక వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పత్రిక ప్రతినిధి పెద్ది నరేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఎదుర్కొనే సమస్యలను పత్రిక దృష్టికి తీసుకువస్తే దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల పక్షాన పోరాడే ప్రజాపక్షం దినపత్రికను ప్రతి ఒక్కరు ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## అర్హులైనవారందరికీ ప్రభుత్వ పథకాలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న ప్రభుత్వ పథకాలను రాజకీయాలకతీతంగా అర్హులైనవారందరికీ అందజేయాలని సిపిఐ మండల పార్టీ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు,రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం గరిడేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తహశీల్ధార్ బండా కవితకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందేందుకు ప్రభుత్వం పత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య,పోటు పూర్ణ చందర్ రావు,కుందూరు కోటిరెడ్డి,యడ్ల అంజిరెడ్డి,హుస్సేన్ పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** క్షేత్రస్థాయి పర్యవేక్షణతో వేగంగా పోలీస్ సేవలను అందించవచ్చని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట డిఎస్పీ రవి, సిఐ లు ఎస్పీకి ఘనంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి పోలీస్ సేవలు అందించాలని సూచించారు. అనంతరం కార్యాలయ రికార్డ్స్‌లను, పరిసరాలను పరిశీలించారు. డివిజన్ పరిధిలో ఎన్ఫోర్స్‌మంట్, రౌడి షీటర్స్ సస్పెక్ట్‌పై నిఘా ఉంచాలని అదేశించారు. కేసులు, ఫిర్యాదులు పెండింగ్ ఉంచకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఆయన వెంట సూర్యాపేట డిఎస్పీ రవి, మునగాల సిఐలు రామకృష్ణారెడ్డి, వీరరాఘవులు, శ్రీను, రఘువీర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం తదితరులున్నారు.

## దాతల సహకారం అభినందనీయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులైన దాతలు సంక్షేమాభివృద్ధికి పనులు చేయడం అభినందనీయమని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం స్తానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జి, బెల్టుల పంపిణి కార్యక్రమంతోపాటు మిని గ్రీన్ గార్డెన్ ప్రారంభించి ఆయన మొక్కలను నాటి మాట్లాడారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్నిరకాల సదుపాయాలను కల్పిస్తుందన్నారు. దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంఈవో బాలునాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు రవినాయక్, నర్సిరెడ్డి, ఏపీసీసీ ఛైర్మన్ భవాని, ఉపాధ్యాయులు కృష్ణకాంత్‌నాయక్, ఉపేందర్, సంతోష్, అనిత జ్యోతి, కరుణాకర్, ముంతాజ్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

## ముఫ్తి ఉల్ ఉలూం మదర్సా ప్రారంభం



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్టలో ముఫ్తి ఉల్ ఉలూం మదర్సా ప్రారంభం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ,గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఆధ్యాత్మికంగా కూడ ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ తాహిర్ అలీ, అక్తర్ సబ్, ఆర్ఏ ఇమ్రాన్, ఎండీ.అతిఫ్ సహాబ్, షైక్ అఫ్జాల్, ఎండీ.అజ్గర్ అలీ సహాబ్ తదితరులు పాల్గున్నారు.

## బస్సు డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బస్సు డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు టూటౌన్ సీఐ పి.నాగార్జున శుక్రవారం తెలిపారు. గత డిసెంబర్ 18న మిర్యాలగూడ ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో హైద్రాబాద్ మిర్యాలగూడ ఆర్టీసీ బస్సు స్టేషన్ ప్లాట్ ఫాం3 మీదకు బస్సు తీసుకొస్తుండగా ప్లాట్ ఫాం మీద నూనావత్ అఖిల్ తన బైక్‌ను అడ్డంగా పెట్టగా సదరు బస్సు డ్రైవర్ పక్కకు తీయమన్నందుకు డ్రైవర్‌ను దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించి దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన నూనావత్ అఖిల్‌ను శుక్రవారం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ 14రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించారని సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రాంబాబు, పీసీలు లక్ష్మ ణ్, సమద్, రైటర్లు అక్బర్, రామకృష్ణ, సురేష్,సిబ్బంది ఉన్నారు.

## నాపై ఆరోపణలు నిరూపిస్తే

# ఎమ్మెల్యే పదవికి రాజీనామా

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా అని

మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు సవాల్



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు సవాల్ విసిరారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం దాతరుపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు తన పేరు మార్చినట్టు చెప్పారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదని, తన బినామీలు ఎవరో నిరూపించాలని డిమాండ్ చేశారు. 150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లు ఒక్కటి ఉన్నా తాను రాజీనామా చేస్తా న్నారు. బినామీలు ఎవరో నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటవా అని సునీతకు సవాల్ విసిరారు. కేటీఆర్ తప్పు చేసిందు కాబట్టే తాను ప్రశ్నించానని, బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తనకు వస్తున్న ప్రజాధరణ చూసి గొంగిడి సునీత ఓర్వడం లేదని, దమ్ముంటే పది రోజుల్లో నిరూపించాలన్నారు. వెంటనే తన సవాల్ ను స్వీకరించి బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. తాను అభివృద్ధే తప్ప ఎక్కడ కూడ అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకో రిఫర్ చేస్తానని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ అనురాధ,మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్, దాతర్ పల్లి మాజీ ఉపసర్పంచ్ భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని ఆనంద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బత్తిని రాజు, బిట్ల రాజిరెడ్డి, పాండురాజు బాలయ్య, బత్తిని కృష్ణ,బైరగని రాజలింగం, అశోక్, బిక్షపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు



బికెఎంయు జిల్లా కార్యదర్శి నర్సింహ్ డిమాండ్

**ప్రజాపక్షం/దేవరకొండ:** ఏలాంటి ఆంక్షలు లేకుండా భూమి లేని పేదలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 12వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా కార్యదర్శి బొల్లుగ్గారి నర్సింహ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం దేవరకొండ మండల రౌండ్ టేండ్ సమావేశం కిన్నెర బారిములు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి హాజరైన నర్సింహ్ మాట్లాడుతూ ప్రభుత్వం పాస్ బుక్‌తో సంబంధం లేకుండా జాబ్ కార్డు ఆధారంగా ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నేరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బికెఎంయు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు వెంగళయ్య, హుస్సేన్‌లు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పనిదినాలను కల్పించి, రోజు వారి వేతనం రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, రజక సంఘం డివిజన్ కార్యదర్శి బుచ్చయ్య, గిరిజన సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు దేవిలాల్, ప్రజా సంఘాల నాయకులు శంకర్, లాలయ్య, రాములు, బాబు, బక్కయ్య తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్ ముందు వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముల్కలపల్లి రాములు, మట్టపల్లి సైదులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న, పిడిఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూమిలేని నిరుపేదలకు 12వేల రూపాయలు అందజేస్తామని చెప్పి నేటికి ఇవ్వకపోవడం చాల బాధకరమన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసాని కిషోర్, బోయిల్ల నవీన్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోంపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, నల్లమేకల అంజయ్య, జంపాల స్వరాజ్యం, కేశగాని భద్రయ్య పాల్గొన్నారు.



# రహదారి వెంట వాహనాలు నిలపొద్దు

సంక్రాంతి పండుగ దృష్ట్యా చర్యలు : జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ వెల్లడి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సంక్రాంతి పండుగ దృష్ట్యా ఆంధ్రా ప్రాంతానికి వెళ్లే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం అన్నారు. అధికవేగంతో వాహనాల నడపవద్దని, దూర ప్రయాణం వల్ల వాహనదారులు అలిసిపోవడం, నిద్రమత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. వాహనాలను కండిషన్‌లో ఉంచుకోవాలని, రాత్రి సమయంలో డ్రైవర్ అప్రమత్తత అవసరం అని కోరారు. అత్యవసర సమయంలో రహదారుల అధికారులను, డయల్ 100 ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. రోడ్డు పక్కన అనధికారికంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దని, భారీ వాహనాలు ఒక క్రమంలోఓ వెళ్లాలి, ఇతరులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారి వెంట విస్తరణ పనులు, మరమ్మతు పనులు జరుగుతున్నాయని, అవసరమైన చోట పోలీస్ డ్రైవర్షన్ ఏర్పాటు చేసి గమనిక బోర్డులు పెట్టినట్లు వాహనదారులు వాటిని పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా సూర్యాపేట రూరల్, చివ్వెంల, మునగాల, కోదాడ మండలాల పరిధిలో గల గ్రామాల రైతులు, ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు చాల జాగ్రత్తగా వెళ్లాలని, పశువులను రోడ్డమీదకు తీసుకవెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది రోడ్లపై 24 గంటలు గస్తీ నిర్వహిస్తారని, సిఐ ల పర్యవేక్షణలో పెట్రోలింగ్ నిర్వహించనున్నారు.

## సాగర్‌లో కరెంటు కోతలు



**ప్రజాపక్షం/నందికొండ:** ప్రతిరోజు ఎప్పుడూ పడితే అప్పుడు వేళాపాళా లేకుండా ఎడాపెడా విద్యుత్ కోతలు స్థానికంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక హిల్ కాలనీలో విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం కలుగుతోంది. పక్కనే అతిపెద్ద రిజర్వాయర్ ఒకవైపు, ప్రధాన అతి పెద్ద జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మరోవైపు ఉండి కూడా ఇదేంటని టిఎస్ఎస్పిడిసిఎల్ అధికారులు, సిబ్బందిని అడిగితే ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపమని, ఇంకేవేవో కారణాలను చెబుతున్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్లలో నిర్వహణ పనులు, విద్యుత్‌లైన్లపై ఉన్న చెట్లకొమ్మల తొలగింపు, ఇతర మరమ్మతు పనుల సమయంలో సంబంధిత అధికారులు ముందస్తు సమాచారంతో అధికారికంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తూ ఉంటారు. అవి అధికారిక కరెంట్ కోతలు అంతవరకూ బాగానే ఉంది. కానీ రోజు ఎడతెరిపి లేకుండా కరెంట్ కోతలను ఏమనాలని స్థానికులు కొందరు ప్రశ్నిస్తున్నారు. ఒక్కొక్కసారి అర్ధరాత్రి వేళల్లో కూడా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం అనధికార కోత కాక మరేంటని ప్రశ్నిస్తున్నారు. ఇంకా వేసవికాలం రాలేదు చలికాలమె ఇలా ఉంటే ఎలా అని ఒకవైపు ఉదయాన్నే పిల్లలు స్కూల్ కి ఉద్యోగస్తులు ఆఫీసులకు వెళ్లే సమయంలో ఇది కాక మధ్యాహ్నం ఒక గంట సేద తీరుదామన్న సమయంలో ఇలా వేళాపాళాలేకుండా కరెంట్ కోతలు విధించి, ఇబ్బందులకు గురిచేయడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొన్ని సందర్భాలలో పగలు,రాత్రి వేళ కరెంట్‌కోతతో దోమలు దండయాత్ర చేస్తుంటే కంటిమీద కునుకు లేకుండా పోతోందని, ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు అల్లాడిపోతున్నారని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు స్పందించి, అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## అటవీ,గిరిజన ప్రాంతాలను నిర్లక్ష్యం చేయొద్దు



**ప్రజాపక్షం/నందికొండ:** కాంగ్రెస్ ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక ప్రాజెక్ట్ హౌస్ లో ఈనెల 5 నుంచి 11 వరకు ఏడు రోజులపాటు జరిగే గిరిజన,ఆదివాసీ సాధికారిత శిక్షణా కార్యక్రమం శుక్రవారం ఆరవ రోజుకు చేరుకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గిరిజనులు ఆదివాసీ సమస్యలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేస్తుందని అన్నారు.గిరిజనులు, తాండా వాసులను కేవలం ఓటర్లుగా మాత్రమే చూస్తే మొత్తం దేశాభివృద్ధికి అర్ధం లేదని అధికారంలో ఉండి కూడా అటవీ, గిరిజన ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని పరోక్షంగా బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు విమర్శించారు.

ప్రతి గ్రామానికీ బస్సు సౌకర్యం...ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/చందంపేట:** దేవరకొండ ఆర్టిసి డిపో ఆధ్వర్యంలో చందంపేట మండలం యాపలబాయి తండా గ్రామానికి నూతనంగా ఏర్పాటు చేసిన బస్సును శుక్రవారం ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన యాపలబాయి తండాకు అడిగిన వెంటనే బస్సు ఏర్పాటు చేసినందుకు ఆర్టిసి యాజమాన్యానికి, అధికారులకు ఎంఎల్ఏ కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటి ఆర్ఎం శివ శంకర్ మాట్లాడుతూ ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టిసి బస్సులో ప్రయాణించాలని అన్నారు. అసిస్టెంట్ మేనేజర్ సైదులు మాట్లాడుతూ యాపలబాయి తండాకు ఉదయం 9 గంటలకు, సాయంత్రం 6 గంటలకు దేవరకొండ నుండి చిత్రియాల, రేకులగడ్డ తదితర గ్రామాల మీదుగా సర్వీస్ నడుస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సిరాజ్ ఖాన్, కృష్ణయ్య, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, వెంకటేశ్వర్లు, సురేష్, వెంకటయ్య, అనంతగిరి, రమేష్, హరికృష్ణ, సుభాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భక్తజన బాంధవుడు.. యాదాద్రి లక్ష్మీ నారసింహుడు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహుడుగా శుక్రవారం వైకుంఠ నాదుడిగా భక్తులకు దర్శనమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 5.28లకు నరసింహస్వామి అలంకారంలో ఉత్తర ద్వారం గుండా గరుడ వాహనంపై భూదేవి, శ్రీదేవి సమేతంగా దర్శనమిచ్చారు.

**ఉత్తర ద్వార దర్శనం..** జయ జయ ధ్వానాలు, నారసింహ నామస్మరణ, వేద పండితుల పారాయణాలు, అర్చకుల మంత్రోచ్చారణ, మంగళ వాయిద్యాల నడుమ లక్ష్మీ నరసింహుడు ప్రధానాలయ ఉత్తర ద్వారం వద్ద భక్తులకు దర్శనమిచ్చారు. కళ్యాణ మండపం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై లక్ష్మీ నృసింహుడు, పరమ భక్తాగ్రేసరులు ఆళ్వారాచార్యుల సేవకు అర్చకులు ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వార దర్శన విశిష్టతను అర్చకులు వివరించారు. శ్రీ వైష్ణవ స్వామి వారి ఉత్తరద్వార దర్శనం సంప్రదాయం. అనుబంధ ఆలయం పాతగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉత్తర ద్వారం చెంత స్వామివారి దర్శనమిచ్చారు. అనంతరం స్వామివారిని తిరు వీధుల్లో ఊరేగించారు.

**అధ్యయనోత్సవాలకు శ్రీకారం..** యాదగిరీశుడి సన్నిధిలో అధ్యయనోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. కల్యాణ మండపంలో వేదమంత్ర పఠనాలతో ఉత్సవమూర్తులకు, నమ్మాళ్వార్లకు స్నపన తిరుమంజనాలు నిర్వహించారు. అలంకార సేవ, నమ్మాళ్వార్ సేవలను ఊరేగించారు. లక్ష్మీ నారసింహుడిని సాయంత్రం వేళ మత్స్యావతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆరు రోజుల పాటు కొనసాగనున్న అధ్యయనోత్సవాల్లో స్వామివారి దశావతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితోపాటు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆలయ ఈవో భాస్కరరావు, భక్తులు పాల్గొన్నారు.





## సెటిల్ బస్సు సర్వీసులు ప్రారంభం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** నూతన సెటిల్ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి బస్టాండ్‌లో భువనగిరి నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు ఏర్పాటు చేసిన నూతన సెటిల్ బస్సులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత నెలలో భువనగిరి బస్టాండ్ సందర్శించి ప్రయాణీకులతో, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నన్నారు. హైదరాబాద్ నుండి వచ్చే బస్సులు భువనగిరి బస్టాండ్ లోపలికి రాకపోవటంతో ప్రయాణీకులకు ఇబ్బంది జరుగుతుందని గుర్తించామన్నారు. వెంటనే స్పందించి సంబంధిత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఆర్టిసి అధికారులతో మాట్లాడి 6 నూతన సెటిల్ బస్సు సర్వీసులులను ఏర్పాటు చేయించినట్లు ఆయన చెప్పారు. నూతన బస్సులు ప్రారంభం అయినందున ప్రయాణీకులు, విద్యార్థులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ ఎండి ఆవేస్ చిష్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, మాజీ ఎంపీపీ నిర్మల, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## చాలీచాలని జీతాలతో బతుకుతున్నాం



**ప్రజాపక్షం/ఉండవెల్లి:** ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అసెంబ్లీ సమావేశాల్లో ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆశా వర్కర్లు స్థానిక ఎమ్మెల్యే విజయ్ కి వినతి ప్రతాన్ని అందజేశారు. శుక్రవారం అల్లంపూర్ నియోజకవర్గం లోని ఆశ వర్కర్లందరూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తమ సమస్యలు డిమాండ్ల పైన ఎమ్మెల్యేకు వినుత పత్రాన్ని తెలియజేస్తూ వాళ్లు మాట్లాడుతూ. ఆశ వర్కర్లకు నెల జీతము 18000 ఇవ్వాలని ఆశ వర్కర్ గా చేసిన వారికి ఏఎన్ఎం ప్రభుత్వ ఉద్యోగం నర్సింగులో జాబ్ ఇవ్వాలని పిఎఫ్ డిఎఫ్ తో పాటు ఇతర అలవెన్స్ కూడా కల్పించాలని వారు కోరారు. తమ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావని తీసుకురావాలని తెలియపరిచారు. గ్రామాల్లో చాలీచాలని జీతాలతో కుటుంబాలు గడుపుకోవడం పిల్లలు చదివించుకోవడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మానపాడు ఉండవల్లి రాజోలి ఐజ శాంతినగర్ మండల కేంద్రాల పరిధిలోని ఆశ వర్కర్లందరూ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవాలు

**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండల కేంద్రములోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాలను సందర్భంగా శుక్రవారం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ముత్యం వెంకన్న మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద ఆలోచనలు, ప్రవచనాలు,మరియు జీవిత శైలిలోని విలువలు యువతకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన కవిత్వ పోటీలను నిర్వహించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షులు కర్నాటి శ్రీహరి, సభ్యులు నాంపల్లి శివ, కళాశాల అధ్యాపకులు రజినీకాంత్, శ్రీనివాస్, సైదులు, ముత్యాలు, ప్రసన్నలత, శైలజ, సమతా, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి శిరీష, వాలంటీర్లు సందీప్, జయ శంకర్ నేత.విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# 50 బిలియన్ డాలర్ల నష్టం

10,000 ఇళ్ళు దగ్ధం :
10కి పెరిగిన మృతులు

## కాలిఫోర్నియాలో ఆగని కార్చిచ్చు...



**కాలిఫోర్నియా :** కాలిఫోర్నియాలో జనవరి 7వ తేదీన ప్రారంభమైన భీకర దావానలం ఆగకుండా కొనసాగుతోంది. దావానలంలో పడి మరణించిన వారి సంఖ్య ఐదు నుండి 10కి పెరిగింది. డజన్ల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు. ఆగకుండా గాలులు ఉధృతంగా వీస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ దావానలం కారణంగా 10,000 ఇళ్ళు, ఇతర కీలక నిర్మాణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రముఖ వ్యాపారవేత్తలు, ప్రముఖ హాలీవుడ్ నటీనటుల ఇళ్ళు బూడిదగా మారిపోయాయి. విచిత్రమైన విషయం ఏమిటంటే కాలిఫోర్నియాలో ఎక్కువశాతం ఇంటి యజమానులు తమ ఇళ్ళకు బీమా సదుపాయాన్ని కొనసాగించకుండా ఎప్పుడో స్తంభింపజేశారు. కాలిఫోర్నియాలో కూడా 2020–2022 మధ్యకాలంలో బీమా కంపెనీలు 2.80 మిలియన్ల ఇంటి యజమానుల బీమా పాలసీలను పునరుద్ధరించేందుకు తిరస్కరించాయి. ఈ విధంగా లాస్ ఏంజెల్స్ కౌంటీలో 5.31 లక్షలమంది ఇంటి యజమానులు బీమా సదుపాయం కోల్పోయారు. భీకరయుద్ధంలో అణు బాంబుదాడులకు గురైన ప్రాంతంగా లాస్ ఏంజెల్స్ మారిపోయిందని స్థానిక ప్రత్యక్ష సాక్షులు మీడియా వద్ద భోరున విలపించారు. గడచిన నాలుగు రోజుల్లో లాస్ఏంజెల్స్‌లో 50 బిలియన్ డాలర్ల మేరకు తీవ్ర నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు మంటలు అదుపు చేసేందుకు తీవ్రమైన నీటి కొరత ఏర్పడగా వాతావరణశాఖ సమాచారం ప్రకారం ఎక్కడా వర్షాలు కురిసే అవకాశాలే కనిపించడంలేదు. దీంతో లాస్ఏంజెల్స్ కౌంటీలో 2,00,000 ఇళ్ళను ఖాళీ చేయించేశారు. మరో 1,00,000 ఇళ్ళకు, వ్యాపార సముదాయాలకు విద్యుత్, నీటి సరఫరా రద్దైంది. దావానలం చల్లారకుండా మహోగ్రంగా విస్తరిస్తున్నది. లాస్ఏంజెల్స్ చరిత్రలో మునుపు ఎన్నడూ లేనంత దారుణ పరిస్థితులు ఏర్పడ్డాయని పదవి నుండి వైదొలగడానికి సిద్ధంగా ఉన్న దేశాధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. లాస్ఏంజెల్స్‌లో ఇళ్ళను పునర్నిర్మించేందుకు, తగిన ఆర్థిక సహాయం చేసేందుకు అమెరికా ప్రభుత్వం సిద్ధంగా ఉందని బైడెన్ ప్రకటించారు. మరో పది రోజుల్లో దేశాధ్యక్షుడుగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న డోనాల్డ్ ట్రంప్ కాలిఫోర్నియా ప్రకృతి విలయంపై తీవ్రంగా స్పందించారు. ఆ ప్రాంత మేయర్ కరెన్ బాస్ తీవ్ర నిర్లక్ష్యం కారణంగానే ఇంత తీవ్రస్థాయిలో విలయం విస్తరించిందని విమర్శించారు. కానీ కరెన్ బాస్ మాత్రం, ప్రజల ప్రాణాలు రక్షించడమే తన ప్రధాన కర్తవ్యమని ప్రకటించారు. ఈ దావానలం కారణంగా వేలాదిఇళ్ళు మంటల్లో దగ్ధమయ్యాయి. ఇళ్ళు, కారులు, మార్కెట్లు, స్కూళ్ళు, బ్యాంకులు ఒకటేమిటి..అని వ్యవస్థలకు చెందిన నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. వీధుల్లో తీవ్రమైన గందరగోళ పరిస్థితులు, ట్రాఫిక్ జాములు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు కాలిఫోర్నియా నేషనల్ గార్డ్ సోల్జర్స్ రంగంలోకి దిగారు. భారీ బుల్‌డోజర్లతో అడ్డదిడ్డంగా పడిఉన్న కార్లు, ఇతర వాహనాలు చెత్తచెదారాన్ని పక్కకు తొలగిస్తున్నారు.

**2024లో ప్రకృతి వైపరీత్యాలతో 320 బిలియన్ డాలర్ల నష్టం**

వాతావరణ మార్పులు సమకాలీన ప్రపంచ దేశాలను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. 24లో ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ప్రకృతి వైపరీత్యాల కారణంగా 320 బిలియన్ డాలర్ల మేరకు తీవ్ర నష్టం వాటిల్లింది. అదేవిధంగా 2024వ సంవత్సరం గడచిన 100 సంత్సరాల చరిత్రలో అత్యంత వేడి వాతావరణాన్ని రుచి చూపించిన సంవత్సరంగా చరిత్రలో నమోదైందని కోపర్నికస్ క్లైమేట్ రిపోర్ట్ తన తాజా నివేదికలో స్పష్టం చేసింది. చరిత్రలో ఎన్నడూలేని విధంగా గత ఏడాదిలో ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగిపోయాయి. పారిశ్రామిక యుగానికి ముందుగా ఉష్ణోగ్రతలు 0.72 డిగ్రీల సెల్సియస్ సగటుగా ఉంటే ఆ తర్వాత 1.60 డిగ్రీలకు పెరిగాయి. తాజాగా 2025 వ సంవత్సరం కూడా ఈ శతాబ్దంలో రెండవ, లేదా మూడవ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కాబోయే సంవత్సరంగా నమోదు కానున్నదని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. గత ఏడాది జనవరి, ఏప్రిల్, అక్టోబరునెలలో కాలిఫోర్నియా, పర్షియన్ గల్ఫ్, స్పెయిన్ ప్రాంతాలలో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. ఆస్ట్రేలియా, దక్షిణ ఆసియాలలో రుతుపవన ప్రభావాలవల్ల తీవ్రమైన వరదలు అపారమైన మానవ, ఆస్తినష్టం తెచ్చాయి. 2024లో 86 భయంకరమైన తుఫానులు ప్రపంచదేశాలను అతలాకుతలం చేశాయి. వీటిల్లో 22 తుఫానులు అత్యంత భీకరమైనవి.

# ఈ ఏడాది 6.6 శాతం భారత ఆర్థిక వృద్ధి

ఐక్యరాజ్యసమితి నివేదిక



**న్యూయార్క్ :** కొత్త ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి 6.6 శాతంగా ఉంటుందని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో అంచనావేసింది. ఆరోగ్యవంతమైన, దృఢమైన ప్రైవేటు వినియోగం, పెట్టుబడుల మద్దతు ద్వారా భారత్ 6.6 వృద్ధి సాధిస్తుందని ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొంది. 2025లో ప్రపంచ ఆర్థిక ముఖచిత్రం, అంచనాలు, అవకాశాలపై ఐక్యరాజ్యసమితి ఈ నివేదిక విడుదల చేసింది. భారత్‌లో ఈ ఏడాది వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతాయని, ప్రభుత్వరంగ వ్యవస్థ ఈ ఏడాదిలో కూడా వృద్ధిలో అత్యంత ప్రముఖ పాత్ర వ హిస్తుందని పేర్కొంది. భారత్‌లో ఉద్యోగిత సూచికలు 2024లో చాలా బలంగా కొనసాగాయని, కార్మికశక్తి రికార్డుస్థాయిలో భాగస్వామ్యం వహించిందని పేర్కొంది. ఈ సందర్భంగా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక డేటాను ఉటంకించింది. 2024లో దక్షిణ ఆసియాలో వాతావరణ మార్పులు దెబ్బ తీశాయని, గత ఏడాది మొదటి అర్థభాగంలో భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, శ్రీలంక దేశాలు తీవ్రమైన వేడిగాలుల బారినపడ్డాయని, కరువు, ఒక క్రమపద్ధతిలేని వర్షాలను చవి చూశాయని పేర్కొంది. ఈ పరిస్థితుల వల్ల పంట దిగుబడులు తగ్గి ఆహార ధరలు పెరిగాయని పేర్కొంది.

చైనా, భారత్, మెక్సికో సహా అభివృద్ధి చెందుతున్న అనేక ఆర్థిక వ్యవస్థలు బలిష్టమైన పెట్టుబడుల వృద్ధిని కొనసాగిస్తాయని, ఇక ఆఫ్రికా దేశాలు భారీ రుణ భారాల వల్ల ప్రభుత్వ పెట్టుబడులు పరిమితంగా ఉంటాయని, పశ్చిమ ఆసియాలో చమురు ఆదాయాలు తగ్గడం వల్ల పెట్టుబడుల వృద్ధి చాలా బలహీనంగా ఉంటుందని పేర్కొంది. 2025లో ప్రపంచ ఆర్థికవృద్ధి 2.8 శాతం, 2026లో 2.9 శాతంగా ఉంటుందని 2023లో నమోదైన 2.8 శాతం వృద్ధిరేటు, 2024లో అంచనా రేటులలో పెద్దగా మార్పు ఉండదని పేర్కొంది. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనాలలో వృద్ధి ఓ మోస్తరు మందగమనంతో సాగుతుందని పేర్కొంది. భారత్, ఇండోనేసియా సహా యూరోపియన్ యూనియన్, జపాన్, యునైటెడ్ కింగ్డమ్ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు పుంజుకుంటాయని పేర్కొంది.

దక్షిణాసియాలో ఆర్థిక ముఖచిత్రం సమీప భవిష్యత్తులో ఎంతో బలిష్టంగానే కొనసాగుతుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. దక్షిణ ఆసియాలో ఈ వృద్ధిని 2025లో 5.7 శాతంగా, 2026 లో 6.0శాతంగా ఉంటుందని నివేదిక అంచనా వేసింది. అదేవిధంగా ''భారతదేశంతోపాటు భూటాన్, నేపాల్, శ్రీలంక.. ఇతర కొన్ని ఆర్థిక వ్యవస్థలు ఆర్థికంగా పుంజుకుంటాయి'' అని పేర్కొంది. 2024లో భారత ఆర్థిక వ్యవస్థ 6.8 శాతం వృద్ధి సాధించగా, 2025లో ముందస్తు అంచనాలను ఈ నివేదిక 6.6 శాతానికి విస్తరించింది. ఇక 2026లో భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి 6.8 శాతానికి చేరుకుంటుందని కూడా చెప్పింది.

''దక్షిణ ఆసియా ప్రాంతంలో భారత ఆర్థిక వ్యవస్థ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, ఈ ఏడాదిలో దాని ముందస్తు అంచనాలు 6.6 శాతానికి విస్తరిస్తుంది, ప్రధానంగా బలిష్టమైన ప్రైవేటు వినియోగాలు, ఇన్వె స్టిమెంట్లు, అదనంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన నిర్మా ణాలపై పెట్టుబడుల వ్యయాలు వంటి వన్నీ రాబోయే సంవత్సరాలలో బహుముఖంగా చేసే బలీయమైన కృషి ప్రభావం చూపిస్తాయి'' అని నివేదిక పేర్కొంది. సేవలరంగంలో భారీగా ఎగుమతుల వృద్ధి జరుగుతుందనీ, కొన్ని వస్తువులకు సంబంధించిన కేటగిరీలలో ప్రత్యేకించి ఫార్మా స్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ కేటగిరీలలో భారత్ నుండి భారీ ఎత్తున ఆర్థిక కార్యకలాపాలు జరుగుతాయని పేర్కొంది. సరఫరాలకు సంబంధించి తయారీరంగంలో విస్తరణ, సేవల రంగాలలో విస్తరణ ఈ ముందస్తు అంచనాల కాలంలో ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపి స్తాయని పేర్కొంది.

ఇదిలా ఉండగా, 2024లో సానుకూలమైన రుతుపవన ప్రభావం, భారీ వర్షాల వల్ల అన్ని ప్రధాన పంటల విత్తనాలు నాటే ప్రదేశంలో వేసవి కాలంలో వ్యవసాయానికి మెరుగుదల వచ్చిందని, దీని వల్ల 2025లో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. తూర్పు ఆసియా, దక్షిణ ఆసియా ప్రాంతాలలో పెట్టుబడుల వృద్ధి బలంగా ఉంటుందని, ప్రత్యేకించి భారత్, ఇండోనేసియా, వియత్నాంలలో కొత్త గొలుసుకట్టు సరఫరా వ్యవస్థలలో దేశీయ, విదేశీ పెట్టుబడులు కొంతమేరకు ఈ వృద్ధిని ముందుకు నడిపిస్తాయని పేర్కొంది.

# హరీశ్‌రావును 28 వరకు అరెస్ట్ చేయొద్దు

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్‌పై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా ఉన్న సిద్ధిపేట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును అరెస్టు చేయరాదన్న గత ఉత్తర్వులను హైకోర్టు ఈ నెల 28 వరకు పొడిగించింది. రాజకీయ కక్షతో చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు చేస్తే దానిని పోలీసులు నమోదు చేశారని, తనపై నమోదైన ఫోన్ ట్యాపింగ్' కేసును కొట్టివేయాలని హరీశ్ వేసిన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు జడ్జి లక్ష్మణ్ విచారించారు. పోలీసుల కౌంటర్‌కు రిప్లై ఇచ్చేందుకు గడువు కావాలని హరీశ్ లాయర్ కోరడంతో విచారణ 28కి వాయిదా పడింది.

## పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి



పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్

**ప్రజా పక్షం/ హైదరాబాద్:** సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులకు అండగా ఉంటామనే భరోసాను కల్పించినప్పుడే ప్రజలకు పోలీసుల పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష బిష్త్ సూచించారు. 'మూడు నెలల ప్రీ ప్రమోషనల్ ట్రయినింగ్' పూర్తి చేసుకున్న సందర్భంగా అకాడమీ ఆడిటోరియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్ ఇంద్రారెడ్డి, ఎ.ఎస్ఐ. పి. కృష్ణయ్య హెచ్.సి లకు ఆమె మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా అభిలాష మాట్లాడుతూ పదవీ విరమణకు ముందున్న మీరంతా ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ప్రజలకు సంతృప్తిగా సేవ చేయగలుగుతారని, అకాడమీలో తీసుకున్న ఈ శిక్షణకు అర్థం చేకూరుతుందన్నారు. ఇన్‌చార్జ్ జాయింట్ డైరెక్టర్ మురళీధర్ మాట్లాడుతూ కానిస్టేబుల్ నుంచి ఎస్.ఐ.స్థాయికి చేరుకున్న వారంతా నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని,, సిబ్బంది, బాధితులతో సఖ్యతగా మెలగాలని సూచించారు. డిప్యూటీ డైరక్టర్ నర్మద ఉద్యోగుల శిక్షణకు డైరెక్టర్‌గా వ్యవహారించగా, అడిషనల్ డైరక్టర్ వెంకట రావు కోర్స్ కోఆర్డినేటర్‌గా ఉన్నారు. అవుట్ డోర్ ఇన్‌చార్జి పి.శ్రీరామమూర్తి, డిప్యూటీ డైరెక్టర్ భూపాల్, డి.డి. అడ్మిన్ సునీత మోహన్, డి.డి. ఇన్‌సర్వీస్ ఎన్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్‌ల నిర్వహణ, భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రైల్వే ట్రాక్‌ల నిర్వహణ, భద్రతకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కు సంబంధించితీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు 6 డివిజన్లు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డిఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ ట్రాక్ నిర్వహణను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, భద్రతా విధానాలపై సిబ్బందికి కౌన్సెలింగ్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. రైళ్ల సమయపాలనను కచ్చితంగా పర్యవేక్షించాలని అధికారులను అదేశించారు. జోన్ అంతటా నిర్మాణంలో ఉన్న స్థలాల్లో సరైన లైటింగ్, సైన్ బోర్డులు తదితర అన్ని భద్రతా మార్గదర్శకాలను పాటించాలని జనరల్ మేనేజర్ సూచించారు.

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** చెల్లని చెక్కు కేసులో నిందితురాలు ఖమ్మం నగరానికి చెందిన జి. కరుణకు ఖమ్మం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాది ఏపూరి బిందుప్రియ ఏడాది జైలు శిక్షతో పాటు రూ. 3,50,000లను ఫిర్యాదికి చెల్లించాలని శుక్రవారం తీర్పునిచ్చారు. ఖమ్మం నగరం పాండురంగాపురానికి చెందిన ఫిర్యాది భూక్యా స్వామి వద్ద జి.కరుణ తన కుటుంబ అవసరాల నిమిత్తం రూ.3,50,000లను 5.10. 2014న రుణం తీసుకుని అదే రోజు ప్రాంసరి నోటు రాసి ఇచ్చింది. ఫిర్యాదుదారు తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా నిందితురాలు 7.10.2015న రూ.3,50,000లకు చెక్కు ఇచ్చింది. ఫిర్యాది తన బ్యాంకు ఖాతాలో చెక్కును జమ చేయగా నిందితురాలి ఖాతాలో సరిపడ నగదు లేకపోవడంతో చెక్కు తిరస్కరణకు గురి కావడంతో ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసు జారీ చేసి ప్రైవేటు కేసు దాఖలు చేశారు. కేసు విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో పైవిధంగా శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

# జాతీయ పార్టీల జోరులో ప్రాంతీయ పార్టీలు బెంబేలు

లోక్‌సభ ఎన్నికల 2024 ఫలితాల తీరుతెన్నులపై
సెమినార్ అభిప్రాయం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో గురు, శుక్రవారం రెండురోజుల పాటు లోక్‌సభ ఎలెక్షన్స్ 2024 దాని ఫలితాల తీరు తెన్నులు అనే అంశంపై జాతీయ సెమినార్‌ను ప్రొఫెసర్ ఈ. వెంకటేశు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జాతీయ సెమినార్‌లో దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థల నుండి రాజనీతి శాస్త్రవేత్తలు, రాజకీయ పండితులు, రీసెర్చ్ స్కాలర్స్ హాజరయ్యారు. ఈ సెమినార్ ప్రధానంగా, దేశంలోని ప్రాంతీయ పార్టీలు జాతీయ పార్టీల కూటమిలో చేరుతుండటంతో మరోసారి దేశ రాజకీయాలు జాతీయ పార్టీల చుట్టూ కేంద్రీకృతం అవుతున్నాయి. ఫలితంగా కొన్ని ప్రాంతీయ పార్టీలు బలపడుతుండగా, కొన్ని బలహీనమవుతున్నాయి. ప్రాంతీయ పార్టీలు, జాతీయ రాజకీయాలను శాశించడం కాకుండా అందులో అంతర్భాగం అవుతున్నాయి. దక్షిణ భారత దేశంలో భారతీయ జనతా పార్టీ, ప్రాంతీయ పార్టీలతో పొత్తు కుదుర్చుకోవడం, నూతన సామాజిక వర్గాలని ప్రాతినిధ్యం కల్పించడం, మైనార్టీ వర్గాలని తీవ్రంగా విమర్శించడం ఫలితంగా జాతీయ ప్రజాస్వామ్య కూటమి 50 లోక్‌సభ స్థానాలని సంపదించుకోకలిగింది. ఆంధ్ర ప్రదేశ్‌లో మూడు పార్టీల కలయికతో తెలుగుదేశం పార్టీ విజయం సాధించగా, కుటుంబ కలహాలతో వైఎస్ఆర్‌సిపి పరాజయం పాలైంది. తెలంగాణలో బిఆర్ఎస్ ఓటమి ఫలితంగా భారతీయ జనతా పార్టీ పూర్తి స్థాయిలో రాజకీయ ప్రయోజనం పొందింది. అని ఈ సదస్సు అభిప్రాయపడింది. ఈ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్, సి.ఎస్.డి.ఎస్ లోక్ నీతి డైరెక్టర్ సందీప్ శాస్త్రీ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, ప్రముఖ రాజనీతి శాస్రవేత్తలు అశుతోష్ కుమార్ (పంజాబ్ యూనివర్సిటీ), జ్యోతి మిశ్రా (హర్యాణ), సంజయ్ లోధా (రాజస్థాన్), యతింద్ర సిసోడియ( మధ్య ప్రదేశ్ ), రామ జయం, కార్తిక్ విఘ్నేష్ ( తమిళనాడు), ప్రొఫెసర్ అజయ్ గుడవర్తి(జెఎన్‌యు), హారతి వాగీషన్( నల్సార్ ), ప్రొఫెసర్ కె.సి. సూరి, కైలాష్, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ జ్యోతిర్మయ శర్మ పాల్గొన్నారు.

# బిజెపి మాయలో పడి సిఎం రేవంత్‌పై మంద కృష్ణ ఆరోపణలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** మాలలను ఎదుర్కొనే శక్తి లేకనే మందకృష్ణ మాదిగ లక్ష డప్పులు, వేలగొంతుల అనే కార్యక్రమాన్ని చేపట్టారని ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన విద్యార్థి యువగర్జన సభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో వర్గీకరణ చేసేందుకు సుముఖంగా ఉన్న సిఎం రేవంత్ రెడ్డిపైన మంద కృష్ణ మాదిగ బిజెపి మాయలో పడి ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. వర్గీకరణ చేయని బిజెపి పాలిత రాష్ట్రాలలో మంద కృష్ణ మాదిగ ఒక్క ప్రకటననైనా చేశారా అని ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో ఫిబ్రవరి 2న మాదిగ విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న మాదిగ విద్యార్థి యువగర్జన సభను జయప్రదం చేయాలని పిడమర్తి రవి కోరారు. తాళ్ల అజయ్, పాల్వాయి నగేష్, బొరెల్లి సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మల్లేశం, ప్రొఫెసర్ డాక్టర్ మనోహర్, ప్రొఫెసర్ డాక్టర్ కొమ్ముకిరణ్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నంద్రు నరసింహ, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్ద యాదయ్య,మాదిగ జెఎసి యూత్ కోఆర్డినేటర్ వద్దె ఎల్లయ్య, మాదిగ విద్యార్థి జెఎసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ రామగల్ల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్' ఇళ్ల లొల్లి...!

లబ్ధిదారుల ఎంపిక ఏకపక్షంగా చేశారని
పురుగు మందు డబ్బాలతో నిరసన



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** అర్హత లేని వారికి అందించి.. అర్హత ఉన్న వారికి ఇవ్వకుండా... గ్రామసభ నిర్వహించకుండా డబుల్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఏకపక్షంగా చేశారని, ఆరోపిస్తూ గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. పురుగు మందు డబ్బాలతో ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనటంతో అధికారులు గ్రామస్తులతో చర్చించి, ఆందోళన విరమింపచేశారు. వివరాలు ఇలా ఉ న్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని ఆచార్లగూడెంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న 18 డబుల్ ఇళ్ల వద్ద ఉద్రికత్త, పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం డబుల్ ఇళ్లను సిద్ధం చేస్తుండుగా గ్రామస్తులు పనులు అడ్డుకున్నారు. ఇళ్ల వద్ద గ్రామస్తులు కొంతమంది నిరసన వ్యక్తం చేశారు. ఇళ్ల వద్దకు అధికారులు రాకుండా ముళ్ల కంచెను వేసి నిరసన వ్యకం చేశారు. గ్రామసభ నిర్వహించకుండానే ఏకపక్షంగా లబ్ధిదారులను ఎంపిక చేశారని ఆందోళన చేపట్టారు. కొంతమంది మహిళలు పురుగు మందు డబ్బాలు పట్టుకుని ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. ఎంపిక చేసిన వారిలో అనర్హులు ఉన్నారని, అర్హత కలిగిన వారికి మాత్రమే అందించాలని డిమాండ్ చేశారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న నేలకొండపల్లి తహసీల్దార్ జె.మానిక్రావ్, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ మధుసూధన్‌రావు అక్కడికి చేరుకున్నారు. నిరసన వ్యక్తం చేస్తున్న వారితో చర్చించారు. అర్హత కలిగిన వారు ఉంటే జాబితా ఇవ్వాలని, ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హులకు న్యాయం చేస్తామని చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

# 'గేమ్ చేంజర్' సినిమా టికెట్ ధరలను తగ్గించండి




**ప్రజాపక్షం/హైదరాబాద్:** బాలీవుడ్ స్థాయిలో రిలీజ్ అయిన గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ ధరలను పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర ఖండించారు. పెంచిన సినిమా టిక్కెట్ల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సినిమా టిక్కెట్ల ధరలను పెంచేది లేదని అసెంబ్లీలో ప్రకటించారని, కానీ సినీ పరిశ్రమ సమావేశం తర్వాత సిఎం మాట తప్పి గేమ్ చేంజర్ సినిమాకు అనుమతి ఇవ్వడం వెనక ఉన్న మతలబు ఏమిటని వారు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం పూటకో నిర్ణయం తీసుకోవడం సరికాదని, సిఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటకు కట్టుబడి ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. సినిమా టిక్కెట్ల ధరలను పెంచొద్దని, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. టిక్కెట్ల ధరలను పెంచడంతో ప్రేక్షకులపై భారం పడుతుందని, తద్వారా వినోదాన్ని పేదలకు దూరం చేయడమేనని పేర్కొన్నారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల కోసం రిట్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర బార్ కౌన్సిల్ పాలకవర్గానికి 5 ఏళ్ల గడువు ముగిసి 6 నెలలు దాటినా ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించడం లేదంటూ దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారించారు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతోపాటు రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు నోటీసులు ఇచ్చారు. ఎన్నికలను ఎప్పుడు నిర్వహిస్తారో వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించారు. లాయర్ అశోక్ వేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ ఈ నెల 31కి వాయిదా వేశారు.

## ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతాం



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై, నాయకులపై మాజీ మంత్రి కెటిఆర్ మరోసారి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామని ఎఐసిసి కార్యదర్శి ఎస్.ఎ. సంపత్‌కుమార్ హెచ్చరించారు. కెటిఆర్ మాటలు రాజకీయాలకే తలవంపుగా ఉన్నాయని అగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఒక్క సైగ చేస్తే చాలు కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహానికి మాసిపోతావంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాలు ఇంత నీచంగా ఉంటాయా అని దేశ వ్యాప్తంగా మాట్లాడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ రేస్, డ్రగ్స్ కేసు, జన్వాడ ఫామ్ హౌస్, ఫోన్ ట్యాపింగ్, ధరణి, ఒఆర్ఆర్ అమ్ముకోవడం తదితర వ్యవహారాలలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కెటిఆర్ మంచివాడా ప్రజలు ఆలోచించాలన్నారు. కెటిఆర్ అరెస్టు కాకుండా వచ్చారని మంగళహారతులు పట్టడం హాస్యస్పదమని, ఆయన ఏమైనా దేశ సేవ చేశారా, దేవుని సేవ చేశారా అని సంపత్‌కుమార్ ప్రశ్నించారు. గడిచిన 10 ఏళ్లలో తనపై బిఆర్ఎస్ ప్రభుత్వం 12 కేసులు నమోదు చేసి 52 సార్లు హౌస్ అరెస్టులు చేసిందన్నారు. అధికారం కోల్పోవడంతో అధికార రాజసానికి, అవినీతి సంపాదన దూరం అయిందన్న నైరాశ్యంతో కెటిఆర్ మాట్లాడుతున్నారని పంపత్ విమర్శించారు. తమ ఆగ్రహం కట్టలు తెంచుకొనివ్వవద్దని, ఆ పరిస్థితి వస్తే కెటిఆర్ ఇంట్లో నుంచి బయటకు కూడా రాలేరని, కెటిఆర్‌కు ఇదే తమ చివరి హెచ్చరిక అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. బిజెపి మాదిరిగా కక్షసాధింపు రాజకీయాలు కాంగ్రెస్ చేయబోదని సంపత్‌కుమార్ తెలిపారు.

## మరో ముగ్గురు పోలీసులకు లోకాయుక్త నోటీసులు జారీ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన గొడవలో తనకు సంబంధం లేకున్నా తప్పుడు కేసుబనాయించారని బాధితుడు లోకాయుక్తను ఆశ్రయించాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు నగరంలోని ఓ స్టేషన్ ఎస్సై ఎఎస్సైతో పాటు స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌కు లోకాయుక్త నోటీసులు జారీ చేసింది. ఈనెల 22న ఉదయం 10.30కు లోకాయుక్త నోటీసులతో పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది. గత యేడాది సెప్టెంబర్‌లో గణేష్ నిమజ్జనంలో గొడవకు బాధ్యుడైన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళుతున్నారు. ఆ సమయంలో కోటగల్లీ నుండి బైక్‌పై వెళుతున్న వ్యక్తి అతనిని ఎందుకు అరెస్ట్ చేసి తీసుకెళుతున్నారని సంబంధిత టౌన్ ఎస్సైని ప్రశ్నించారు. దీంతో ఆ వ్యక్తిని ఎస్సైతో పాటు ఎఎస్సై నానా దుర్భాషలాడుతూ బూత్‌లు తిట్టారు. అంతేగాకుండా పోలీసులను ప్రశ్నించిన వ్యక్తిపై గణేష్ నిమజ్జనంతో జరిగిన ఘర్షణలో అతనికి సంబంధం లేకున్నా ప్రమేయం ఉన్నట్లు కేసు నమోదు చేశారు. అంతేగాకుండా ఈ కేసులో 21 మందిపై కేసు నమోదు చేయగా పోలీసులను ప్రశ్నించిన వ్యక్తిని ఏ2గా చేర్చటంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. అదేవిధంగా తనపై తప్పుడు కేసు నమోదు చేశారని పోలీసు ఉన్నతాధికారులకు పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశాడు. దీంతో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ వాట్సప్ కాల్ చేసి సదరు వ్యక్తిని బూత్‌లు తిడుతూ బెదిరించాడని, దీనికి సంబంధించిన ఆడియోకాల్‌తో పాటు వాట్సప్ కాల్ ఆధారాలతో సహా లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఆ యువకుడిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అతని సెల్‌ఫోన్ లాక్కొని వ్యక్తిగత సమాచారాన్ని డిలీట్ చేస్తూ ఆధార్ కార్డుతో పాటు బలవంతంగా ఆరు సంతకాలు తీసుకున్నారు. పోలీసుల కక్ష్యసాధింపు చర్యలపై బాధితుడు రెండు మాసాల క్రితం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన లోకాయుక్త సదరు ఎస్సై, ఎఎస్సై స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌కు శుక్రవారం నోటీసులు అందాయి. ఈనెల 22న ముందు హాజరు కావలని ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా ఈనెల 3న నిజామాబాద్‌లోని సిఐ, ఎస్సైతో పాటు నిఘా విభాగం హెడ్ కానిస్టేబుల్‌కు లోకాయుక్త నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మరోసారి ఎస్సై, ఎఎస్సై, బ్రాంచ్ కానిస్టేబుల్‌కు లోకాయుక్త నోటీసులు జారీ కావటం పోలీసుశాఖ కలకలం రేపింది.

## ఘనంగా ముగ్గుల పోటీలు

ప్రజాపక్షం/నర్వ: కష్టాలను కాల్చి వేసే భోగి మంటలు, భోగాలను అందించే భోగి పళ్లు, తెలుగు లోగిళ్ల వద్ద రంగురంగుల ముగ్గులు పిండి వంటలు కొత్త సంబరాలు కొత్త క్రాంతి సందర్భంగా నర్వ మండల ప్రజలకు మా ప్రతిభ స్కూల్ తరపున భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త కాంతిని ఆహ్వానిస్తూ ఆనందోత్సాహంతో మన ప్రతిభ హై స్కూల్లో సంక్రాంతి వేడుకను ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలో ఒకరిని మించి ఒకరు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : మహబూబ్‌నగర్ సంగీత నృత్య కళాశాల స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న రాఘవరాజ్ భట్ ఇటీవలే కేంద్ర సంగీత నాటక అకాడమి కేంద్ర ప్రభుత్వం అవార్డును న్యూ ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రుపది ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో వారిని కలిసి అభినందనలు తెలిపి శాలువా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించినట్లుగా నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షే మ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు తెలిపారు. కథక్ నృత్యంలో తాను చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డు ఇచ్చిందని అవార్డు గ్రహీత రఘురాజ్ భట్ తెలిపారు నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు, సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు పి.నాగార్జున, జె.పాండు, సిబ్బంది, ఈశ్వర్, కళాశాల డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు రామచంద్రయ్య, గంగన్న ఉన్నారు.

## కళాశాలలో ప్రెషర్స్ డే వేడుకలు

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : ఈ విద్యా సంవత్సరంలో స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పిజి అటానమస్ కళాశాలలోని పిజి కోర్సులైన జువాలజి, కెమిస్ట్రి, తెలుగులలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థినీలకు ఘన స్వాగతం పలుకుతూ జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రెషర్స్ డే కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. ఆటపాటలతో పిజి విద్యార్థులు అలరించారు. ఈకార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.రాజేంద్ర ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసినఅనంతరం పీజీ ప్రథమ సంవత్సర విద్యార్థులను స్వాగతించే రోజు ఆనందంతో నిండి ఉంది అంటూ వారి ఆశ్రాజనక భవిష్యత్తు కోసం వారికి శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిజి కోఆర్డినేటర్ డా.యం. ప్రవీణ్ కుమార్, తెలుగువిభాగాధిపతి డా.ఎన్.లక్ష్మి, నరసింహ్మా రావు, కెమిస్ట్రి విభాగాధిపతి అనిత, అధ్యాపకులైన డా.హరిబాబు, శ్రీలత, నసీమ్ భాను,అదిబాతాజ్, ప్రభాకర్, విద్యార్థినిలు తదితరులుపాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/జడ్చర్ల : పోలేపల్లి గ్రామానికి చెందిన ఊసేను నర్సింహ్ములు గుడిసె ప్రమాద శాత్తు కాలిపోయి సర్వస్వం కోల్పోయినటుల బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, పార్టీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, ఇంతియాజ్ ఖాన్,లక్ష్మి శంకర్ నాయక్, శ్రీకాంత్, బాధితుడి ఊసేను నర్సింహ్ములు కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ.5000లు 1 క్వింటాలు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే శ్రీను, గ్రామ మాజీ సర్పంచు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, అశోక్, రఘు తదితరులు ఉన్నారు.

## మీ సేవకేంద్రం ఏర్పాటుకు రాతపరీక్ష



ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : కొల్లాపూర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మీసేవకేంద్రంకొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ ఆదేశాలమేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టరేట్ ఎఒ చంద్రశేఖర్ పర్యవేక్షణలో రాతపరీక్ష నిర్వహించారు. 11మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ శోభ, మీసేవ సూపరింటెండెంట్ చెన్నకిష్టన్న, ఈడియం నరేష్, ఆర్ఐ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గులపోటీలు



ప్రజాపక్షం/కల్వకుర్తి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినీలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల కలర్స్‌తో చక్కని కళాత్మకమైన ముగ్గులు వేసి ఆనందం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ, ముత్యాలముగ్గుల ప్రాముఖ్యత గురించి ప్రిన్సిపాల్ రాంరెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ముగ్గులపోటీలో గెలుపొందిన విద్యార్థినిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతి అందజేత



ప్రజాపక్షం/పెద్దమందడి : మండల పరిధిలోని అమ్మపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా గౌరవ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు వరప్రసాదరావు విచ్చేసి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశివర్ధన్ , రవి కుమార్ , సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగించాలి

### ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ప్రజాపక్షం/నర్వ : మిస్సైల్ మ్యాన్‌గా పేరుగాంచిన మహోనీయుడు డా.ఎపిజె అబ్దుల్ కలాం స్ఫూర్తితో నిర్వహింస్తున్న కలాం స్ఫూర్తి యాత్ర శుక్రవారం నర్వ ఉన్నత పాఠశాలకు చేరుకుంది. యువ పారిశ్రామిక వేత్త మధులాష్ బాబు నేతృత్వంలో ఈ యాత్ర కొనసాగుతుందని దీని ద్వారా ఆధునిక సాంకేతికతను నేరుగా పాఠశాలల విద్యార్థుల వద్దకు తీసుకువెళ్లి వారికి ప్రేరణ కల్పించడమే దీని ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత విద్యార్థులలో వైజ్ఞానిక ఆసక్తి ఆవిష్కరణలను ప్రేరుపించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చి ప్రాక్టికల్ లెర్నింగ్ సంస్కృతిని పెంపొందిచాలన్నారు. విద్యార్థులందరిలో సృజనాత్మక ఆసక్తి విష్కరణలు ప్రేరేపించడానికి కలాం స్ఫూర్తి యాత్ర వారు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొంది అత్యున్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. పదోతరగతి విద్యార్థులు అందరు 100 శాతం పాస్ అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ మల్లారెడ్డి, నర్వ ఎంఈఓ ఎన్.రామ కృష్ణ, మధులాష్ బాబు, కలాం స్ఫూర్తి యాత్ర వ్యవస్థాపకుడు సీఈఓ శ్రీజ సోగల అర్చన నాగపురి, ఎన్.అజయ్‌రెడ్డి, దిలీప్ కుమార్ గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## రైతుభరోసా రూ.15వేలు ఇవ్వాలి



ప్రజాపక్షం/నర్వ : నారాయణ పేట జిల్లా నర్వ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నర్వ మండలంలో ఎంఆర్ఒ ఆఫీస్ ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల బిఆర్ఎస్ పార్టీ పెద్దలు ముఖ్య నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్వ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. రైతన్నలు ఈ కాంగ్రెస్ తీరు రైతాంగానికి పూర్తి వ్యతిరేకమని, ఈ రైతులకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## పిల్లల సంరక్షణకు స్నేహపూర్వక న్యాయసేవలు : జిల్లా జడ్జి రాజేష్‌బాబు




ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి : సమాజంలోని బాలబాలికల సంరక్షణ కొరకు స్నేహపూర్వకమైన న్యాయసేవలు అందించాలన్న లక్ష్యంతో సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లీగల్‌సర్వీసెస్ అథారిటి(డిఎల్ఎస్ఎ) ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు జరిగిందని నాగర్‌కర్నూల్ జిల్లా జడ్జి డి.రాజేష్‌బాబు తెలిపారు. గురు, శుక్రవారాలు రెండురోజులపాటు ఈ కమిటీలోని సభ్యులందరికి వివిధరకాల రిసోర్స్‌పర్సన్‌ద్వారా జెజెపిఆక్ట్, ఫోక్సోఆక్ట్, సిడబ్ల్యుసి కమిటి బాధ్యతలు, డాల్స బాధితులు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సంస్థయొక్క బాధ్యతల గురించి వివరంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం 18 ఏళ్లలోపు చిన్నారులు బాధితులుగా, సాక్షులుగా, చట్టవ్యతిరేకలో పాల్గొన్న వారుగా గుర్తించినప్పటికి ఏ సందర్భంలోను వాళ్లకు అవమానం జరగకుండా స్నేహపూర్వకంగా సేవలందించాలన్నారు. ఉజ్వలసఖి, షీటిం, భరోసా, బాలసదన్ తదితర అన్నిరకాల ప్రభుత్వసేవలను సద్వినియోగం చేసుకొని పిల్లల ఎదుగుదల కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో 'డయల్ 100' కీలకం

### జిల్లా ఎస్‌పి యోగేష్ గౌతమ్



ప్రజాపక్షం/నారాయణపేట : ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణమే సహయ సకాహారాలు అందించే సదుద్దేశంతో ప్రారంభించిన డయల్ 100 సేవల నిర్వహణపై జిల్లా ఎస్‌పి యోగేష్ గౌతమ్ బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ సిబ్బందికి, కంట్రోల్ రూం పోలీసులకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారు చేయవాల్సిన విధులు, పాటించవాల్సిన నియామల కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి ప్రతి రోజు ఎలాంటి సమస్యలపై డయల్ 100 కాల్స్ వస్తున్నాయా! వచ్చినప్పుడు ఏం చర్యలు తీసుకుంటున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకొని పలు సూచనలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో సమస్యలతో ఉన్న ప్రజల నుండి వచ్చే డయల్ 100 కాల్స్ పట్ల వేగవంతంగా స్పందించి అతి త్వరగా సంఘటన స్థలానికి చేరుకొని బాధితుల సమస్యలకు పరిష్కారం అందించే దిశగా కృషి చేయాలని, హైదరాబాద్ కంట్రోల్ రూం నుండి నేరుగా డయల్ 100 డ్యూటీలో ఉన్న పిసికి, కంట్రోల్ రూంకి సమాచారం వస్తుందని వాటిని వెంటనే గుర్తించి సంఘటన స్థలానికి చేరుకునే విధంగా అందరూ చర్యలు తీసుకోవాలని సూచించారు. 100 నుంచి కాల్ వచ్చినప్పటి నుండి త్వరగా సంఘటన స్థలాలకు చేరుకునేంత వరకుసిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే వాహనాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు రిపేర్లు ఉంటే వాటికి సంబంధించిన రిక్వెషన్ లెటర్ పంపించి త్వరగా ఎంటీఓ ద్వారా చేయించుకోవాలని సూచించారు. వాహనాలకు సంబంధించి ప్రతి నెల కండిషన్ , రిపేర్లు మొదలగువి తనిఖీ చేయాలని ఎంటిఒకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ టీం, జిల్లాలోని బ్లూ కోట్స్ , పెట్రో కార్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు



ప్రజాపక్షం/వనపర్తి టౌన్ : సంక్రాంతి పండుగ ముందస్తు సంబరాలను వనపర్తి పట్టణ కేంద్రంలోని అనూష్ అకాడమీ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల కరెస్పాండెంట్ అరుణరెడ్డి , వైస్ చైర్మ న్ స్వామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు చక్కటి సాంప్రదా య దుస్తులను ధరించి ముగ్గులు వేస్తూ పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. హరిదాసుల వేషదారణతో విద్యార్థులు పాఠశాలకు రాగా, సాంప్రదాయ నృత్యాలతో చిన్నారులు స్వాగతం పలికారు. బోగి పండుగ సందర్భంగా బోగి మంటలను వేసి నృత్యాలు చేశారు. సంక్రాంతి ముందస్తు సంబరాలను విద్యార్థులు జరుపుకోవడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బాబిన్ , ఉపాధ్యాయ బృందం, ప్రియాంక, స్వాతి, స్వరూప, లత, సురేఖ, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన నివేదిత విద్యార్థి మణికంఠ



ప్రజాపక్షం / కొత్తకోట: కొత్తకోట పట్టణ కేంద్రంలో గల నివేదిత హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి జి. మణి కంఠ, జడ్చర్ల పోలేపల్లి సెజ్ఎస్‌వికెఎం పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి మణికంఠ తయారు చేసిన టైమర్‌ను మొబైల్ వాడకంలో ఉపయోగించడం ద్వారా గంటల తరబడి చార్జింగ్ పెట్టడం వలన బ్యాటరీ వెడెక్కడం , పాడైపోకుండా ఉంటుందని, ఎలక్ట్రిక్ వాహనాల చార్జీఇంగ్ కూడా ఉపయోగిం చవచ్చని వివరించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా నుండి జాతీయ స్థాయికి ఎంపికైన నివేదిత హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి జి. మణికంఠ , సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ ఆకుల లక్ష్మి , యాజమాన్య బృందం, ప్రిన్సిపల్ , సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

# భక్తులతో కిక్కిరిసిన కోటిలింగేశ్వర ఆలయం



ప్రజాపక్షం/వీపనగండ్ల: మండలం కానాయపల్లి స్టేజీ దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీ కోటిలింగేశ్వర దత్త దేవస్థానం ముక్కోటి ఏకాదశిని భ క్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహోమృత్యుంజ య సహిత ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృతాలతో భస్మ గంధం కుంకుమ జలాలతోఅభిషేకం జరిపి, నూతనంగా నిర్మించిన ధాన్యమందిరంలో ప్రతిష్టించిన పాదరస సహిత నవరత్నాలంకృత స్వర్ణ కవచ పంచలోహ శివలింగానికి అభిషేకం జరిపి ధూపదీప నైవేద్యాలతో మహమంగళహారతి సమర్పించారు.

**శ్రీరంగాపురంలో....** మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీరంగనాయక స్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఆలయానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం తెల్లవారుజాము నుండి ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉ త్తర ద్వారంలో స్వామివారి దర్శనంకో సం భక్తు లు క్యూలైన్ అధిక సంఖ్యలో వేచి ఉండి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీహరి రాజు పాల్గొన్నారు.

**పెద్దమందడిలో...** మండల కేంద్రంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం శ్రీశ్రీశ్రీ భూనీల సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార ప్రవేశం స్వామి వారి గ్రామ గుడి నిర్వా హణతో పాటు భక్తులు ఆర్థిక సంఖ్యలో పాల్గొని నిజరూపం దర్శించుకోవడం జరిగింది.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం / నారాయణపేట ప్రతినిధి : నారాయణపేటలో పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లను భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వెట్టర్లను ఫౌండేషన్ చైర్మన్ డా. కె. రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెల్లవారు జామున చలిలో విధులను నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు చలితో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి స్వెట్టర్లను అందజేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు చలిలో విధులను నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నట్లు కార్మికులు ఫౌండేషన్ సభ్యుల దృష్టికి తీసుకురావడంతో, కార్మికులకు స్వెట్టర్లను అందజేయాలని సభ్యుల సూచన మేరకు స్వెట్టర్లను అందజేశారు. ఈ కార్యక్రంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, గోపాల్ , సుదర్శన్ రెడ్డి, వెంకటేష్ , శివ రాజ్ , శ్రీనివాస్ , వెంకటప్ప, నర్సిములు, సంతోష్ , రుద్రారెడ్డి, అధిక సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పుస్తకం తల్లి లాంటిది..

### ప్రముఖ కవి జనజ్వాల



ప్రజాపక్షం / పెబ్బేరు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపార్ల పాఠశాల లైబ్రరీని ప్రముఖ కవి జనజ్వాల సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్తులతో జనజ్వాల మాట్లాడుతూ పుస్తకం తల్లి లాంటిది. ప్రతి విద్యార్థి పుస్తకాలు చదిఇవే అలవాట్లు చేసుకోవాలన్నారు.గాంధీజీ, అంబేద్కర్ లాంటి గొప్ప నాయకులు అందరు పుస్తకాలు చదవడం వల్ల గొప్ప నాయకులు అయ్యారు. మీ స్కూల్ లైబ్రరీలోని కథల పుస్తకాలు, జాతీయ నాయకుల జీవిత చరిత్ర పుస్తకాలు చదవండి అన్నారు. విద్యార్థులు చదివిన పుస్తకాలు గురించి తెలుసుకున్నారు. పుస్తకాలు చదివినా వారే జీవితం ఎదిగారు. విద్యార్థులు పుస్తకాలు చదివి నైతిక విలువలను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ , ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్ , ఇందిరమ్మ, బాలమ్మ, రమేష్ , ఆంజనేయులు, శివాని పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/పెద్దమందడి : పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన బాధితారులు కె. సత్యమ్మ సన్నాఫ్ ప్రతాప్ రెడ్డి రూ. 7వేలు, గొల్ల చిన్న రాములు రూ. 10వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. బాధితులు రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి, గ్రామ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ పార్టీ ప్రెసిడెంట్ లక్ష్మి కాంత్ రెడ్డి, రామచంద్రరెడ్డి, చెన్నయ్య, కుపిరెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బాల్ రెడ్డి, ఎల్లగౌడ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సాయన్న విగ్రహం ఆవిష్కరణ



ప్రజాపక్షం / పాన్‌గల్ : పాన్‌గల్ మండలం రాయినిపల్లి గ్రామంలోని తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న విగ్రహాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం మధు, డాక్టర్ పగిడాల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పెబ్బేటి మల్లికార్జున్ , చెన్న రాములు, పుట్ట బాలరాజ్ , వాకిటి ఆంజనేయులు ఉరి సుధాకర్ , రంగస్వామి, మధు, నాగరాజు, డబ్బ ఎల్లయ్య, మిద్ది శ్రీనివాసులు, కుమారస్వామిబయ్య, వెంకటస్వామి, చంది వెంకటస్వామి, పెద్దేటి కృష్ణయ్య, మెట్టుకాసి శ్రీనివాస్ , కృష్ణ, ముదిరాజ్ , భీమనమోని వెంకటయ్య, బిచ్చన్న, ఆంజనేయులు కొమ్ము మల్లికార్జున , శివప్రసాద్ , గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి రవి, తాళ్ల రవి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన



ప్రజాపక్షం / మక్తల్ : మండల పరిధిలోని పంచదేవ్ పహాడ్ , గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ అనిల్ గౌడ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో నాణ్యతగా ఉండాలన్నారు. ఎలాంటి పొరపాట్లు ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జీ ఎం. లక్ష్మి , టీచర్ కావేరి , గ్రామ పెద్దలు ఎక్స్ సర్పంచ్ కల్పన, కృష్ణచారి, బిజెపి ఆంజేయులు నాయుడు, అబ్దుల్ రావుఫ్ , ఎక్స్ వార్డ్ మెంబర్ దాసరి వెంకటేష్ , మండల కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసాపై ఎంఆర్ఒకు బిజెపి వినతి



ప్రజాపక్షం/మద్దూర్ : తెలంగాణ బీజేపీ పిలుపు మేరకు మద్దూరు మండల కేంద్రం వద్ద బీజేపీ శ్రేణులు ఆందోళన చేపట్టి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధును 15వేలకు పెంచడం, భూమిలేని నిరుపేదలకు కూడా రైతుబంధు వర్తింపజేయడం , ఆంక్షలు లేకుండా రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ వంటి అనేక హామీలను ఇచ్చి నెరవేర్చలేదని ప్రజలను మోసం చేసిందని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పథకాలను వెంటనే అమలు చేయాలని మద్దూరు తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు శంకర్ , ఉప అధ్యక్షులు సుజాత, డి.కె. భరత్ , ప్రధాన కార్యదర్శి బర్ల రవికుమార్ , రాఘవేంద్రచారి, హరీష్ , ఉషప్ప, యాదవ్ , మాధవ్ , లక్ష్మ ప్ప, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సభ్యత్వ నమోదు



ప్రజాపక్షం/వనపర్తిటౌన్ : సమాజంలో దోపిడీని అం తం చేసేది సిపిఐ పార్టీనే అని బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉంటుందని జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ పట్టణ సిపిఐ కార్యదర్శి రమేష్‌అన్నారు. శుక్రవారం వనపర్తి లక్ష్మి నర్సి ంహ కాలనీలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, వృద్ధులకు పింఛన్లు, పేద వాళ్లకు పక్కా ఇండ్లు, ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వన్ని సిపిఐ పోరాటాల వల్లే సాధ్యమయిందన్నారు. సిపిఐపార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ హక్కుల కోసం పోరాడాలని కో రారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృ ష్ణ, నాయకులు ఎత్తం మహేష్ , చందు, భూమిక, చిన్నకుర్మయ్య, సునీత, ప్రవళిక, నాగమ్మ, ఆశోక్ , మోహన్ పాల్గొన్నారు.

# ఫోకస్ సైన్స్

## ధూమపానాన్ని నిరోధించే యాప్!




తప్పు అని తెలిసినప్పటికీ, తొలుత సరదాగా మొదలుపెట్టి, ఆ తర్వాత ఆ అలవాట్ల నుంచి బయటపడకపోవడాన్నే వ్యసనం అంటాం. మద్యం నుంచి జర్దాలు.. గుట్కాల వరకూ ఎన్నో వ్యసనాలు ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. అలాంటి భయానకమైన అలవాట్లలో ధూమపానాన్ని మొదటగా ప్రస్తావించుకోవాలి. ధూమపానం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతింటాయన్నది చాలా మంది నమ్మకం. అయితే, ఈ వ్యసనం గుండెను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఇటీవలి అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందనే వాస్తవం తెలిసినప్పటికీ, ఎంతో మంది ధూమపానాన్ని వదులుకోలేకపోతున్నారన్నది నిజం. అలాంటి వారి కోసం ఒక ప్రత్యేక స్మార్ట్ వాచ్ యాప్ అందుబాటులోకి వచ్చింది. ధూపానం చేయకుండా ఈ యాప్ అపుతుంది. ధూమపానం మానేయడం అత్యంత కష్టం. నికోటిన్ వ్యసనం ఒక వ్యక్తిని శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ప్రభావితం చేస్తుంది. అందుకే, ఈ వ్యసనాన్ని మానుకోవాలనుకునే వారికి బ్రిస్టల్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు శుభవార్త వినిపిస్తున్నారు. సిగరెట్ వ్యసనాన్ని వదిలించుకోవడానికి సహాయపడే స్మార్ట్ వాచ్ యాప్‌ను అభివృద్ధి చేశాడు. ఈ యాప్ స్మార్ట్ వాచ్‌లోని యాక్సిలరోమీటర్, గైరోస్కోప్ సెన్సార్లను ఉపయోగిస్తుంది. ఇది సిగరెట్ పట్టుకోవడం వంటి కదలికలను గుర్తించగలదు. ఎవరైనా సిగరెట్ పట్టుకోవడానికి ప్రయత్నించినప్పుడు, స్మార్ట్ వాచ్ వెంటనే హెచ్చరికను పంపుతుంది. ఈ హెచ్చరిక తెరపై వైబ్రేషన్, మెసేజ్ రూపంలో కనిపిస్తుంది. సిగరెట్ మానేయాలనే ఆలోచనను బలపరుస్తుంది. ఈ యాప్‌ను ఉపయోగించడానికి స్మార్ట్ వాచ్‌లను ఎంచుకోవడం వెనుక కూడా ఒక కారణం ఉంది. సహజంగా ఈ వాచ్‌లు ఎప్పుడూ చేతికే ఉంటాయి కాబట్టి, ధూమపాన నిరోధానికి ఎక్కువగా ఉపయోగపడతాయి. బ్యాటరీ లైఫ్, వాచ్ బరువు, కొన్నిసార్లు తప్పుడు హెచ్చరికలు వంటి సమస్యలను కొంత మంది ప్రస్తావిస్తున్నాయి. అయితే, ఇలాంటి ఉపయుక్తమైన యాప్‌ల వినియోగ సమయంలో సానుకూల అంశాలను మాత్రమే చూడాలి. లోపాలను వెతుక్కుంటూపోతే, మార్పు అసాధ్యం.

## ఇస్రో మరో అద్భుతం..!




భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అద్భుతాలు సృష్టిస్తున్నది. పన్నెండు రోజుల క్రితం (డిసెంబర్ 30న), స్పేడ్‌ఎక్స్‌లో భాగంగా నింగిలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి సి60 అర్బిటాల్ ఎక్సపరిమెంట్ మాడ్యూల్ (పొయెమ్4) ద్వారా ఇస్రో పంపిన అలసంద విత్తనాలు మొలకెత్తడం ఓ అద్భుతం. ఈ విత్తనాలు కేవలం నాలుగు రోజుల్లోనే మొలకెత్తగా, అంతరిక్షంలో జీవ సృష్టి సాధ్యమేనని రుజువైంది. కాంపాక్ట్ రీసెర్చ్ మాడ్యూల్ ఫర్ ఆర్బిటాల్ ప్లాంట్ స్టడీస్ (సిఆర్‌పిఎస్) టెక్నాలజీని ఉపయోగించి ఇస్రో ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసింది. తక్కువ గురుత్వాకర్షణ పరిస్థితుల్లో విత్తనాల అంకుర, మనుగడ ప్రక్రియను అధ్యయనం చేయడానికి ఉద్దేశించిన సిఆర్‌పిఎస్ ఆటోమేటెడ్ వ్యవస్థను విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం అభివృద్ధి చేసింది. అందులో భాగంగానే అలసంద విత్తనాలను నియంత్రిత వాతావరణంతో కూడిన ఒక బాక్స్‌లో ఉంచారు. గింజలకు నిరంతరం వెలుతురు అందేలా జాగ్రత్తలు తీసుకున్నారు. హై రెజల్యూషన్‌తో కూడిన కెమెరా ఇమేజింగ్, ఉష్ణోగ్రత, నీటి సాంద్రత, ఆర్ద్రతల తనిఖీ వంటి మార్గాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అలసంద విత్తనాలు మొలకెత్తే ఫొటోలు భూమికి చేరాయి. అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో దూసుకెళుతున్న ఇస్రో చేపట్టిన మరో అద్భుతంగా ఈ పరిశోధనను పేర్కోవాలి.

## నేవీకి కొత్త బలం 'సోనోబూయిస్'



భారత నౌకాదళం మరింత బలోపేతం కానుంది. 'సోనోబూయిస్' అత్యాధునిక సాంకేతికత అభివృద్ధి, అమలు కోసం ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. లోతైన సముద్రాలు, మహాసముద్రాల్లో జలాంతర్గాములను కనిపెట్టడానికి ఈ సాంకేతికత ఉపయోగపడుతుంది. 'సోనార్' అంటే, నీటిలోని శబ్దాలను పరిశీలించి, విశ్లేషించే విధానం. 'బుయి' అంటే నీటిపై తేలియాడే ఒక పైపు లేదా కంటైనర్ లేదా మరేదైనా వస్తువు. 'సొనార్', 'బుయి' అనే రెండు పదాలతో 'సోనోబూయిస్' పదం ఏర్పడింది. నౌకలు, జలాంతర్గాములు కదులుతున్నప్పుడు నీటిలో ఘర్షణ కారణంగా చిన్నతరహా అలలు ఏర్పడతాయి. సోనోబూయిస్ ఉన్న డబ్బాలను ఈ నీరు తాకిన తర్వాత, అవి స్వయం సంచాలకంగా మారతాయి. రేడియో ట్రాన్స్‌మీటర్ తరంగాలతో కూడిన గాలి ద్వారా సోనోబూయిస్‌లు స్వయంసంచాలన మార్పులను, వాటిని తీసుకెళ్లిన ఓడ లేదా విమానం లేదా హెలికాప్టర్‌కు కమ్యూనికేట్ చేస్తాయి. సెన్సార్ల సాయంతో, ఈ సమాచారాన్ని నిపుణులు విశ్లేషిస్తారు. శత్రు దేశాల జలాంతర్గాములు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవడంలో ఈ సాంకేతికత సమర్థవంతంగా పని చేస్తుంది. జలాంతర్గాములేగాక, శత్రు దేశాల నౌకల ఉనికిని, వాటి గమనాన్ని తెలుసుకోవడానికి కూడా ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉపయుక్తంగా ఉంటుంది.

## 'బిగ్‌బ్యాంగ్'కు ముందే డార్క్ మేటర్!



సృష్టి ప్రారంభం 'బిగ్ బ్యాంగ్'తో జరిగిందనే సిద్ధాంతాన్ని దాదాపుగా ఖగోళ శాస్త్రవేత్తలంతా అంగీకరిస్తున్నారు. విశ్వంలో ఇప్పటి వరకూ మనిషి పరిశీలించింది... ఇంకా పరిశీలించాల్సి ఉన్నది మొత్తం 'బిగ్ బ్యాంగ్' తర్వాత ఏర్పడినదేనని విశ్వసిస్తున్నారు. అయితే, 'బిగ్ బ్యాంగ్' కంటే ముందే 'డార్క్ మేటర్' (కృష్ణ పదార్థం) ఉన్నదని తాజా సిద్ధాంతం వాదిస్తున్నది. పదార్థం, శక్తి, స్థలం వంటి ప్రతి అంశానికీ నాందిగా పేర్కొనే 'బిగ్ బ్యాంగ్' తర్వాత, 'కాస్మిక్ ఇన్‌ఫ్లేషన్' అని పిలిచే వేగవంతమైన విస్తరణ జరిగిందని ఇంత వరకూ శాస్త్రవేత్తలు నమ్ముతున్న సిద్ధాంతం. కానీ, కొంత మంది భౌతిక శాస్త్రవేత్తలు ఈ సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తున్నారు. కాస్మిక్ ద్రవ్యోల్బణ కాలంలో కృష్ణ పదార్థం ఏర్పడిందనడానికి నిరూపించే ఆధారాలు ఏవీ లేవని వారి వాదన. 'ఫ్రీజ్ ఇన్' అనే తమ కొత్త సిద్ధాంతంలో సృష్టి నిర్మాణ క్రమం ప్రారంభంకాక మునుపే కృష్ణ పదార్థం ఉనికిని వివరించారు. కాస్మిక్ ఇన్‌ఫ్లేషన్ సమయంలో విశ్వం అత్యంత వేడిగానూ, దట్టమైన ధూళి లేదా పదార్థాలతో ఉండేదని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఈ 'థర్మల్ బాత్'లో రేడియేషన్, కణాల మధ్య సూ క్ష్మమైన పరస్పర చర్యలు కృష్ణ పదార్థ కణాలను ఉత్పత్తి చేస్తాయని వారు సిద్ధాంతకరిస్తున్నారు. విశ్వం మొక్క వేగవంతమైన విస్తరణ ద్వారా శూన్యం కరిగిపోయిందని, ఒక ఏకత్వానికి బదులుగా అనంత సాంద్రతతో 'బిగ్ బ్యాంగ్' కంటే ముందుగానే కృష్ణ పదార్థం ఏర్పడి ఉంటుందని ఈ సిద్ధాంత సారాంశం. ఈ కొత్త సిద్ధాంతంపై విస్తృత పరిశోధనలు జరగాల్సి ఉంది.

## శతాబ్దాల పరిశోధన!



ఒకటికాదు... రెండు కాదు... గత 97 సంవత్సరాలుగా ఒక పరిశోధన జరుగుతున్నది. ఎప్పటికి పూర్తవుతుందో తెలియదు. అయితే, కనీసం మరో వందేళ్లు పట్టవచ్చని అంచనా. ప్రపంచంలోనే ఇంతకంటే అత్యంత సుదీర్ఘమైన పరిశోధన గతంలో ఎన్నడూ జరగలేదు. ఇకపై జరిగే అవకాశాలు దాదాపు లేవు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ థామస్ పార్నెల్ అనే శాస్త్రవేత్త 1927లో ప్రారంభించిన పరిశోధనను తర్వాతి తరం శాస్త్రవేత్తలు కొనసాగిస్తున్నారు. పారే లక్షణం ఉన్న పదార్థాన్ని ద్రవంగా భౌతికశాస్త్రం పేర్కొంటుంది. నీటి నుంచి పెట్రోలియం వరకూ ఎన్నో రకాల ద్రవాలు ఉన్నాయి. అయితే, అత్యంత మందంగా కదిలే 'పిచ్' అనే ద్రవంపై పార్నెల్ తన ప్రయోగాన్ని ప్రారంభించాడు. ప్రపంచంలోనే అత్యంత మందమైన ద్రవంగా దీనిని పేర్కొంటారు. ముడి చమురును శుద్ధి చేసే సమయంలో ఉత్పత్తయ్యే డాంబర్ (తారు)తో తయారయ్యే 'పిచ్' భౌతిక లక్షణాలను నిర్ణయించడమే ఆయన ప్రయోగం ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా పార్నెల్ మొదట ఒక గరాటు (గాజు గొట్టం) లోకి 'పిచ్' పోశాడు. గరాటు చివర ఉన్న సన్నని గొట్టం నుండి వచ్చే పిచ్ను గమనించి దాని భౌతిక లక్షణాలను కొలవడం దీని ధ్యేయం. అయితే, ఇది ప్రపంచంలోనే అత్యంత మందమైన ద్రవం కాబట్టి, మొదటి బిందువు గరాటు నుండి పడటానికి ఎనిమిది సంవత్సరాలు పట్టింది. మరో ఐదు బిందువులు పడటానికి మరో 40 సంవత్సరాలు పట్టింది. థామస్ పార్నెల్ తర్వాత, జాన్ మెయిన్‌బోన్ ఈ ప్రయోగాన్ని కొనసాగించాడు. అతని తర్వాత, ఇతర శాస్త్రవేత్తలు ఈ ప్రయో గం బాధ్యతను చేపట్టారు. ఇంత వరకూ కేవలం తొమ్మిది బిందువులు గరాటు నుండి కిందపడ్డాయి. ప్రయోగానికి వాడిన 'పిచ్' మొత్తం గరాటు నుంచి జారితే, ఈ పదార్థం ఎంత మందంగా ఉందో స్పష్టంగా తెలుస్తుంది. ఇప్పటిబు వరకూ కేవలం రెండు బిందువులు మాత్రమే కిందకు జారాయంటే, ఈ ప్రయోగం పూర్తికావడానికి కనీసం వంద సంవత్సరాలు పడుతుందని అంచనా వేస్తున్నారు. అంతకంటే ఎక్కువ కాలం పట్టినా ఆశ్చర్యం లేదు. విచిత్రం ఏమిటంటే గరాటు నుంచి 'పిచ్' బిందువులు పడడాన్ని ఇప్పటి వరకూ ఎవరూ చూడలేకపోయారు. కింద ఉన్న ద్రవం ఆధారంగా బిందువులను అంచనా వేస్తున్నారు. ఎంతో ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ ప్రయోగంలో మొదటి చుక్క 1938లో, రెండవది 1946లో, మూడవది 1954లో, నాలుగవది 1962లో, ఐదవది 1970లో, ఆరవది 1979లో, ఏడవది 1988లో, 8వది 2000లో, 9వది 2014 పడింది. ఈ ప్రయోగం 2027 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది.

# శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

### ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు




**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రతి కార్మికుడు శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమిద్దామని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని హెచ్‌పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల వేతనాలను తక్షణమే పెంచాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. అంతకు ముందు కలెక్టర్ ఆర్‌వోకు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ట్రాన్స్‌ఫోర్టు యాజమాన్యానికి ఉందని, ఇది వారికి అర్థం కావడంలేదని, ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నకార్మికుల ఓపిక నశిస్తే జరిగే పరిణామాలక ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ఘాటుగా విమర్శించారు. రాత్రనక, పగలనక ఊడిగం చేస్తున్న డ్రైవర్ల వేతనాలు పెంచడంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామన్నారు. కార్మికుల వేతనాలు పెంచి ఇతర సమస్యలను పరిష్కరించకుంటే మిలిటెంట్ పోరటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, హెచ్‌పిసిఎల్ ట్యాంకర్ల డ్రైవర్ల అధ్యక్షులు ఎస్‌కె బాబా, కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబిటస్ పాఠశాల గుర్తింపు రద్దు ఎఐఎస్ఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల పట్టణ కేంద్రంలో గణేష్ టెంపుల్ పక్కన ఉన్న అంబిటస్ పాఠశాల గుర్తింపు రద్దుచేసి చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక అర్బన్ మం డల విద్యా శాఖ అధికారికి ఎఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు.నాయకులు మాట్లాడుతూ నిబం ధనలకు విరుద్ధంగా పాఠశాల గుర్తింపు పేరు అంబిటస్ బదులుగా పక్కన ఇంటర్నేషనల్ పేరుతో నడుపుతు పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులను, సమాజాన్ని మోసం చేస్తూన్నారని ఆరోపించారు. అదేవిధంగా పాఠశాల వాహనానికి కూడా అవే స్టిక్కర్లు వేసి నడుపుతున్నారని ఎంఇఒకు వివరించారు. జిల్లా రవాణా శాఖ అధికారికి ఫిర్యాదు చేసిన స్పందన లేదని ఆరోపించారు. తక్షణమే పాఠశాల గుర్తింపు రద్దుకు చర్యలు తీసుకొవాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. జగిత్యాలలో ఇంటర్నేషనల్ అని చెప్పే ఏపాఠశాలకు కూడా అనుమతి లేదని అలా ఉందని నడిపేవాటిపై చర్యలు తీసుకుంటామని ఎంఇఒ అన్నారు.

## కులగణన ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు

### చింతకింది కుమారస్వామి డిమాండ్




**ప్రజాపక్షం/నల్లబెల్లి:** కులగణన ప్రకారమే రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ 40 శాతం ఇవ్వాలని బిసిహక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగళి ఫక్షన్ హాల్ చీకటి ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టెబుల్ సమా వేశంలో పా ల్గొని మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్‌తో కలిసి బిసి హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ బిసిలకు స్థా నిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కాకుండా సిఎం రేవంత్‌రెడ్డి ఇటివల నిర్వహించిన కులగణన ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలని కోరా రు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణనకు విశ్వసనీయత ఉండదని, రాబోయో రోజుల్లో చట్టసభలో ను విద్యా, ఉద్యోగాలోను బడ్జెట్‌లో బిసిల వాటా బిసిలకు చెందాల్సిందేనన్నారు. బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యంతోనే హక్కులు సాధించవచ్చని జిల్లా బిసి హక్కుల సాధన సమితి గౌరవ అధ్యక్షులు గోవర్ధనచారి అన్నారు. ఈ కార్య క్రమంలో పాండవుల రాంబాబు ,వైనాల వీరస్వామి ,తిరుపతి, పాల్గొన్నారు.

**మండల అడహాక్ కమిటీ ఎన్నిక:** నల్లబెల్లి మండల బిసిహక్కుల సాధన సమితి మండల అడహాక్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా చీకటి ప్రకాష్, పాండవుల రాంబాబు, వైనాల వీరస్వామి, బోగ భద్రయ్య, ఓదెల రవి , కడియాలమనోహర్, మామిండ్ల మోహన్‌రెడ్డి, కొన్కటి వీరమల్లు, మేడిపల్లిరాజు, వక్కల తిరుపతి తదితరుల ఎన్నుకున్నట్లు తెలిపారు?

## కారల్ మార్క్స్ కాలనీలో... సెల్‌టవర్ తొలగించాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ మున్సిపల్ టిపిఒ వినతి




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** 25వ వార్డులో ఉన్న సెల్ టవర్ వల్ల ప్రజల ఆరోగ్యాలు చెడిపో తున్నాయని, దాని నుండి వచ్చే రేడియేషన్ వల్ల ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దాన్ని తొలగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాథరాజు సతీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో 25వ వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న కారల్ మార్క్స్ కాలనీ 25 వ వార్డులో ఉన్న సెల్‌టవర్‌ను తొలగించాలని, అదేవిధంగా మంచినీటి సరఫరా కల్పించాలని, అంతర్గత సమస్యలు పరిష్కరించాలని, కోతులు, కుక్కలు బెడద నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని టౌన్ ప్లానింగ్ అధికారికి అందజేసినట్లు తెలిపారు. రేడియేషన్ వల్ల ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దాన్ని తొలగించాలని ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా అధికారులు స్పందించడం లేదని, అంతేకాకుండా రెన్యువల్కు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సెల్ టవర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీరు సమయపాలన పాటించడం లేదని దాని మూలంగా కాలనీవాసులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వచ్చిన నీరు కూడా ఎక్కువ సమయం రాకపోవడంతో పలు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. కాలనీలో అంతర్గత సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల జోసెఫ్, సిపిఐ 25వ వార్డు శాఖ సహాయ కార్యదర్శి యా కూబ్ పాషా, రాజేందర్, పల్లెల రజిత, పెద్దమామల సంధ్య,నాగచందన, తో పాటు 25వ వార్డు శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల

### ఎఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ డిమాండ్

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల కాకపోవడం వల్ల విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల వెంటనే విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎల్ల గురువారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు కోరినా మౌనంగా ఉంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంవత్సరం నుండి ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఫీజు, స్కాలర్‌షిఫ్ బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున విద్యార్థులను సంఘటితం చేసి ప్రభుత్వాన్ని ఎండగట్టి పెండింగ్ బకాయిలు విడుదలయ్యేంత వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్, కౌన్సిల్ సభ్యులు బానోతు నవీన్, భరత్ పాల్గొన్నారు.



## పిఆర్‌టియు క్యాలండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/శామీర్‌పేట : పిఆర్‌టియు తెలంగాణ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా 2025 నూతన సంవత్సర క్యాలండర్‌ను జిల్లా విద్యాధికారి విజయా కుమారి శుక్రవారం కలెక్టరెట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పిఆర్ టియు తెలంగాణ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అద్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామ్‌రెడ్డి, గౌరవ అద్యక్షుడు మోహన్‌రెడ్డి, కాప్రా మండల అద్యక్షులు కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## నారాయణ హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు

ప్రజాపక్షం/అల్వాల్ : వెస్ట్ మారేడ్ పల్లి నారాయణ హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాసంస్థల ఏజీఎం పురుషోత్తం రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్సాహంగా వేసిన రంగవల్లులు మన సంస్కృతి సంప్రదాయం ప్రతిబింబించడంతోపాటు అమితంగా ఆకట్టుకున్నాయి. పలువురు విద్యార్థులు ముగ్గులను తీర్చిదిద్దారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, కోఆర్డినేటర్ అంబికా దీప్తి, వైస్ ప్రిన్సిపల్ శిరీష, మనీషా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి వెళితే చోరీలు జరుగకుండా అప్రమత్తం

### రాచకొండ కమిషనరేట్‌లో విస్తృత ప్రచారం, సూచనలు




ప్రజాపక్షం/మల్కాజిగిరి: సంక్రాంతి సందర్భంగా తమ ఇళ్లకు తాళాలు వేసి తమ స్వస్థలాలకు వెళ్లే వారికి చోరీలు జరుగకుండా ఉండేందుకు రాచకొండ పోలీసులు పలు సూచనల ద్వారా అప్రమ త్తం చేస్తున్నారు. దీనిలోని భాగం గా పోలీస్ కమిషనర్ పేరిట కరపత్రాలను పంచటం, ఆటోల ద్వారా బస్తీలు, కాలనీల్లో మైకులతో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఊరికి వెళ్లే సందర్భంలో విలువైన బంగారం, వెండి, నగదు వీలైనంత వరకు ఇళ్లల్లోని బీరువాల్లో పెట్టకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని, బీరువా తాళం చెవులను కనపడే విధంగా పెట్టవద్దని, ప్రధాన తలుపులకు బయట గొళ్లెం పెట్టకుండా సెంటర్ లాక్ చేయాలని, ఇంట్లో లైట్లు వేసి ఉంచాలని, పేపర్ బాయ్, పాలు పోసే వారిని తిరిగి వచ్చే వరకు మానిపించాలని సూచించారు. అదే విధం గా ఇంటి ప్రధాన ద్వారాలకు పటిష్టమైన తాళాలు వేసి తాము ఊరికి వెళ్లి తిరిగి ఎప్పుడు వస్తామన్న విషయాలపై సంబంధిత పోలీస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. వీలైనంత వరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవటం, తాము ఊరికి వెళుతున్న విషయాన్ని ఇంటి పక్క వారితో చెప్పి ప్రతి రోజూ వారితో వివరాలు తెల్సుకొంటూ ఉండాలని, అవసరమైతే డయల్ 100కు కానీ 8712662666కు కానీ వాట్సప్ ద్వారా 8712662111 ద్వారా కానీ సంప్రదించాలని కమిషన్ సుధీర్‌బాబు సూచించారు.

## దుర్గం చెరువు 'ఎఫ్‌టిఎల్' వివాదానికి

# నాలుగు నెలల్లో పరిష్కారం

### లేక్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్



ప్రజాపక్షం/హైదరాబాద్ : దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ విషయంలో వివాదాలకు ఆస్కారం లేకుండా 4 నెలల్లో శాశ్వత పరిష్కారం చూపుతామని లేక్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్, హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ వెల్లడించారు. ఎఫ్‌టిఎల్ నిర్ధారణలో సంబంధిత ప్రభుత్వ శాఖలతో పాటు ఐఐటి, బిట్స్‌పిలానీ, జెఎన్‌టియు వంటి విద్యా సంస్థల ఇంజనీర్లను కూడా దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ నిర్ధారణలో భాగస్వామ్యం చేస్తామన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్‌ఆర్‌ఎస్‌సి), సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, రెవెన్యూ, ఇరిగేషన్, జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఏ ఇలా అన్ని శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసి, సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఎన్‌ఆర్‌ఎస్‌సి శాటిలైట్ ఇమేజీలను, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేసిన తర్వాత తుది నివేదికను రూపొందిస్తామని చెప్పారు.

**బాధితుల వాదనలు రికార్డు చేసిన హైడ్రా..**

దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్‌కు సంబంధించి గతంలో హెచ్ఎండిఏ ఇచ్చిన ప్రాథమిక నోటిఫికేషన్‌పై పరిసరప్రాంతాల నివాసితుల అభ్యంతరాలను హై కోర్టు ఆదేశాల మేరకు లేక్‌ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం హైడ్రా కార్యాలయంలో స్వీకరించారు. వారి వాదనలను రికార్డు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 6కాలనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని, వారివద్ద ఉన్న సమాచారాన్ని లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్‌కు అందచేశారు. ఎఫ్‌టిఎల్‌కు సంబంధించి అభ్యంతరాలను వినిపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లకు సంబంధించి 25 ఏళ్లుగా ఉన్న సమస్యకు రంగనాథ్ పరిష్కారం చూపాలని నివాసితులు అభ్యర్థించారు. 25 ఏళ్ల కాలంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఏనాడూ తమ వాదనలు ఇలా బహిరంగంగా వినలేదని, తమను హైడ్రా ప్రధాన కార్యాలయానికి పిలిపించి, ఎఫ్‌టిఎల్ అంశంలో తమ అభ్యంతరాలను విని పరిష్కార మార్గాలు కనుక్కొంటామని రంగనాథ్ హామీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

**అవసరాలకు ఇళ్లను, స్థలాలను అమ్ముకోలేకపోతున్నాం..**

దశాబ్దాల కాలంలో ఎఫ్‌టిఎల్‌పైన ఒక్కో విభాగం ఒక్కో లెక్క చెబుతోందని, మిగతా చోట్ల చెరువులు మాయం అయితే, ఇక్కడ ఈ చెరువు ఎఫ్‌టిఎల్ పెరుగుతూ వస్తోందని స్థానికులు తెలిపారు. వాస్తవానికి 65.12 ఎకరాలు కాగా, ఇప్పుడు ఒక్కో శాఖ ఒక్కో లెక్క చెబుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాలు, కొన్ని మీడియా సంస్థలు తమను కబ్జాదారులుగా చూపెడుతున్నారని, అక్కడ ఖాళీగా ఉన్న స్థలాల్లో ఇల్లు కట్టుకోలేకపోతున్నారని, అలాగే అవసరాలకు తమ ఇంటిని అమ్ముకోలేకపోతున్నామని పలువురు వాపోయారు.

2000 సంవత్సరంలో భారీ వర్షాలకు చెరువు నిండి, చుట్టు పరిసర ప్రాంతాల్లో వరద నిలిస్తే దానిని ఎఫ్‌టిఎల్ అంటున్నారని, అప్పటి నుంచి వివాదం నెలకొందన్నారు. ఎఫ్‌టిఎల్ నిర్ధారించినప్పుడు తమ వాదనలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అందరి వాదనలను పరిగణనలోకి తీసుకుంటామని, శాస్త్రీయ పద్ధతులు పాటించి ఎఫ్‌టిఎల్ హద్దులు నిర్ధారిస్తామని రంగనాథ్ వారికి తెలిపారు.

దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొంటామన్నారు. లేక్ మేమోయార్స్, గ్రామ రికార్డుల సర్వే నెంబర్ల ఆధారంగా ఎవరూ ప్రశ్నించడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. హైడ్రా ప్రధాన కార్యాలయంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ నిర్వహించిన ప్రజాభిప్రాయ కార్యక్రమంలో వి. గోపాల కృష్ణ, ఎల్. ఊర్మిలాదేవి, బి. ప్రియతమరెడ్డి, బి. నలిని, జె.వి. చౌదరి, రవీందర్ రెడ్డి, బాషా మొహియుద్దీన్‌లతో పాటు దాదాపు వందమంది వరకు హాజరయ్యారు.



## రూ.35 లక్షలతో సిసి రోడ్డుపనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/నాగారం: మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు అన్నమయ్య కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు 35 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. మౌలిక వసతుల కల్పనకు కృషిచేసి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



ప్రజాపక్షం/నార్సింగి: ప్రజాపక్షం తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సరం రంగారెడ్డి జిల్లా క్యాలెండర్‌ను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా అనేది ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచి నిజాన్ని నిర్భయంగా ప్రచురించాలన్నారు.

**ప్రజల గొంతుకగా ప్రజాపక్షం : మణికొండ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి**

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రజల గొంతుకగా ప్రజాపక్షం దినపత్రిక పనిచేయడం అభినందనీయమని మణికొండ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రజాపక్షం దినపత్రిక 2025 ఆవిష్కరణలో పాల్గొన్న సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కార్పొరేట్ యుగంలో లాభార్జన దృక్పథంతో ఉన్న తరుణంలో ప్రతి అక్షరం ప్రజల కోసం నినాదంతో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న ప్రజాపక్షం దినపత్రిక అనతికాలంలోనే ప్రజల ఆదరాభిమానాలను చూరగొనడం జరిగిందన్నారు. భవిష్యత్తులోనూ ఇదేవిధంగా ప్రజల సమస్యలను అనునిత్యం వెలికి తీస్తూ ముందుకు సాగాలని రామకృష్ణారెడ్డి ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిజెవైఎం ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, గంగాధర్, ప్రజాపక్షం విలేకరులు పాతూరి నర్సింలు, ఇలిటం బిక్షపతి, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి సాయిబాబా



ప్రజాపక్షం/దుండిగల్ : ప్రస్తుత రోజుల్లో చాలా మంది జర్నలిస్టు సోదరులు వృత్తిపరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజే ఐజేయు) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుస్రుత్ పర్యవేక్షణలో వివేకానంద నగర్ లోని బండారు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు జరుగుతాయి. మిత్రులు దీనిని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ 2డి ఈకో రబీసీ లతోపాటు అవసరమైన మరిన్ని పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఈనెల 12వ తేదీ (ఆదివారం) ఉదయం 9 మధ్యాహ్నం 12 వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని అన్నారు.



## దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో అధికారుల సమీక్షా సమావేశం

ప్రజాపక్షం/దుండిగల్ : దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ రావు, రెవిన్యూ సెక్షన్ పైన సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆస్తి పన్ను కలెక్షన్ 100 పూర్తి చేయాలని, అండర్ అసెస్మెంట్, అన్ అసెస్మెంట్, కమర్షియల్ ప్రాపర్టీస్ గుర్తించి టాక్స్ విధించాలని, ఎరియర్స్ ఉన్న వాటిని గుర్తించి టాక్స్ కట్టే విధంగా వాళ్ళకి సలహా ఇవ్వాలని, అధికారులు తెలిపా రు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ ప్రభాకర్, బిల్ కలెక్టర్స్ పాల్గొన్నారు. ఎల్ ఆర్ఎస్ అప్లై చేసుకున్న వారందరనీ ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా గుర్తించి వాళ్ళు అప్లై చేసుకున్న స్థలాలను పరిశీలించి వాటిని జిఐఎస్ సర్వేలో తీసుకొని, మొదట కట్టిన వెయ్యి రూపాయలు మినహాయించి మిగిలిన బ్యాలెన్స్ అమౌంట్ ఎంత కట్టాలో నోటీస్ ద్వారా వాళ్ళకి చేరవేయాలని అదేవిధంగా ఇంకా కావాల్సిన రిక్వైడ్ డాక్యుమెంట్స్ నోటీసు ద్వారా చేరవేయాలని ఈ విధంగా ఎల్ఆర్ఎస్ సర్వే పూర్తి చేయాలని కమిషనర్ సత్యనారాయణ రావు మరియు టిపిఒ సంజన, మున్సిపల్ ఆఫీసు నందు వార్డ్ ఆఫీసర్లకు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి విధివిధానాలు అధికారులకు తెలిపారు.



## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

ప్రజాపక్షం/నవాబుపేట: గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం నవాబుపేట మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, 20లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఎంపిడిఓ కార్యాలయంలో నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.3,91,000/– (మూడులక్షలతొంబైఒక్కవెయ్యి రూపాయలు) విలువ గల 14 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు.

అదేవిధంగా రానున్న రోజుల్లో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, డిఈ మాధవ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ గీతా సింగ్ మండల కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, యువజన సంఘం అధ్యక్షుడు తలారి శేఖర్, గ్రామ మాజీ సర్పంచ్ పద్మా వెంకట్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు ఏంటి ఖదీర్, కందాడ నరసింహారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఇక్బాల్, లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### మైనంపల్లి జన్మదినం సందర్భంగా...

## వివాహానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/మల్కాజిగిరి:మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ మైనంపల్లి హన్మంతరావు జన్మదిన సందర్భంగా పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలు శుక్రవారం కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేత పిట్టల నాగరాజు వినాయకనగర్ ప్రాంతానికి చెందిన షాహిని బేగం వివాహ ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నిరంతరం ప్రజా సమస్యల కోసం పాటుపడే హన్మంతరావు ప్రజల మదిలో నిలిచి పోయారన్నారు. ఆర్‌కె నగర్ ప్రాంతంలోని సిసీ పోలీస్ సమీపంలో జివన్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌చే కేక్ కట్ చేయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌కు చెంది న వెంకటేష్ యాదవ్, బికె శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, లక్ష్మి కాంత్, సంతోష్, శోభన్, యాదగిరి, శ్రీధర్, రైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, సత్యమూర్తి, బ్రహ్మయ్య, సత్యనారాయణ, రామ్‌చందర్, నాగరాజు, బాలరాజు, ఆగమయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో..

## బాలల సంరక్షణపై శిక్షణా తరగతులు



ప్రజాపక్షం/చర్లపల్లి: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కుషాయిగూడ జిల్లా కోర్టులో నల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీమ్ 2024పై ఎల్ఎస్‌యూసి యూనిట్ మెంబర్లకు నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో జిల్లా బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాల గూర్చి పవర్‌పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కార్యదర్శి డి కిరణ్‌కుమార్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అర్చనరావు, రాజారెడ్డి, రాంమోహన్, సిడిపిఓ శార దా, న్యాయవాదులు మానసరెడ్డి, జ్యోతిర్మాయి, లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులలో ఉన్న..

## సృజనాత్మకతను వెలికితీయాలి

ప్రజాపక్షం/అల్వాల్ : విద్యార్థులు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తే దేశ భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ వీణ రోటే అన్నారు. యాప్రాల్ వలేరియన్ గ్రామర్ హైస్కూల్లో గణిత వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ వీణ రోటే మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు విజ్ఞానాన్ని అందించటం శుభ పరిణామమని అభినందించారు. విద్యార్థుల యొక్క సృజనాత్మకత వైఖరితో కొత్త కొత్త పరికరాలు తయారు చేసే వారి యొక్క ప్రతిభని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా ఎం.సుధారాణి, సెయింట్ మేరీ, హరికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫాదర్ జి.వినయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చెరువు పరిసరాలు కాపాడుకోవాలి

ప్రజాపక్షం/కాప్రా: చెరువు పరిసరాలు, నీటి వనరుల శుభ్రతను కాపాడుకోవటం ద్వారా దోమల బెడద తగ్గటంతో పాటు భూగర్భ జలాలు కలుషితం కాకుండా పర్యావరాన్ని కాపాడుకోగలుగుతామని జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటి కమిషనర్ జగన్ తెలిపారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా శుక్రవారం కాప్రా, చర్లపల్లి,ఎర్రకుంట, హెచ్‌ఎంటి నగర్, నాచారం ప్రాంతాల్లోని చెరువు ప్రాంతాలను జిహెచ్‌ఎంసి పారిశుద్యం, ఎంటమాలజీ విభాగాల సిబ్బంది శుభ్రతా పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఛీఫ్ మెడికల్ అధికారి పద్మజ, కాప్రా సర్కిల్ మెడికల్ అధికారి మధుసుధన్‌రావు, స్వచ్ఛ భారత్ మిషన్ విభాగానికి చెందిన డా.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు రంగోలి పోటీలు



ప్రజాపక్షం/కాప్రా:సంక్రాంతి సందర్భంగా హెచ్‌బి కాలనీ డివిజన్‌లోని తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించారు. క్లాస్మెట్స్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీ ల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, క్లబ్ ప్రతినిధులు వాసా రాఘవేందర్, రాజేష్, శిల్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌లు బహుమతులను అందచేసారు. ఆసక్తి ఉన్న రంగాల్లో పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యతో పాటు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జానకి కుమారి,శాంతబాయ్, అరుణ దేవి. సరిత, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/అల్వాల్ : వెంకటాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి నాయకులు చిత్రాల సంతోష్ సాగర్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకల్లో భాగంగా శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెంట్ కార్పొరేటర్ టిఎస్ సంజీవ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ కుమార్, శివకుమార్, నందకుమార్, మల్లేష్ యాదవ్, సురేష్, తదితరులు పాల్గొన్నా రు.



## తిరుపతి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వైకుంఠ ఏకాదశి సందర్భంగా కలియుగ ప్రత్యేక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ తెల్లవారుజామున సన్నిహితులు ,మిత్రులతో కలిసి ఉత్తర ద్వారం శ్రీవారిని దర్శించుకున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

## ఆరోగ్యమే మహాభాగ్యం

### కేరళ మోడల్ స్కూల్ ఫుడ్ ఫెస్టివల్‌లో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి

ప్రజాపక్షం/తాండూరు: ఆరోగ్యమే మహాభాగ్యమని, మంచి ఆహారంతోనే అది సాధ్యమని తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని కేరళ మాడల్ స్కూల్‌లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌ను ఆర్బిఓఎల్ ఎండి బుయ్యని సరళా రెడ్డితో కలసి తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్‌లో ఉత్సహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ చేతులతో వివిధ రకాల వంటకాలను తయారు చేసిన ఆహార ప్రదర్శలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలి సూచించారు. వీలైనంత వరకు ఎవ్వరు కూడ బయటి ఆహారాన్ని తీసుకోక పోవడం మంచిదన్నారు. స్వయంగా తయారు చేసిన ఆహారాన్నికి అధిక ప్రధాన్యతను ఇచ్చి మంచి ఆరోగ్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నీరాజబాల్‌రెడ్డి, ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు, స్కూల్ ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## 'నేడు' విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాపక్షం/చర్లపల్లి: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ బాల్‌రాజ్ తెలిపారు. చర్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీ శివసాయినగర్ కాలనీ 33/11 కెవి ఫీడర్‌ను 12 గంటల నుండి 1 గంట వరకు నిలిపివేయడంతో వాసవిశివనగర్, శుభోదయ కాలనీ, వైష్ణవి ఎన్‌క్లేవ్, గణేష్ నగర్, మారుతీ ఎన్‌క్లేవ్, విస్టా హోమ్స్, సాయి నగర్, నాగార్జున నగర్ కాలనీ రోడ్ నంబర్ 1,2 ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# మహానగరి

## ప్రజల దాహన్ని తీర్చడానికి కృషి



**ప్రజాపక్షం/యాచారం :** ప్రజల దాహన్ని తీర్చడానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ యాచారం మండల ప్రధాకార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని మల్ గ్రామంలో వాటర్ ట్యాంక్‌కు తన సొంత డబ్బులతో మరమ్మత్తులు చేయించారు. గ్రామాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో నిమ్మ రాజు అంజయ్య, ఐతగోని సత్యనారాయణ, చౌదర్‌పల్లి శేఖర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమిస్తానని ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ టీచర్ ఎంఎల్‌సి బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య తెలిపారు. హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 10ఏళ్ళలో బిఆర్ఎస్, గడిచిన ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం టీచర్ల సమస్యలను పట్టించుకోవడం లేదని, వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తానన్నారు. 1994 వ సంవత్సరం నుంచి విద్యాసంస్థలు నడుపుతున్నాను. 6వేల మంది టీచర్లు మా విద్యాసంస్థల్లో పని చేస్తున్నారని, ప్రభుత్వ టీచర్లకు, ప్రైవేట్ టీచర్లకు ఒకే సమస్యలుంటాయని, వాటిని సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

## మార్చి 23 నుంచి ఐఎఫ్‌ఎఫ్‌టి నిర్వహణ



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** దేశవ్యాప్తంగా ఔత్సాహిక సినీ కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా మార్చి 23 నుంచి 26 వరకు హైదరాబాద్ రవీంద్రభారతిలో 'ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ తెలంగాణ (ఐఎఫ్ఎఫ్‌టి)' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ తెలిపింది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు దిలీప్‌కుమార్, కార్యదర్శి రామచంద్రరెడ్డి, ఫౌండర్ సభ్యులు బొంగు ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ జాదవ్‌లు ఫెస్టివల్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ షార్ట్‌ఫిలింలు, ఫీచర్ ఫిలిమ్స్, డాక్యుమెంటరీ, యాడ్ ఫిలిం, మ్యూజిక్ వీడియో, యానిమేషన్ ఫిలిమ్స్‌ల్లో విభాగాల వారీగా ఎంపిక చేసి, ఐఐఎఫ్‌టి అవార్డులు అందజేస్తామని వివరించారు. కళాకారులకు ఇది మంచి వేదిక అని, ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

## యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** విద్యా, ఉద్యోగ, రాజకీయరంగాల్లో వాటా కోసం బిసిలంతా ఐక్యఉద్యమాలు చేయాలని బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం కెపిహెచ్‌బి 7ఫేస్, 4ఫేస్ కాలనీ అఖిల భారత యాదవ మహాసభ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.నాగరాజు యాదవ్, సభ్యులు ఏ. వెంకటేశ్వర్లు, టి వెంకటయ్య యాదవ్, డి రవి శంకర్ యాదవ్, బి గిరి యాదవ్, ఎస్ వి రమణ యాదవ్, ఏ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిష్యుడు శివప్రసాద్ శర్మకు డాక్టరేట్



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** జ్యోతిష్యశాస్త్రం అంటే మూఢనమ్మకం కాదని, మన తలరాతలు మార్చే విద్య అని సమాజానికి తెలియజేసేలా మరింత కృషి చేస్తానని ప్రముఖ జ్యోతిష్యులు ఎం.శివప్రసాద్ వర్మ పేర్కొన్నారు. ఐదేండ్ల నుంచి మాట్లాడితే వచ్చే శబ్దాన్ని గణితం చేసి జాతకం చెప్పడంలో ప్రావీణ్యం సంపాదించిన తనకు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు గుర్తించి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం చాలా ఆనందదాయకమన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష



**ప్రజాపక్షం/రాజేంద్ర నగర్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలపై హిమాయత్‌సాగర్‌లోని ప్రధాన కార్యలయంలో బిజెఎంసీ అధికారులతో కమిషనర్ శరత్‌చంద్ర, మేనేజర్ మంజులత, డిప్యూటీ ఇంజనీర్ జి.యాదయ్యతో కలిసి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫార్మాలో భూములు కోల్పోయిన రైతులకు త్వరలో ప్లాట్ల పంపిణీ



**ప్రజాపక్షం /యాచారం :** మండల పరిధిలోని మేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి,కుర్మిద్ద గ్రామాల్లో ఫార్మాసిటి నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు త్వరలోనే ప్లాట్లు పంపిణీ చేస్తున్నామని యాచారం తహసీల్దారు అయ్యప్ప తెలిపారు. శుక్రవారం అయా గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నోటీసు బోర్డులో అబ్దిదారుల లిస్టును అతికించినట్లు తెలిపారు. అర్హులైన రైతులు నోటీస్ బోర్డులో తమ పేర్లను చూసుకోవాలన్నారు. అభ్యంతరాలున్నచో సంబంధిత మండల కార్యాలయం, అర్డిఒ కార్యాలయంలో దరాఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గుప్తా



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా మలిపెద్ది శ్రీనివాస్ గుప్తాను ఎన్నుకున్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో షాద్‌నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్ష కోసం ఎం.శ్రీనివాస్ నామినేషన్ వేశారు. కానీ అధ్యక్ష పదవి కోసం ఎవరు నామినేషన్ దాఖలు చేయకపోవడంతో మలిపెద్ది శ్రీనివాస్ గుప్తాను ఎన్నికల నిర్వాహణ అధికారులు శరత్ చంద్రబాబు, సరాపు జగదీశ్వర్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటికే మలిపెద్ది శ్రీనివాస్ గుప్తా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వాసవి క్లబ్‌లో ఉంటూ ప్రజలకు సేవలు చేశారని గుర్తు చేశారు. గత 15ఏళ్ళుగా పట్టణ ప్రజలకు వివిధ రూపాల్లో సేవలు అంధించడంతోపాటు ప్రజల మన్ననలు పొందారు. ముున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆర్య వైశ్య సంఘం సభ్యులతోపాటు పట్టణ ప్రముఖులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# మరోసారి కుంగిన గోషామహల్ నాలా



నాలాలో పడ్డ క్రషర్ లారీ

అర్ధరాత్రి సమయంలో ఘటన

ప్రాణాలతో బయటపడ్డ లారీ డ్రైవర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని గోషామహల్‌లో ప్లైవుడ్ దుకాణాల ముందు చాక్నావాడి నాలా శ్లాబ్ మరోసారి కుంగింది. దీంతో నాలాపై ఉన్న క్రషర్ లారీ అందులో కూరుకుపోయింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. గతంలో కుంగిన నాలాను ఒకవైపు పునరుద్ధరిస్తుండగా మరోవైపు నాలా పైకప్పు కుంగింది. ఈ ప్రమాదం శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. నగరంలోని గోషామహల్‌లో చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురైంది. దారుసలామ్ రోడ్డు నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డులో ప్లైవుడ్ దుకాణాల ముందు నాలా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సమయంలో నాలాపై ఉన్న క్రషర్ లారీ అందులో పడిపోయింది. దాదాపు పది అడుగుల లోతులో క్రషర్ లారీ దిగబడిపోయింది. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికీ చాక్నావాడి నాలా మూడోవసారి కుంగుబాటుకు గురైంది. కాగా గత ఏడాది అక్టోబర్‌లో చాక్నావాడికి వెళ్లే మార్గంలో భారీగా రోడ్డు కుంగింది. ఎవరూ లేకపోవడం తో ప్రమాదం తప్పింది. అంతకు ముందు 2022లో కూడా ఇదే ప్రాంతంలో నాలా కుంగింది. భారీ శబ్దంతో నాలా కుంగడంతో భూకంపం వచ్చిందేమో అని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో పదుల సంఖ్యలో వాహనాలు అందులో పడిపోయాయి. అలాగే సంత జరుగుతుండటంతో కూరగాయల తోపుడుబండ్లు కూడా గుంతలో పడిపోయాయి. అతిపురాతనమైన నాలా కావడంతో కుంగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. నాలా మొత్తాన్ని పునరుద్దరించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇలా వరుసగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. అంతే కాకుండా ప్రతీ సారి నాలా కుంగడంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందంటున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, కానీ ఇలా జరిగి ఎవరైనా ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నించారు. ఈ నాలా కుంగడం కారణంగా నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తక్షణమే అధికారులు స్పందించి నాలా పునరుద్దరణ పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. తమ సమస్యను పరిష్కరించకపోతే ఈ నాలా విషయంపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరించారు.



# రోడ్డు ప్రమాదాలు నియంత్రించండి

ట్రాఫిక్ డిసిపి ఎల్‌టి నాయక్




**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు కృషి చేయాలని ట్రాఫిక్ డిసిపి ఎల్‌టి నాయక్ సూచించారు. శుక్రవారం పట్టణంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు, ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌టి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను దృష్టిలో పెట్టుకొని వాహనదారులు డ్రైవింగ్ చేసేందుకు కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని నియంత్రించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. జాతీయ రహదారుల్లో అనేక ప్రమాదాలు చోటు చేసుకొని ప్రాణాలో కొల్పోతున్నారని, వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను సిసి కెమెరాల ద్వారా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వాహన దారులు విధిగా సీట్ బెల్టు, హెల్మెంట్ ధరించడంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్‌లు తీసుకోవాలని , ప్రమాదకరమైన మలుపుల వద్ద, స్కూల్ జోన్‌లు, రోడ్డు పనులు జరుగుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాణ నష్టం నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు ప్రజలందరు సహాకరించాలని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అంబులెన్స్‌కు రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు వైద్య సేవలకు సహాకరించాలని సూచించారు. ప్రమాదాల నివారణపై డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది 450రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి నాగభూషణం, ఇన్స్‌పెక్టర్ గురువయ్య, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్, ఎంవిఐ వాసుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ రైతులకు హైకోర్టులో ఊరట



**ప్రజాపక్షం/యాచారం :** ఫార్మాసిటి లో భూములివ్వని రైతులకు హైకోర్టు బాసటగా నిలిచిందని పర్యావరణ వెత్త కువుల సరస్వతి అన్నారు. శక్రవారం అమే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫార్మాసిటి కోసం రైతుల నుండి బలవంతగా భూములు తీసుకోవద్దని ఇప్పటికే హైకోర్టు ఉత్తర్వ్యులు జరిచేసిందని అన్నారు. ఇటివల ఫార్మాసిటి వస్తే ఎలాంటి ఇబ్బందులు వస్తాయని దానివల్ల రైతులు, ప్రజలు ఏ విధంగా నష్టపోతారనే విషయాలను ప్లేక్సీల ద్వారా ఫార్మాసిటి గ్రామాలైన కుర్మిద్ద, మర్లకుంట తండా, తాడిపర్తి గ్రామంల్లో ర్యాలిలు నిర్వహించి నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే ఈ నేపధ్యం హైద్రాబాద్ గ్రీన్ ఫార్మాసిటి పోలీసులు రైతులను అరేస్టు చేసి పర్మిషన్ తీసుకోని ర్యాలీలు చేయాలని ఇబ్రహింపట్నం ఎసిపి రాజు ఇచ్చిన అర్డర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు గ్రామాల్లో రైతులు శాంతి యుతంగా ర్యాలీలు అందోళనలు చేసుకోవచ్చునని కోర్టు తెలిపింది.రైతులను అణచి వేయాలని , కేసులు పెడుతామని చూస్తే సహించేదిలేదని హెచ్చరించారు. రైతుల పక్షాన తీర్పు రావడం ఎంతో హర్షించ దగ్గ విషయమని అన్నారు.హైకోర్టుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేఖ ఉద్యమ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

శంషాబాద్ డిసిపి రాజేష్



**ప్రజాపక్షం/కొత్తూరు:** దర్గా ఉర్సు ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు శంషాబాద్ డిసిపి రాజేష్ తెలిపారు. శుక్రవారం కొత్తూరు మండల పరిధిలోని జహంగీర్ ఫీర్ దర్గాలో నిర్వహించనున్న ఉర్సు ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ సందర్భంగా శంషాబాద్ డిసిపి రాజేష్ మాట్లాడుతూ దర్గా ఉర్సు ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు భారీ పటిష్ట భద్రతను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బందికి ప్రజలందరు సహాకరించాలని పేర్కొన్నారు. అదే విధంగా గతంలో చోటు చేసుకున్న సంఘటనలపై ఆరా తీశారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో దర్గా ఉర్సు ఉత్సవాలు కొనసాగే విధంగా భక్తులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తూరు సిఐ నర్సింహ్మారావు, ఎస్ఐలు శ్రీనివాస్, మురళీగౌడ్‌లతోపాటు సిబ్బంది ఉన్నారు.

## అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం



**ప్రజాపక్షం/నార్సింగి:** మణికొండ పాలకవర్గం జనవరి 26తో ముగియనుండడంతో చివరి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కస్తూరి మహేందర్ అధ్యక్షతన కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కస్తూరి మహేందర్ మాట్లాడుతూ సిసి రోడ్ల , బిటి రోడ్లు, పెండింగ్‌లో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్స్, ఎలక్ట్రికల్ వర్క్స్, శ్మశాన వాటిక లకు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు, స్టోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణాల కొరకు ఇతర మరమ్మత్తులకు కొరకు కౌన్సిల్ రూ.43 కోట్ల 71 లక్షల పనులకు ఆమోదం తెలిపినట్టు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి , కౌన్సిలర్స్ రామకృష్ణారెడ్డి , పద్మారావు, మీనా ముత్యాలు, కావ్య, శ్వేత, మేనేజర్ శ్రీధర్ , డిఇ సాయి శివ,ఏఈ సంజయ్ కుమార్ , కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కూలీ ఏడుగురికి తీవ్రగాయాలు





బండ్లగూడ జాగీర్‌లో ఘటన

గాయపడిని వారికి రూ.10లక్షల నష్ట పరిహారం

చెల్లించాలి : సిపిఐ డిమాండ్

**ప్రజాపక్షం/రాజేంద్ర నగర్ :** నిర్మాణంలో ఉన్న ఓ భవనం సెంట్రింగ్ కూలీ ఏడుగురికి తీవ్ర గాయాలైయ్యాయి. ఈఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండ్లగూడ చౌరస్తా సమీపంలోని విజ్ఞాన్ కళశాల ప్రక్కనే నిర్మాణంలో ఉన్న ఓ నాల్గు అంతస్తుల భవనం వద్ద చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... కిస్మత్‌పూర్ మాజీ సర్పంచ్‌కు చెందిన భవనాన్ని ఓ బిల్డర్ ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలతో సెంట్రింగ్ పనులను చేయిస్తున్నాడు. కార్మికులు పని చేస్తుండగానే ఒక్కసారిగా నాలుగు అంతస్తుల సెంట్రింగ్ శ్లాబ్ కూలింది. తోటి కార్మికులు, స్థానికులు సెంట్రింగ్ డబ్బాల కింది చిక్కుకున్న ఏడుగురి కార్మికులను అతి కష్టం మీద బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఓ అసుపత్రికి తరలించారు. బిల్డింగ్ యాజమానులు, బిల్డర్ నిర్లక్ష్యంతోనే ఈఘటన చోటు చేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### గాయపడిన కార్మికులను ఆదుకోవాలి

స్లాబ్ కూలి ఏడుగులు కార్మికులు తీవ్రంగా గాయాల పాలైయ్యారని, వారికి తక్షణమే యాజమాన్యం రూ.10లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య డిమాండ్ చేశారు. సిపిఐ, ఎఐటియుసీ నాయకుల బృందం ఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా పుస్తకాల నర్సింగ్‌రావు, ఓరుగంటి యాదయ్యలు మాట్లాడుతూ ఏలాంటి సెఫ్టీ పరికరాలు లేకుండా, ఇంజనీరింగ్ వ్యవస్థ లేకపోవటంతోనే ఈఘటన చోటు చేసుకుందని ఇందుకు కారణమైన భవన యాజమాన్యం, బిల్డర్‌పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజేంద్ర నగర్ పోలీసులు ఈ ఘటనకు కారణమైన యాజమాన్యంపై కేసు నమోదు చేయకుండా కేవలం సూపర్‌వైజర్‌పైనే కేసు నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో సిపిఐ నాయకులు బాబురావు, సత్తయ్య, డి.శ్రీనివాస్ ఉన్నారు.

### యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి : ఎఐటియుసి డిమాండ్

రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ సంఘం, జిల్లా ఎఐటియుసి నాయకులు బృందం సంఘటన స్థలాన్ని ఎఐటియుసీ జిల్లా అధ్యక్షులు కె,రామస్వామి, వర్కింగ్ ప్రసిడెంట్ సామిడి శేఖర్‌రెడ్డి, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, జిల్లా కార్యదర్శులు ఎస్.మల్లేష్, నాయకులు కె. చందు యాదవ్‌లు సందర్శించారు. ఘటన స్థలాన్ని సందర్శించేందుకు వస్తున్న నాయకులను యాజమాన్యం అడ్డుకోవడం దుర్మార్గమని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యంపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగి ఏడుగురు కార్మికులు గాయాలపాలైతే భవన నిర్మాణ యాజమాన్యం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయపోవటం, గాయపడిన ఏడుగురిలో నలుగురు కార్మికులను రాత్రికి రాత్రే సొంత రాష్ట్రాలకు తరలించటం వెనకాల మర్మం ఏమిటని ఆయన నిలదీశారు. అనంతరం గాయపడిన ముగ్గురు కార్మికులను ఎఐటియుసి నాయకులు పరామర్శించారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ముకోట్టి ఏకాదశి పర్వదినం సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం తెల్లవారు జామున షాద్‌నగర్ మున్సిపాలిటిలోని జానంపేట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చెన్నయ్య, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరి బస్వం, తుపాకుల శేఖర్, నెహ్రునాయక్, రాయికల్ శ్రీనివాస్, మాదవులు, అంజి యాదవ్, బచ్చలి నరేష్, మాణిక్యం, లింగారెడ్డిగూడ అశోక్, నందిగామ శేఖర్, కిట్టులు పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, వై.అంజయ్య యాదవ్‌లతోపాటు పోలీస్ ఉన్నతాధికారులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎసిపి రంగస్వామి, పట్టణ సిఐ విజయ్‌కుమార్, నందిగామ సిఐ ప్రసాద్‌లతోపాటు పోలీస్ అధికారులు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు.

### శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**తలకొండపల్లి:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం తిరుమల తిరుపతి శ్రీవారిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు.ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కల్వకుర్తి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని శ్రీవారిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి,కుమారుడు కృష్ణవంశీధర్ రెడ్డిలు ఉన్నారు.





## క్రీడ

# తొలి వన్డేలో భారత్ ఘన విజయం!



## చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన.. ఆల్‌టైమ్ రికార్డ్!

భారత మహిళ జట్టు ఓపెనర్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 4 వేల పరుగుల మైలు రాయి అందుకున్న తొలి భారత ప్లేయర్‌గా చరిత్ర కెక్కింది. సొంతగడ్డపై ఐర్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా శుక్రవారం జరిగిన తొలి వన్డేలో స్మృతి మంధాన ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌ను ఓడించింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్ 10 తో ఆధిక్యంలో నిలిచింది. ఈ సిరీస్ నుంచి రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు విశ్రాంతి ఇవ్వడంతో స్మృతి మంధాన తాత్కలిక సారథిగా వ్యవహరిస్తోంది.

**ప్రతీకా విధ్వంసం..**

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగులు చేసింది. ఆ జట్టు కెప్టెన్ గబీ లూయిస్(129 బంతుల్లో 15 ఫోర్లతో 92) తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకుంది. లీహ్ పాల్(73 బంతుల్లో 7 ఫోర్లతో 59) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో ప్రియా మిశ్రా(2/56) రెండు వికెట్లు తీయగా.. టిటస్ సధు, సయలి, దీప్తి శర్మ తలో వికెట్ తీసారు.

అనంతరం భారత మహిళల జట్టు 34.3 ఓవర్ల లోనే 4 వికెట్లకు 241 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఓపెనర్ ప్రతీకా రావల్(96 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 83), తేజల్ హసబ్నిస్(46 బంతుల్లో 9 ఫోర్లతో 53 నాటౌట్) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ స్మృతి మంధాన(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 41) శుభారంభం అందించింది. ఐర్లాండ బౌలర్లలో అర్లెనే కెల్లీ ఓ వికెట్ తీయగా.. మాగ్యూరీ మూడు వికెట్లు పడగొట్టింది. ఇరు జట్ల మధ్య రెండో వన్డే ఆదివారం జరగనుంది.

**మిథాలీ రాజ్ తర్వాత..**

ఈ మ్యాచ్‌లో దూకుడుగా ఆడిన స్మృతి మంధాన తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించింది. ఈ క్రమంలోనే వన్డే క్రికెట్‌లో 4 వేల పరుగులు పూర్తి చేసుకుంది. అంతర్జాతీయ మహిళా క్రికెట్‌లో ఈ ఫీట్ సాధించిన 15వ ప్లేయర్‌గా, రెండో భారత క్రీడాకారిణిగా మంధాన నిలిచింది. స్మృతి మంధాన కంటే ముందు భారత్ తరపున మిథాలీ రాజ్ ఈ ఫీట్ సాధించింది. 95 ఇన్నింగ్స్‌ల్లోనే మంధాన ఈ ఫీట్ సాధించడం విశేషం. ఓవరాల్‌గా అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన మూడో ప్లేయర్‌గా.. తొలి భారత బ్యాటర్‌గా చరిత్రకెక్కింది.

మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ప్లేయర్ బెలిండా క్లార్క్ 86 ఇన్నింగ్స్‌ల్లోనే 4 వేల పరుగులు అందుకొని ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆమె తర్వాత మెగ్ లాన్నింగ్(87 ఇన్నింగ్స్‌లు), స్మృతి మంధాన (95), లారా వోల్వార్డ్(96), కరేన్ రోల్టన్(103), సుజీ బీట్స్(105), స్టెఫనీ ట్టైఫనీ, తమ్‌సిన్ బ్యూమౌంట్(110), మిథాలీ రాజ్ (112), డెబ్బీ హాక్‌లీ(112) కొనసాగుతున్నారు.

## ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడే భారత జట్టు



తీవ్ర బాధను మిగిల్చిన బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ పరాభవం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న టీమిండియా మరో సవాల్‌కు సిద్ధమైంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌తో పాటు మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ముందుగా ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్ జనవరి 22 నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 6 నుంచి మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బరిలోకి దిగనుంది. ఈ మూడు వన్డేల సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీకీ మరో రెండు రోజుల్లో సెలెక్టర్లు జట్టును ప్రకటించే అవకాశముంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడిన జట్టునే దాదాపుగా ఛాంపియన్స్ ట్రోఫీకి కొనసాగించే అవకాశం ఉంది. అయితే ఈ టోర్నీలో ఎవరిని ఆడించాలి? ఎవరిని పక్కనపెట్టాలనేది సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శల పాలవుతున్న సారథి రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిని కొనసాగించాలా.. కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలా? వన్డే వరల్ కప్ తర్వాత జట్టుకు దూరమైన షమీ పూర్తి ఫిట్‌నెస్ అందుకున్నాడా? కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో వికెట్ కీపర్‌గా ఎవరికి అవకాశం దక్కనుంది? సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తుది జట్టులో ఉంటాడా? అనేవి మిలియన్ డాలర్ల ప్రశ్నలుగా మారాయి.

**రోకోకు ఆఖరి ఛాన్స్!**

టీ20 ప్రపంచకప్ 2024 విజయం తర్వాత పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆఖరి ఛాన్స్‌గా ఛాంపియన్స్ ట్రోఫీలో కొనసాగించే అవకాశం ఉంది. వన్డే ఫార్మాట్‌లో వారికి ఉన్న రికార్డులు, అనుభవం దృష్ట్యా ఇద్దరిపై ఎలాంటి చర్యలు ఉండవని, ఛాంపియన్స్ ట్రోఫీలో కొనసాగుతారని ఇప్పటికే బోర్డు వర్గాలు తెలిపాయి. రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగనుండగా.. అతనికి జతగా జైస్వాల్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉంది.

**షమీ రీఎంట్రీ..**

ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్న స్టార్ పేసర్ షమీ.. ఈ వన్డే సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న షమీ ఫిట్‌నెస్‌ను దగ్గర్నుంచి సమీక్షిస్తున్న బిసిసిఐ మెడికల్ టీమ్.. షమీకి క్లీన్‌చిట్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే షమీ భారత జట్టులోకి రానున్నాడు.

**తెలుగోడికి ఛాన్స్**

ఆసీస్ పర్యటనలో అదరగొట్టిన తెలుగు తేజం నితీశ్‌కుమార్‌రెడ్డికి కూడా వన్డే సిరీస్‌లో చోటు దక్కే ఛాన్స్ ఉంది. సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ల కోటాలో హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా అతని తీసుకోవచ్చు. జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్ నుంచి రెస్ట్ ఇవ్వనున్నారు. సిరాజ్, ప్రసిధ్ కృష్ణలను కొనసాగించే అవకాశం ఉంది.

## రీల్

## 'డాకు మహారాజ్' రిలీజ్ ట్రైలర్..




గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన లేటెస్ట్ మూవీ 'డాకు మహారాజ్' ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలను క్రియేట్ చేసింది. దర్శకుడు బాబీ కొల్లి డైరెక్ట్ చేసిన ఈ సినిమా ప్యూర్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు ఇక ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్, ట్రైలర్లకు సాలిడ రెస్పాన్స్ దక్కింది. మరో రెండు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతున్న ఈ సినిమా నుంచి రిలీజ్ ట్రైలర్‌ను తాజాగా రివీల్ చేశారు. గతంలో రిలీజ్ అయిన థియేట్రికల్ ట్రైలర్‌లో బాలయ్య నుంచి డైలాగ్స్ లేకపోవడంతో అభిమానులు నిరాశ చెందారు. వారికి అదిరిపోయే ట్రీట్ అందిస్తూ ఈ రిలీజ్ ట్రైలర్‌ను కట్ చేశారు మేకర్స్. బాలయ్య చెబుతున్న ఒక్కో డైలాగ్ అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. ఇక ఆయన చేయబోయే విధ్వంసం ఏ రేంజ్‌లో ఉండబోతుందో మనకు ఈ ట్రైలర్ కట్‌లో చూపెట్టారు.

మొత్తానికి బాలయ్య 'డాకు మహారాజ్' రిలీజ్ ట్రైలర్‌తో ఒక్కసారిగా ఈ మూవీపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఇక ఈ సినిమాలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి, ఊర్వశి రౌతేలా, బాబీ డియోల్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## అప్పుడు చిట్టిబాబు.. ఇప్పుడు అప్పన్న



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన లేటెస్ట్ అవైటెడ్ సినిమానే గేమ్ ఛేంజర్. ఇండియన్ జేమ్స్ కేమరూన్ శంకర్ తెరకెక్కించిన ఈ అవైటెడ్ మాస్ అండ్ ఎమోషనల్ పొలిటికల్ డ్రామా మంచి టాక్‌ని సంతరించుకుంది. అయితే ఈ సినిమా విషయంలో మేకర్స్ సహా ఈ సినిమా యూఎస్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి వెళ్లిన సుకుమార్ చెప్పిన మాట అక్షర సత్యం అని చెప్పి తీరాలి. రామ్ చరణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్‌లో సుకుమార్ తెరకెక్కించిన రంగస్థలం కూడా ఒకటి. అయితే అందులో రామ్ చరణ్ చేసిన చిట్టిబాబు పాత్ర ఆ సినిమాకే ప్రధాన బలంగా నిలిచింది. అయితే ఆ సమయంలో రామ్ చరణ్‌కి తప్పకుండా జాతీయ అవార్డు వస్తుంది అని మొత్తం అందరితో పాటుగా సుకుమార్ కూడా అనుకున్నాను అని తెలిపారు. కానీ అప్పుడు మిస్ అయ్యిన అవార్డు గేమ్ ఛేంజర్‌లో చరణ్ పెర్ఫామెన్స్ చూసిన తర్వాత డెఫినెట్‌గా వస్తుందని బల్లగుద్ది చెప్పినట్టు తెలిపారు. మరి సీన్ కట్ చేస్తే ఇపుడు గేమ్ ఛేంజర్ చూసిన వారి నోట ఇదే మాట వినిపిస్తుంది. అప్పుడు రంగస్థలంలో చిట్టిబాబు ఇప్పుడు గేమ్ ఛేంజర్‌లో అప్పన్న పాత్రకి అంతే ప్రశంసలు వస్తున్నాయి. నటుడుగా రామ్ చరణ్ చేసిన ఈ సినిమాతో మరో మెట్టు ఎక్కాడనే మాటలు కూడా వినిపిస్తున్నాయి. అప్పట్లో రామ్ చరణ్ నుంచి ఆ రేంజ్ పెర్ఫామెన్స్‌ని అందరూ ఎలాగైతే ఊహించలేదో ఇపుడు అప్పన్న విషయంలో కూడా అదే జరిగింది అని చెప్పి తీరాలి. ఇలా నటుడిగా మాత్రం రామ్ చరణ్ ఇపుడు అన్ ప్రిడిక్టబుల్ అని చెప్పాల్సిందే.



## గ్యాప్ తీసుకోలేదు.. వచ్చింది

– నిధి అగర్వాల్

'హరిహర వీరమల్లు', 'ది రాజాసాబ్'తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనున్నారు నటి నిధి అగర్వాల్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. 2022లో విడుదలైన 'హీరో' తర్వాత దాదాపు మూడేళ్లపాటు గ్యాప్ రావడంపై స్పందించారు. తాను కావాలని ఆ గ్యాప్ తీసుకోలేదని.. కొన్ని కారణాల వల్ల వచ్చిందని చెప్పారు. ఈ ఏడాది రానున్న రెండు సినిమాలపై తాను పూర్తి నమ్మకంతో ఉన్నట్లు తెలిపారు.

''మొదటి లాక్‌డౌన్‌కు ముందే 'హరిహర వీరమల్లు' ప్రాజెక్ట్ కోసం సంతకం చేశా. ఆ సమయంలో కెరీర్ పరంగా ఎలాంటి గ్యాప్ లేదు. కొంతకాలానికి లాక్‌డౌన్ వచ్చింది. ఆ తర్వాత షూట్ మొదలు పెట్టి కొన్ని సన్నివేశాలు చిత్రీకరించాం. రెండోసారి కరోనా కారణంగా షూట్ నిలిపివేశాం. చిత్రీకరణ సమయంలో దాదాపు మూడున్నర సంవత్సరాలు గడిచి పోయింది. వేరే చిత్రాలకు సంతకం చేయొద్దని టీమ్ నాతో కాంట్రాక్ట్ కుదుర్చుకుంది. 'ది రాజాసాబ్'లో అవకాశం వచ్చినప్పుడు 'హరి హర వీరమల్లు' టీమ్‌ను సంప్రదించా. అందులో భాగం కావాలనుకుంటున్నానని చెప్పా. వాళ్లు దానికి అంగీకరించారు. అలా, రెండు ప్రాజెక్ట్‌లలో భాగం అయ్యా. ఈ రెండింటిపై పూర్తి నమ్మకంతో ఉన్నా'' అని నిధి అగర్వాల్ తెలిపారు. కెరీర్ గురించి ఆలోచించి తాను కొన్నిసార్లు బాధపడ్డానని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతోనే తాను బ్రాండ్ ప్రమోషన్స్ చేస్తున్నానని తెలిపారు. ''చిన్నతనం నుంచి నేను సన్నగానే ఉండేదాన్ని. చుట్టూ ఉన్న వాళ్లు లావుగా మారాలని సలహా ఇచ్చేవారు. కరోనా సమయంలో పలు కారణాల వల్ల కాస్త బొద్దుగా అయ్యా. దానిని చూసి నువ్వెందుకు ఇలా అయ్యావు? అని వాళ్లే కామెంట్ చేశారు'' అని ఆమె చెప్పారు.

# బిసిలకు 42 శాతం 'స్థానిక' రిజర్వేషన్లు చెందాల్సిందే

అప్పటివరకు పోరాటం ఆగదు

వందశాతం సమగ్ర బిసికుల గణన జరపాలి

రాష్ట్ర ప్రభుత్వానికి బిసి మేధావుల డిమాండ్

రిజర్వేషన్ల ప్రతిపాదిత చట్టంపై జస్టిస్ ఈశ్వరయ్య ప్రజెంటేషన్



**ప్రజాపక్షం/ ఖైరతాబాద్(హైదరాబాద్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు పోరాటం ఆగదని బిసి మేధావులు, విద్యార్థి, యువజన, రాజకీయ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వందశాతం సమగ్ర బిసి కులగణన జరిపి తీరాల్సిందేనని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు ఎబిసిడి వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టి, చట్టం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్లపై సామాజికవేత్తలు, న్యాయ నిపుణులు, అఖిలపక్ష పార్టీలతో సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో 'తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన నిర్వహణ– జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్ల పెంపు'పై అఖిల భారత బిసి ఫెడరేషన్ (ఎబిసిఎఫ్), బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసి మేధావుల సమాలోచన సమావేశం జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీ య బిసి కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు ప్రతిపాదిత చట్టంపై పవర్ పాయింట్ ఆఫ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తమిళనాడు తరహాలో 69శాతం రిజర్వేషన్లు దేశమంతటా అమలయ్యేతే బాగుంటుందన్నారు. ప్రజేంటేషన్ సిఎం రేవంత్‌రెడ్డికి చేరేలా కృషిచేయాలని కోరారు. మాజీ ఎంఎల్‌ఎ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాన్ని శంకించాల్సిన అవసరం లేదన్నారు. కులగణన అంశం తెచ్చిందే కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ అని, బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదన్నారు. ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహారాజు మాట్లాడుతూ అగ్గిలాంటి బిసిల రాజకీయ సెగ తగిలినప్పుడు రిజర్వేషన్ల అమలు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. గీత పనివారల కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ మాట్లాడుతూ బిసిల 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం జరిగే ఉద్యమానికి బిఆర్ఎస్ మద్దతిస్తుందని పేర్కొన్నారు. బిసి సంఘం మహిళా నేత మణిమంజరి మాట్లాడుతూ బిసిలు ఐక్యమై రాజకీయ పార్టీ పెట్టాలని, తద్వారా దక్కాల్సిన న్యాయమైన హక్కులను సాధించుకోవచ్చని చెప్పారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షోపన్యం ఇస్తూ బిసిలకు అన్యాయం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒకవైపు న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు బిసి ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎంఎల్‌సి బండ ప్రకాశ్ ముదిరాజ్, బిసి సంఘం మహిళా నేత మణి మంజరి, సంఘం నేతలు కుల్కచర్ల శ్రీనివాస్, బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రమ్‌గౌడ్, బండి సాయన్న, పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# పండుగకు సొంతూళ్లకు తరలుతున్న జనం

ప్రయాణికులతో కిక్కిరిసిన రైల్వే, బస్ స్టేషన్లు





**ప్రజాపక్షం / హైదరాబాద్ :** సంక్రాంతి పండుగకు నగరవాసులు సొంతూళ్లకు బాట పట్టారు. వరస సెలవుల నేపథ్యంలో పండుగకు మూడు రోజుల ముందే క్యూకట్టారు. దీంతో రైల్వే స్టేషన్లు, బస్‌స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. నేడు రెండవ శనివారం కావడం, ఆదివారం సెలవు దినంతో పాటు సోమవారం బోగి, మంగళవారం సంక్రాంతి పండుగ కావడంతో శుక్రవారమే భారీగా సొంతూళ్లకు బయలు దేరి వెళ్లారు . దీంతో సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి టెర్మనల్ ప్రయాణికులతో కిక్కిరిసి పోయ్యాయి. అదేవిధంగా జెబిఎస్, ఎంజిబిఎస్, ఉప్పల్ ఎక్స్ రోడ్డు, దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బినగర్ తదితర ప్రాంతాల్లో బస్‌స్టేషన్లు, బస్‌స్టాండ్‌లో బిజీబిజీగా మారాయి. ఒక్కే రోజు ప్రయాణికులు పోటెత్తడంతో రైళ్లు, బస్సుల్లో సీట్లు దొరకక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లలకు తోడు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ 6వేలకు పైగా ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపినప్పటికీ సీట్లు కోసం ప్రయాణికులు ఇబ్బందులు తప్పలేదు. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్ ప్రయాణికులను అందిన కడానికి దోచుకున్నాయి. సాధారణ సమయంలో రూ. 1100 నుంచి రూ.1300 మధ్య ఉంటే బస్సు టికెట్ల ధరను 3 వేల నుంచి 5 వేలకు పెంచేశారు. అయినా పండుగకు సొంతూళ్లకు వెళ్లడం తప్పకపోవడంతో చేసేది లేక ఊళ్లకు ప్రయణమై వెళ్లారు.

## జామా మసీదు 'ప్రైవేట్ బావి'పై చర్యలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థనలో సంభల్ జిల్లా పరిపాలనా నగరంలోని పాతదేవాలయాలు, బావులను పునరుద్ధరించడానికి ఉద్దేశపూర్వక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నదని, నివేదికలతో దాదాపు 32బావులు పునరుద్ధరించబడ్డాయని, 19బావులను ప్రజల వినియోగం, ప్రార్థనల కోసం గుర్తించినట్లు తెలిపారు. 'పరిపాలన పునరుద్ధరించబడాలని కోరుతున్న బావుల జాబితాలో దాని ఆవరణలో ఉన్నటువంటి నీటి బావి కూడా ఉంది' అని అది పేర్కొన్నది. అంతేకాకుండా, సుప్రీంకోర్టు అనుమతి లేకుండా భవిష్యత్తులో ఎలాంటి చర్యలు తీసుకోకుండా మసీదుకు దగ్గరలోని ప్రైవేట్ బావిపై యథాతథ స్థితి ఉండేలా సంభల్ మెజిస్ట్రేట్‌ను ఆదేశించాలని వారి పిటిషన్ కోరింది. బావిలో కప్పబడిన సగం మసీదు ఉందని, మిగతా సగం బయట వంపు తిరిగిన ప్లాట్‌ఫారం వైపునకు పొడుచుకు వచ్చింది. మసీదు ప్రధాన ద్వారం వద్దకు వెళ్లే ఇరుకైన మూడు లేన్ల జంక్షన్ వద్ద ఉన్న బావిలోని నీటిని మసీదులోకి వినియోగించుకుంటున్నట్లు వారి అభ్యర్థనలో తెలిపారు. సర్వే హింసకు దారితీసి ప్రాణనష్టానికి దారితీసిందని వాదిస్తూ, అత్యున్నత న్యాయస్థానం ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని వారు అభ్యర్థించారు. మసీదు మేనేజ్‌మెంట్ తరపున సీనియర్ న్యాయవాది హుజెఫా అహ్మదీ తన వాదనలు వినించారు. బావి చరిత్రక ప్రాముఖ్యతను కలిగిఉన్నదన్నారు. 'మేము అతిప్రాచీనకాలం నాటి నుండి బావిలోని నీటిని తీసుకుంటున్నాం అని అహ్మదీ చెప్పారు. న్యాయవాది అహ్మదీ ఆ స్థలాన్ని 'హరిమందిర్'గా సూచిస్తూ అక్కడ మతపరమైన కార్యకలాపాలను ప్రారంభించే యోచనపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 'అలాంటి కార్యకలాపాలు అనుమతించబడవని, దయచేసి స్టేటస్ రిపోర్ట్ ఇవ్వండి అని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా చెప్పారు. హిందువుల తరపున ప్రాతినిధ్యం వహించిన న్యాయవాది విష్ణుశంకర్ జైన్ మాట్లాడుతూ బావి మసీదు పరిధికి వెలుపల ఉన్నదని, అది చరిత్రకంగా పూజలకు ఉపయోగించబడుతుందని వాదన వినిపించారు. దీనికి అభ్యంతరం తెలిపిన అహ్మదీ తన వాదన వినిపిస్తూ గూగుల్ మ్యాప్ చిత్రాలను ఉటంకిస్తూ, బావి పాక్షికంగా మసీదు ఆవరణలో, మరికొంత పాక్షికంగా బయటకు ఉన్నదని ధర్మాసనానికి తెలియజేశారు.మసీదు సర్వే చేసేందుకు అడ్వకేట్ కమిషనర్‌ను నియమించేందుకు అనుమతినిస్తూ సంభల్ సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి నవంబరు 24, 19తేదీలో ఇచ్చిన ఉత్తుర్వులను మసీదు కమిటీ సవాల్ చేసింది. గత ఏడాది నంబరు 29న అత్యున్నత న్యాయస్థానం మసీదు, చందౌసీ వద్ద దాని సర్వేకు సంబంధించిన కేసు విచారణను నిలిపివేయాలని సంభల్ ట్రయల్ కోర్టును ఆదేశించింది. అదేసమయంలో హింస ప్రజ్వరిల్లిన సంభల్ పట్టణంలో శాంతిసామరస్యాన్ని కాపాడాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. శాంతి, సామరస్యాన్ని కాపాడాలి అని బెంచ్ ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ కెఎం.నటరాజన్ స్టేట్‌మెంట్‌ను పరిగణనలోనికి తీసుకుంది. అలహాబాద్ హైకోర్టు లేదా మరేదైనా తగిన ఫోరమ్‌ను మసీదుకు అప్పగించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# పోటాపోటీగా ఉచితాల జల్లు

(మొదటి పేజీ తరువాయి)

సెక్యూరిటీ గార్డులను అద్దెకు తీసుకోవడానికి వీలుగా తగినంత ఆర్థిక సహాయం చేస్తామని అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం ఉదయం హామీ ఇచ్చారు. ఇలా ఎన్నికల ప్రచార కథంతా ఉచితాల చుట్టూ (రెవ్డీ పార్ చర్చా) తిరుగుతోంది. ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తున్న అరవింద్ కేజ్రీవాల్, ఉచిత విద్యుత్, ఉచిత నీరు సరఫరా, ఉచిత ఆరోగ్య సంరక్షణ, ఉచిత విద్య, మహిళలకు ఉచితంగా ప్రభుత్వ రవాణా....ఇలా అన్నీ ఉచిత హామీలచుట్టూ ప్రచారాన్ని నడిపిస్తున్నారు. ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజనతోపాటు పలు కొత్త ఉచిత పథకాలను ఆయన ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. మహిళలకు నెలవారీ రూ.2,100లు నగదు ఇస్తామని, సంజీవని యోజన పథకం కింద వృద్ధులకు ఉచిత ఆరోగ్య సంరక్షణ భరోసా కల్పిస్తామని, ప్రభుత్వ–ప్రైవేటు ఆసుపత్రులు రెంటిలోనూ వృద్ధులకు ఈ సదుపాయాన్ని ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వం సమకూరుస్తుందని కేజ్రీవాల్ భరోసా ఇస్తున్నారు. ఇక కాంగ్రెస్‌పార్టీ కూడా పోటాపోటీగా ఉచిత పథకాల హామీలు ఇస్తోంది. ఆప్ ప్రచారానికి పోటీగా ''ప్యారీ దీదీ యోజన'తో కాంగ్రెస్ ప్రజలముందుకు వచ్చింది. ఈ పథకం కింద మహిళలకు రూ.2,500 లే నెలవారీ నగదు సదుపాయం ఇస్తామని దీంతోపాటు ''జీవన్ రక్ష యోజన'' భరోసా కల్పిస్తామని తాము అధికారంలోకి వస్తే ఈ పథకం కింద రూ.25 లక్షల మేరకు బీమా కవరేజీ రక్షణ కల్పిస్తామని హామీ ఇస్తున్నది. ఇదిలా ఉండగా బిజెపి కూడా త్వరలో తన ఎన్నికల ప్రణాళికను విడుదల చేయనున్నది. ఆ పార్టీ కూడా ప్రతి ఇంటికీ నెలనెలా రూ.300 యూనిట్లు ఉచిత విద్యుత్ సమకూర్చే పథకంతో ప్రజల ముందుకు వస్తున్నది. ఆప్, కాంగ్రెస్‌పార్టీలు ప్రకటించిన విధంగానే మహిళలకు నెలవారీ రూ.2,500లు (మంత్లీ అలవెన్స్) నగదు సమకూరుస్తామనే నినాదంతో బిజెపి ఎన్నికల ప్రణాళికను తీసుకురానున్నది. 2022లో అరవింద్ కేజ్రీవాల్ ఇచ్చిన ఉచిత పథకాల హామీలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'రేవడీ సంస్కృతి''గా అభివర్ణించి ఆప్ పార్టీని ఎగతాళి చేశారు. బిజెపి ఉచిత పథకాలకు వ్యతిరేకమని ప్రకటించారు. కానీ ఇప్పుడు మాత్రం, తాము అధికారంలోకి వస్తే, సంక్షేమ పథకాలన్నింటినీ బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తుందని ఢిల్లీ ప్రజలకు మోదీ తిరిగి భరోసా ఇస్తున్నారు. ''ఓటమి భయంతో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఢిల్లీ ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు, బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత పథకాలన్నింటినీ రద్దు చేస్తుందని భయపెడుతున్నారు, కానీ బిజెపి పాలనలో ఏ ఒక్క ఉచిత పథకాన్నీ మేం రద్దుచేయబోమని ఢిల్లీ ఓటర్లకు భరోసా ఇస్తున్నాం, కానీ ఈ పథకాలలో అవినీతిలో కూరుకుపోయిన కలుపు మొక్కల లాంటి నాయకులను మాత్రం ఏరిపారేస్తాం'' అని మోదీ చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఓటు వేయాలని, కేంద్ర ప్రభుత్వంతోపాటు ఢిల్లీ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారాన్ని కొనసాగించాలని ఢిల్లీ ఓటర్లకు మోదీ విజ్ఞప్తి చేస్తున్నారు. భారత ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ ఢిల్లీ ఎన్నికల తేదీలు ప్రకటించిన సందర్భంగా రాజకీయపార్టీలు ఉచిత పథకాలపై ప్రకటనలు చేసే విషయం గురించి కూడా ప్రధానంగా ప్రస్తావించారు. రాజకీయపార్టీలు బడ్జెట్‌లో నిధులు ఎక్కడి నుండి తీసుకువస్తాయన్న విషయాన్ని కూడా ప్రజలకు చెప్పాలని పరోక్షంగా రెచ్చగొట్టే ధోరణిలో ప్రస్తావనలు చేశారు. ఈ నేపథ్యంలో ఉచితాలపై హామీలే ఇప్పటివరకూ ప్రధానంగా ఎన్నికల ప్రచార తెరమీద కనిపిస్తున్నాయి.

**ఢిల్లీ గాలి నాణ్యతను పట్టించుకునేదెవరు?**

కానీ వీటన్నింటికంటే ఢిల్లీ ప్రజలకు కాలుష్యం అతిపెద్ద ప్రధాన సమస్యగా మారింది. ఈ సమస్యను పరిష్కరించేవారికోసం ఢిల్లీ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ వాతావరణంలో గాలి నాణ్యతా ప్రమాణాలు (ఎక్యూఐ) గణనీయంగా క్షీణించిపోయాయి. గత ఏడాది నవంబరునెలలో ఢిల్లీలో పీల్చేగాలి నాణ్యత 490 ప్రామాణికతను దాటి ''సివియర్ ప్లస్'' స్థాయి కేటగిరీకి చేరుకుంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) ఈ గాలి నాణ్యతా ప్రమాణాలను ప్రకటించింది. ఢిల్లీలో చాలామంది ప్రజలు ఊపిరి తిత్తుల సంబంధిత, విషపూరితమైన గాలికి సంబంధించిన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అదేవిధంగా ఢిల్లీ ప్రజలకు నగర మంతటా ప్రధానంగా నీటి కొరత పెద్ద సమస్యగా ఉంది. యమునానది నీటిలో అమ్మోనియా చాలా హెచ్చుశాతంలో ఉంటున్నది. దీనివల్ల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటులు నీటిని శుద్ధి చేయడంలో విఫలం అవుతున్నాయి. అదేవిధంగా వర్షాకాలంలో ఢిల్లీ ప్రజలు ఎక్కువ మంది మరణిస్తున్నారు. వీధుల్లో, ప్రధానరోడ్లమీద మ్యాన్ హోల్స్, అండర్ గ్రౌండ్ మురికినీటి తూరలకు సంబంధించిన లోతైన రంధ్రాలు తెరచి ఉండటంతో వర్షాకాలంలో అవి కనబడకపోవడంతో ఎక్కువమంది పౌరులు మరణిస్తున్నారు. ఢిల్లీ రాజేంద్ర నగర్‌లో ఆ మధ్య సెల్లార్‌లో ఉన్న ఒక యుపిఎస్‌సి కోచింగ్ సెంటర్‌లోకి ఆకస్మికంగా వర్షపునీరు ప్రవేశించి చదువుకుంటున్న విద్యార్థులు బయటకు వచ్చేదారి లేక మరణించిన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంవల్లనే ఈ సమస్య వచ్చింది. అదేవిధంగా శాంతి భద్రతల సమస్య దేశరాజధానిలో తీవ్రంగా ఉంది. అనేక ప్రాంతాలలో పలు ముఠాలమధ్య కాల్పుల ఘటనలు జరుగుతూ ఉంటాయి. ఇదేకాకుండా మరో ప్రధాన సమస్య మహిళలపై పెరుగుతున్న నేరాలు. ఐతే ఉచిత పథకాల హామీలు ఓటర్లను ఆకట్టుకుంటున్నప్పటికీ, ఈ దీర్ఘకాలిక మౌలిక సమస్యలు కూడా పరిష్కరించాలని పలువురు ఓటర్లు వాదిస్తున్నారు. బహుజన్ సమాజ్‌పార్టీ సెంట్రల్ కో–ఆర్డినేటర్ నితిన్ సింగ్ ఈ విషయాలపై పిటిఐతో మాట్లాడుతూ, రాజకీయపార్టీలు ఇచ్చే అన్ని ఉచిత పథకాల హామీలూ అబద్ధాలని విమర్శించారు. మౌలిక సమస్యలు పరిష్కరించే ఇలాంటి ఉచితాలు ప్రజలకు అవసరం లేదన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీకి 70 నియోజకవర్గాలలో ఎన్నికలు జరుగుతాయి. ఫిబ్రవరి 8వ తేదీన ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com